02-07Pg1exHMNWJQE.qxdo/p:02-07Pg1exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 151 పేజీలు: 16 వెల: 6.50

**ముంబయి ఎన్నికల్లో ఎవరికి వారే!**
**కేంద్రంలో అధికారం వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం: కాంగ్రెస్**
5లో

# పింఛన్ల పంపిణీతో పల్లెలు కళకళ

**గత ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్లు కూడా దోచేశారు**

**మెగా డిఎస్సీకి అడ్డంకులు సృష్టించారు**

**అనూహ్యారీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం: సిఎం చంద్రబాబు**


మంగళవారం కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లి ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూలై, 1 ప్రభాతవార్త:** ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ చేయడంతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారని అన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందని చెప్పారు. కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సానమాండ్ర పోశిబాబు ఇంటికి వెళ్లి చర్మకార పింఛను అందజేశారు. అనంతరం పోశిబాబు కుటుంబసభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ నివాసానికి వెళ్లి వితంతు పెన్షన్ అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. "గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా వచ్చేవికావు. రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఒకటవ తేదీనే ఇస్తున్నాం. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. గత ప్రభుత్వం పింఛను పెంచుతామని ఏం చేసిందో చూశారుగా. పెద్ద పెద్ద రాష్ట్రాలు పెన్షన్ పంపిణీలో మన దరిదాపుల్లో లేవు. ఏ >>2



## 'సుప్రీం' సిబ్బందికి రిజర్వేషన్లు

**చరిత్రాత్మక నిర్ణయం..**

**జూన్ 23 నుంచే అమల్లోకి**

**న్యూఢిల్లీ,జులై 1:** దేశ సర్వోన్నత న్యాయస్థానం 75ఏళ్ల చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు మొదటిసారిగా అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. దాంతో సుప్రీంకోర్టులో నాన్‌జ్యుడీషియల్ పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందనున్నారు. సుప్రీం కోర్టు రిజర్వేషన్ విధానం 23 జూన్ >>2



## రాష్ట్ర బిజెపి చీఫ్‌గా మాధవ్ ఏకగ్రీవం

**పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని వెల్లడి**

**పురందేశ్వరి సారథ్యంలో రెండేళ్లుగా పార్టీ బలోపేతమైందని వ్యాఖ్య**

**విజయవాడ,జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి ఎపి రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను మాజీ ఎమ్మెల్సీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ స్వీకరించారు. ఈపదవికి మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఎపి బిజెపి అధ్యక్ష బాధ్యతలను మాధవ్‌కు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాధవ్‌కు బిజెపి జాతీయ, ఎపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. తాను ఇప్పుడు ఎపి అధ్యక్ష >>2

## వల్లభనేనికి షరతులతో బెయిలు

**సుప్రీంలో సవాల్ చేసిన ప్రభుత్వం**

**విజయవాడ.జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి వైఎస్సార్సీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కి షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.. ఈ కేసుపై మంగళవారం నూజివీడు కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. అనంతరం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలకు 2 పూచికత్తులు,, వారానికి రెండుసార్లు స్టేషన్ కి రావాలంటూ కోర్టు షరతులు పెట్టింది. వల్లభనేని వంశీ ఈ కేసులో ఇప్పటివరకూ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా >>2

## ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తాం

**66వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్**

**మెడికల్ సీటుపై సజ్జల స్నేహితుడు మోసం చేశాడంటూ లోకేష్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**


వీల్‌చైర్‌లో కూర్చున్న ఓ మహిళ అర్జీని స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్

**విజయవాడ, జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఏ సమయంలోనైనా స్పందిస్తాం, పరిష్కరిస్తామని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.ఎటువంటి ఇబ్బందైన ,ఆపద ఏదైనా ప్రజలకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన ప్రజా దర్బార్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పరిష్కరిస్తున్నారు. మంగళవారం ఉదయం తన నివాసంలో 66వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు స్వయంగా మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. ప్రతిఒక్కరి అర్జీ పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిఒక్కరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడు మోసం చేశాడు.
తమ కుమారుడికి పిజి మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ అప్పటి వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అండతో తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట, వాడపాలెంకు చెందిన సజ్జల సన్నిహితుడు అడపా ప్రేమ్‌చంద్, గుత్తుల అవినాష్, కట్టెవాటి బాలిరెడ్డి రూ.1.20 కోట్లు తీసుకుని మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తాను మెడికల్ సీటు గురించి ప్రశ్నించగా.. అప్పటి సీఎంవో అధికారి ధనుంజయరెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటుఇప్పిస్తానంటూ రెండు కోట్లు డిమాండ్ చేశారు. అంత సొమ్ము చెల్లించలేమని చెప్పడంతో తాము కట్టిన నగదుకు బెంగళూరులోని రామయ్య మెడికల్ కాలేజీలో >>2

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో డాక్టర్ల పాత్ర అద్వితీయం

**-మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ,జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో డా.యన్.టి.ఆర్.వైద్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా నిరంతరం ప్రజా సేవ పట్ల చిత్త శుద్ధి, అంకితభావంతో పనిచేసే వైద్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎంతో ప్రయాస పడి ఉన్నత వైద్య విద్యను అభ్యసించి వ్యక్తి గత, కుటుంబపరమైన పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచటానికి కృషి చేసే వైద్యుల పట్ల ప్రజలు, నాయకుల ధోరణిలో మార్పు రావాలని అన్నారు. ఆఖరి క్షణం వరకు రోగుల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు.
అకారణంగా అనుమానిస్తూ డాక్టర్ల పట్ల దురుసుగా వ్యవహరించవద్దన్నారు. చికిత్సలో వైద్యులు నిర్లక్ష్యం చేసినట్లు భావిస్తే వాటిని ప్రభుత్వం, అయా యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్ళటం మంచిదన్నారు.పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన వైద్యుల్లో అధిక భాగం రోగుల పట్ల సానుభూతి, అంకిత భావంతో పనిచేస్తారంటూ...దీనికి భిన్నంగా క్రమ శిక్షణా రాహిత్యం, బాధ్యతా రాహిత్యంతో పనిచేసే వైద్యులుకు తమ వైఖరి మార్చుకోవాలంటూ మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.


మంగళవారం జ్యోతి ప్రజ్వలనతో వైద్యుల దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

**గాడిన పడ్డ ప్రజారోగ్యం**

జగన్ ప్రభుత్వం ఐదేళ్ల ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మంత్రి వివరాలతో సహా వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో క్రమశిక్షణారాహిత్యం, అవినీతి, రాజకీయజోక్యంవలన వైద్య >>2



**ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు**

## బివి పట్టాభిరామ్ కన్నుమూత

**ఇంద్రజాలం, హిప్నటిజంలోనూ ప్రఖ్యాతి**

**నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు**

**హైదరాబాద్, జులై 1 ప్రభాతవార్త:** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బివి పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ప్రముఖ ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడిగానూ పట్టాభిరామ్ ప్రసిద్ధి.ఆయనకు భార్య జయ, కుమా >>2

## సిట్ అదుపులో చెవిరెడ్డి, వెంకటేష్

**విజయవాడ,జులై1.ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు చెవిరెడ్డిని విచారించేందుకు ఏసీబీ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈరోజు ఉదయమే చెవిరెడ్డితో పాటు వెంకటేష్ నాయుడును కూడా సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని సిట్ కార్యాలయానికి తరలించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విచారించేందుకు సిట్‌కు కోర్టు అనుమతించింది. కస్టడీలోకి తీసుకునే సమయంలో మరోసారి జైలు వద్ద చెవిరెడ్డి హాల్‌చల్ చేశారు. సిట్ కార్యాలయానికి తరలించే సమయంలో నా పై తప్పుడు కేసు పెట్టారంట్టూ అరుస్తూ వచ్చారు. ఎవ్వరినీ వదిలేది లేదంటూ హెచ్చరిస్తూ చెవిరెడ్డి పోలీసు జీపుఎక్కారు. లిక్కర్ స్కాంలో >>2

## డబులింజిన్ సర్కార్‌తోనే ఎపి అభివృద్ధి

**- కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ**



**విజయవాడ,జూలై1.ప్రభాతవార్తప్రతినిధి:** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఎపి అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బిజెపిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బిజెపి కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఎపి బిజెపి రథసారథిగా ఎంపికైన పివిఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బిజెపిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు
పురంధేశ్వరి ఎపి బిజెపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పని చేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పివి ఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు.
ఇప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అనిగుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే గమ్యంగా కార్యకర్తలు పనిచేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు.

**బిజెపిని నమ్ముకున్న వారికి న్యాయం**

ఎపి బిజెపి అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చిన్న వయసు నుంచే రాజకీయాల్లో ఉన్నారని ఎమ్మెల్సీ, బిజెపి సీనియర్ నేత సోము వీర్రాజు పేర్కొన్నారు. పివిఎన్ మాధవ్‌కు ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కేంద్ర పెద్దలకు సోము వీర్రాజు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ ఎపి బిజెపి అధ్యక్ష బాధ్యతలు >>2

## రూ. 99,446 కోట్లతో రెండేళ్లలో 3.5 కోట్లమందికి ఉపాధి లక్ష్యం

**రూ. లక్ష కోట్ల కార్పస్‌తో ఆర్‌డిఐ స్కీం**

**జాతీయస్థాయి కొత్త క్రీడా విధానం 2025కు ఆమోదం**

**ప్రధాని మోడీ అధ్యక్షతన కేబినెట్ నిర్ణయాలు**



**న్యూఢిల్లీ,జులై 1:** దేశంలో పరిశోధన అభివృద్ధితో పాటు సృజనాత్మక ఒరవడిని మరింత పెంచేందుకు వీలుగా లక్ష కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌తో ఆర్‌డిఐ స్కీంను కేంద్రం ఏర్పాటుచేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ ఈ ప్రతిపాదనలను ఆమోదించింది. తక్కువ వడ్డీ లేదా అసలు వడ్డీరహిత ఆర్థికసాయం దీర్ఘకాలిక ప్రాతిపదికన అందించడంతోపాటు రంగాల్లో పరిశోధనాఫలాలను సత్వరమే అమలుకు కృషిచేసేందుకు ప్రైవేటు రంగంలో పెట్టుబడులు మరింతగా పెంచేందుకు వీలు కలుగుతుందని కేబినెట్ వివరాలను రైల్వే సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రైవేటురంగానికి ఆర్థిక సాయం అందించేక్రమంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఈ కొత్తస్కీంను తెచ్చారు. కొత్త స్కీంవల్ల ప్రైవేటురంగంలో పరిశోధన అభివృద్ధి, ఇన్నొవేషన్‌ను మరింత ప్రోత్సహించేందుకు దోహదంచేస్తుంది. అంతేకాకుండా స్వయం సమృద్ధి చేకూరుతుందని అంచనావేసింది. టెక్నాలజీ రెడీ స్థాయిల్లోనే ఉన్నతస్థాయికి పరివర్తనం అనుకూల ప్రాజెక్టులకు ఈ నిధులు అందిస్తుంది. ఇందుకోసం డీప్‌టెక్ ఫండ్‌ఆఫ్ ఫండ్స్ ఏర్పాటుచేస్తారు. కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న కొన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఈస్కీం మంజూరుచేస్తారు.
ఇక కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ ఇందుకు నోడల్ శాఖగా వ్యవహరిస్తుంది. మొదటిస్థాయిలో ఒక ప్రత్యేక ప్రయోజన నిధి(ఎస్‌పిఎఫ్)ను ఏర్పాటు చేస్తారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఎన్‌ఆర్‌ఎఫ్)కు ఒక విభాగంగానే పనిచేస్తుంది. ఇక రెండోస్థాయిల్లో ఫండ్‌మేనేజర్లు దీర్ఘకాలిక రుణాలను తక్కువ వడ్డీ లేదా వడ్డీ >>2

## వాతావరణం అనుకూలించక చంద్రబాబు హెలికాప్టర్ గన్నవరంలో ల్యాండింగ్..

**విజయవాడ జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణం అనుకూలించక పోవడంతో సిఎం చంద్రబాబు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ గన్నవరం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయ్యింది. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు రాజమహేంద్రవరం వెళ్లనున్నారు. అక్కడి నుంచి కొవ్వూరు చేరుకోనున్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించేందుకు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పర్యటించనున్నారు.

02-07pg2exHMNWJQE.qxd:02-07pg2exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1





మండి జిల్లాలో బియాస్, సుకేతి నదుల సంగమం వద్ద వరద ఉధృతిలో చిక్కిన మహాదేవ ఆలయం

# 3.5 కోట్లమందికి ఉపాధి లక్ష్యం

>> రహితంగా మంజూరుకు ప్రతిపాదిస్తారు. ఈక్విటీరూపంలో కూడా ఈ సాయం అందుతుంది. స్టార్టప్‌లకు ఇదివిధంగా ఉంటుంది. ఇక తమిళనాడులోని పరమకుడి రామనాథపురం హైవే నాలుగులైన్ల వర్గణకు ఆమోదం తెలిపింది.46.8 కిలోమీటర్ల నిడివికలిగిన ఈ హైవే నిర్మాణానికి రూ.1853 కోట్లు వ్యయం అవుతుంది. ఉపాధికల్పన మరింతగాప్రోత్సహించేదిశగా ఆటు యాజమాన్యాలకుసైతం మేలుజరిగేవిధంగా కొత్త ఉపాధి అనుసంధానిత ప్రోత్సాహక పథకం (ఇఎల్ఐ) అమలుకు తెర్పింది. 2024-25 బడ్జెట్‌లోనే ఈపథకం ప్రకటించారు. ఈ పథకం కింద ఐదు స్కీంలకు వర్తింపచేయాలనినిర్ణయించింది. ఉపాధి కల్పన, నైపుణ్యతర్ఫీదు, ఇతర అవకాశాలకు రెండులక్షలకోట్లతో 4.1 కోట్లమంది యువతను తీర్చిదిద్దాలని బడ్జెట్ కేటాయింపులు జరిపారు. ప్రస్తుతం రెండేళ్లలోనే 3.5 కోట్లమందికి ఉపాధి కల్పించేందుకువీలుగా 99,446 కోట్లతో ఇఎల్ఐస్కీం అమలుకు తెస్తున్నారు. ఈ మొత్తంలో 1.92 కోట్లమంది మొదటిసారిగా కొలువులు పొందినవారై ఉండాలి. 2025 ఆగస్టు ఒకటవ తేదీనుంచి 2027 జులై 31వ తేదీ మధ్య మొదటిసారి కొలువుల్లో చేరినవారికి వర్తిస్తుంది. మొదటిసారి కొలువులు పొందినవారికి ఒకనెల జీతం లభిస్తుంది. 15 వేలరూపాయలకు మించకుండా ఈ వేతనం అందుతుంది. యజమానులకు కూడా రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందుతాయి. ఉత్పత్తి రంగానికి అయితే మరో రెండేళ్లపాటు అమలవుతుంది.యజమాన్యాలకు నెలకు 3వేల రూపాయలు తక్కువ కాకుండా రెండేళ్లపాటు అందుతుంది. అదనంగా చేరే ఉద్యోగిని కనీసం ఆరునెలలపాటు కొనసాగించాలి. ఇందుకు సంబంధించినపూర్తి వివరాలను ఇపిఎఫ్ఒ గణాంకాలను తీసుకుంటారు. 50 మందికంటే తక్కువ ఉన్న కంపెనీల్లో కనీసం ఇద్దరు, అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులున్న కంపెనీల్లో కనీసం ఐదుగురు అదనపు ఉద్యోగులను తీసుకోవాల్సి ఉంటుంది. మొదటిసారి ఉద్యోగులకు నేరుగా డిబిటి ద్వారా అందుతుంది. ఆధార్ అనుసంధానిత చెల్లింపువ్యవస్థలో చెల్లింపులు ఉంటాయి.యాజమాన్యాలకు పాన్ లింక్ అయిన ఖాతాకు చెల్లింపులు అందుతాయి. అదేవిధంగా జాతీయ స్థాయిలో కొత్త క్రీడా పాలసీని ఆమోదించారు. ఎన్‌స్పీ2025కింద దేశంలోని మొత్తం క్రీడా వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళనచేస్తారు. అంతర్జాతీయ క్రీడలను ప్రోత్సహించే వసతిహొస్‌గా పనిచేస్తుంది. 2036 ఒలింపిక్ గేమ్స్‌నాటికి మెరుగైందాకారులను సిద్ధంచేయాలన్నదే లక్ష్యం. కేంద్రమంత్రిత్వశాఖలు, నీతి ఆయోగ్, రాష్ట్రప్రభుత్వాలు, జాతీయ క్రీడా సమాఖ్యలు, క్రీడాకారులు, నిపుణుల సలహాలుసూచనలతో రూపొందించారు. క్షేత్రస్థాయినుంచి ఉన్నత స్థాయివరకు పటిష్టంచేయడం. లీగ్‌లు, పోటీలు, క్రీడా మౌలికవసతులను గ్రామీణ పట్టణప్రాంతాల్లో మెరుగుపరచడం, ప్రపంచస్థాయిలో శిక్షణ, కోచింగ్ ఏర్పాట్లు, జాతీయ క్రీడాసమాఖ్యల్లో సామర్ధ్యం పెంపు, సుపరిపాలన, క్రీడాసైన్స్, క్రీడా మెడిసిన్ టెక్నాలజీ వంటివాటిని అమలుకు తీసుకురావడం, కోచ్‌లు, సాంకేతిక సిబ్బంది, సహాయక సిబ్బందికి తర్ఫీదును ఇవ్వడం ఈక్రీడా పాలసీ ముఖ్యాంశాలు. ఈక్విటీ రూపంలో కూడా ఈ సాయం అందుతుంది. స్టార్టప్‌లకు ఇదేవిధంగా ఉంటుంది. ఇక తమిళనాడులోని పరమకుడి రామనాథపురం హైవే నాలుగులైన్ల వర్గణకు ఆమోదం తెలిపింది.46.8 కిలోమీటర్ల నిడివి కలిగిన ఈ హైవే నిర్మాణానికి రూ.1853 కోట్లు వ్యయం అవుతుంది. ఉపాధికల్పన మరింతగా ప్రోత్సహించేదిశగా ఆటు యాజమాన్యాలకు సైతం మేలుజరిగేవిధంగా కొత్త ఉపాధి అనుసంధానిత ప్రోత్సాహక పథకం (ఇఎల్ఐ)ని అమలుకు తెర్పింది. 2024-25 బడ్జెట్‌లోనే ఈపథకం ప్రకటించారు. ఈ పథకం కింద ఐదు స్కీంలకు వర్తింపచేయాలని నిర్ణయించింది. ఉపాధి కల్పన, నైపుణ్యతర్ఫీదు, ఇతర అవకాశాలకు రెండులక్షలకోట్లతో 4.1 కోట్లమంది యువతను తీర్చిదిద్దాలని బడ్జెట్ కేటాయింపులు జరిపారు. ప్రస్తుతం రెండేళ్లలోనే 3.5 కోట్లమందికి ఉపాధి కల్పించేందుకువీలుగా 99,446 కోట్లతో ఇఎల్ఐస్కీం అమలుకు తెస్తున్నారు. ఈ మొత్తంలో 1.92 కోట్లమంది మొదటిసారిగా కొలువులు పొందినవారై ఉండాలి. 2025 ఆగస్టు ఒకటవ తేదీనుంచి 2027 జులై 31వ తేదీ మధ్య మొదటిసారి కొలువుల్లో చేరినవారికి వర్తిస్తుంది. మొదటిసారి కొలువులు పొందినవారికి ఒకనెల జీతం లభిస్తుంది. 15 వేలరూపాయలకు మించకుండా ఈ వేతనం అందుతుంది. యజమానులకు కూడా రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందుతాయి.

# పల్లెలు కళకళ

>> రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నాము. తెలంగాణలో కేవలం రూ. 8 వేల కోట్లు, కేరళలో రూ.7,200 కోట్లు పింఛను కోసం ఖర్చు చేస్తున్నారు, అని సీఎం వివరించారు.

**కనీవినీ ఎరుగని రీతిలో పుష్కరాలు..**

"వైసీపీ నేతలు మెగా డిఎస్సీకి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ నెలలోగా ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎవరైనా డగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? ప్రజలను కాపాడుకోడానికే నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా నా ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించాను. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం.నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్ చెప్పినట్లే మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నాం. ఏదాది పాలన పూర్తి చేసి సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. సిఎం పదవి నాకు కొత్త కాదు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత ఐదేళ్ల జరిగిన విధ్వంసం నా జీవితంలో చూడలేదు. వ్యవస్థలు పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైంది. ప్రభుత్వ విభాగాలు పనిచేయలేదు. వాటన్నింటినీ అధ్యయనం చేయడానికి నాకే ఏడాది పట్టింది. 204 అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఒక్క తల్లికి వందనం పథకం ద్వారా రూ. 10 వేల కోట్లు తల్లుల అకౌంట్ లో వేశాం. 1, 11వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు అయ్యాక వారికి వేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు.

**త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం**

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోంది. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. 9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రూ. 5 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. వాటి ద్వారా 4 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో ఎంత పెట్టుబడులు వచ్చాయో ఒక్క ఏడాదిలో అంతకంటే ఎక్కువ పెట్టుబడులు తెచ్చాం. వీలైనంత త్వరలో నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతాం. పోలవరాన్ని గత ప్రభుత్వం ఏ విధంగా ధ్వంసం చేసిందో మీరే చూశారు. డయాఫ్రం వాల్ మేము పూర్తిచేస్తే కాఫర్ డ్యామ్ పూర్తి చేయలేదు. ఆ భగవంతుడు పోలవరం పూర్తిచేసే బాధ్యత నాకే ఇచ్చాడు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటాం. దేశంలో ఎక్కడా రాని విధంగా 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ప్రాజెక్టు పోలవరం. అది ప్రమాదంలో పడకూడదు. డిసెంబర్ కు డయాఫ్రం వాల్ పూర్తిచేస్తాం. గత ఐదేళ్లలో 4 శాతం పనులు పూర్తిచేస్తే నేను ఒక్క ఏడాదిలో 6 శాతం పూర్తిచేశాం అని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎంపీలు, టీడీపీ,జనసేన, బీజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సుప్రీం' సిబ్బందికి రిజర్వేషన్లు

>> 2025 నుంచి అమలులోకి తీసుకువచ్చింది. ఇది భారత సుప్రీంకోర్టులో పరిపాలనా పనితీరులో భారీ మార్పుగా సంకేతాలు నిలుస్తున్నది. అయితే, ఈ రిజర్వేషన్లు న్యాయమూర్తులకు వర్తించవు. రిజిస్ట్రార్, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్, జూనియర్ కోర్ట్ అసిస్టెంట్, ఛాంబర్ అటెండెంట్ తదితర పోస్టులకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. సుప్రీంకోర్టులో రిజర్వేషన్ కింద మూడు కేటగిరీలు ఉంటాయి. అవి ఎస్సీ, ఎస్టీ, నాన్‌రిజర్వ్‌డ్. రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్ విధానం వర్తిస్తే సుప్రీంకోర్టు మాత్రమే ఎందుకు మినహాయింపుగా ఉండాలి, మనవిలువలు.. మనచర్యలకు అద్దం పట్టాలన్నారు. జూన్ 24న జారీచేసిన సర్క్యులర్‌ప్రకారం, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) ఉద్యోగులకు సుప్రీం కోర్టులో 15శాతం రిజర్వేషన్లు లభించనుండగా షెడ్యూల్డ్‌తెగలు (ఎస్టీ) వర్గానికి 7.5శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. రోస్టర్ లేదంటే రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్తినట్లయితే వాటి గురించి రిక్రూట్‌మెంట్ రిజిస్ట్రార్‌కు తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది.

## షరతులతో బెయిలు

>> బెయిల్ రావడంతో ఇంతవరకూ వంశీపై నమోదైన అన్ని కేసుల్లోనూ ఆయనకి బెయిల్ మంజూరు అయినట్లయింది.దీంతో రేపు (బుధవారం) జిల్లా జైలు నుంచి వంశీ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇంత కాలం రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీకి తాజా తీర్పు భారీ ఉపశమనమనే చెప్పాలి. అయితే, వంశీ బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. సదరు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరుగనుంది.

## చెవిరెడ్డి, వెంకటేష్

>> చెవిరెడ్డి ఏ 38గా ఉండగా, వెంకటేష్ నాయుడు ఏ 34గా ఉన్నారు. ఐదు రోజుల పాటు చెవిరెడ్డిని కస్టడీకి ఇవ్వాలని సిట్ కోరినప్పటికీ కేవలం మూడు రోజుల పాటు కస్టడీకి మాత్రమే అనుమతి ఇచ్చింది కోర్టు. అలాగే జైలులోని దేవాలయానికి వెళ్లేందుకు చెవిరెడ్డికి పది నిమిషాల పాటు అనుమతి ఇచ్చింది. కానీ బయట ఆహారం పంపాలన్న మాజీ ఎమ్మెల్యే అభ్యర్థనను మాత్రం న్యాయస్థానం తోసిపుచ్చింది.మద్యం కుంభకోణం కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా చెవిరెడ్డి పిఎలు బాలాజీ, నవీన్‌లను కూడా సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఎపి సరిహద్దుల్లోకి రూ. 8.2 కోట్లు తరలించారని వీరిపై అభియోగాలు ఉన్నాయి.

# డాక్టర్ల పాత్ర అద్వితీయం

>> వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

వేదకాలంలోనే మన మహిళలు ఎంతో ముందున్నారని పురాణాల్లో మహిళలకు గుర్తింపు ఉందని అందుకే చదువు విషయంలో సరస్వతిని, ఐశ్వర్యం విషయంలో లక్ష్మీ దేవి పూజలు అందుకోవడం దీనికి నిదర్శనం అన్నారు. కరోనా సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయితే డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా ఆసుపత్రుల్లో సేవలు అందించారని, ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారన్నారు. సమాజానికి డాక్టర్స్ అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర నిర్మాణాత్మకమైనదన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు.2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. రాష్ట్ర ప్రజల సగటు ఆయుష్షును ప్రస్తుతం ఉన్న 71 సంవత్సరాల నుంచి 85 కు పెంచాల్సి ఉంటుందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతం కు, శిశు మరణాలను 24 శాతం నుండి 2 శాతంకు తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారి సంఖ్యను 34 నుంచి 4 తగ్గించేందుకు లక్ష్య ప్రణాళికను రూపొందించామన్నారు.సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పుకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.

**విశిష్ట సేవలందించిన 10 మంది వైద్యులకు సత్కారం**

జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల్లో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన పది మంది వైద్యులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. వీరిలో పద్మ శ్రీ పురస్కార గ్రహీత ప్రఖ్యాత న్యూరాలజీస్ట్, కర్నూలులో జన్మించిన డా.పద్మ శ్రీ వాత్సవ, ప్రస్తుత డి.యమ్.ఈ, ప్రఖ్యాత శస్త్ర చికిత్స నిపుణులు డా.నరసింహం ఉన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ సమాజానికి వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు ఎప్పుడూ ముందుంటారన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా వారు తమ బాధ్యతలను నెరవేర్చారన్నారు.డా. ఎన్ టి ఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ మొదటిసారి జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇది డాక్టర్లను గౌరవించుకోవడమేనని దీనిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. డా.బి.సి.రాయ్ జన్మదినోత్సవాన్ని డాక్టర్స్ దినోత్సవంగా జులై 1న జరుపుకుంటున్నామన్నారు. డా. ఎన్ టి ఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు చెందిన పది మంది ఉత్తమ డాక్టర్లను ఎంపిక చేసి సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సత్కారం రాబోయే యంగ్ జనరేషన్ కు స్ఫూర్తి దాయకంగా ఉంటుందన్నారు. పద్మశ్రీ డా. ఎమ్. వి. పద్మశ్రీవాత్సవ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే బ్రెయిన్ ఎటాక్స్ కు వైద్య సేవలు పెంచాల్సి ఉందన్నారు. నగరాల్లో ఉన్న పెద్ద ఆసుపత్రుల్లో బ్రెయిన్ ఎటాక్స్ కు వైద్య సేవలు లభిస్తున్నాయన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లోని చిట్టచివరి మైలు వరకూ కూడా వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, డీఎమ్ఈ అకడమిక్ డాక్టర్ జి. రఘునంధనరావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టాభిరామ్ కన్నుమూత

>> రుడు ప్రశాంత్ ఉన్నారు. పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరు పొందారు. ఖైరతాబాద్‌లోని స్వగృహంలో పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.

1949లో బివి పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు 'రావ్ సాహెబ్' భావరాజు సత్యనారాయణ. సంతానంలోని పదిహేను మందిలో ఒకరు. కౌమార దశలో కాలి వైకల్యం కారణంగా..ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబెర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకున్నారు.ఆ తర్వాత హైదరాబాద్ లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండుమూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి పట్టాభిరామ్ ఎదిగారు.

**ప్రజలను జాగృతం చేస్తూ..**

1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సిఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బీవీ పట్టాభిరామ్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పట్టా పొందిన తర్వాత సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్‌లో స్నాతకోత్తర పట్టా అందుకున్నారు. ఇండియాలోనే కాకుండా అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ దేశాలలో అనేక వర్క్ షాపులు, ప్రదర్శనలు ఇచ్చారు. హిప్నోసిస్‌పై పట్టాభిరామ్ చేసిన కృషికి గానూ 1983లో ఫ్లోరిడా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించింది. ఆయన తెలుగుతో పాటు ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో రచనలు చేశారు. ఆయన రాసిన పుస్తకాల్లో 'కష్టపడి చదవొద్దు..ఇష్టపడి చదవండి' జీనియస్ మీరు కూడా'..'విజయం మీదే' తదితర రచనలకు పాఠకుల నుంచి విశేష ఆదరణ దక్కింది. దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతోపాటు పలు సినిమాల్లో నటించారు.జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్ళు ఆరు' చిత్రంలో ఆయన నటించారు.

**చంద్రబాబు, బండి సంజయ్, లోకేశ్ సంతాపం..**

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పట్టాభిరామ్ మృతికి ఎపి సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎపి మంత్రి నారా లోకేశ్‌లు సంతాపం ప్రకటించారు. ఇంద్రజాలికుడిగా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఎనలేని సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. పట్టాభిరామ్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఐదు దశాబ్దాలపాటు సమాజానికి ఆయన సేవలందించారని అన్నారు. పట్టాభిరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 02-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.12.01
ఉత్తరఫల్గుణి ఉ.11.09
వర్జ్యం రా.8.30-10.17
దు.ఉ.11.46-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రు లతో ఏర్పడినమాట పట్టింపులు తీరుతాయి.

**వృషభం :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**మిథునం:** మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. కోర్టుకేసులు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**తుల:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించవచ్చు.

**వృశ్చికం:** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కుంభం :** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు.

**మీనం:**వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి. ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం జమ్ములో సాధువులు అమర్‌నాథ్ యాత్రకు సిద్ధమైన దృశ్యం

# రాష్ట్ర బిజెపి చీఫ్‌గా మాధవ్ ఏకగ్రీవం

>> బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నడిపిన పిసి మోహన్‌కి ధన్యవాదాలు తెలిపారు. నేడు ఎంతోమంది బిజెపి కోసం పని చేస్తున్నా.. తన మీద నమ్మకం ఉంచినందుకు పార్టీ హై కమాండ్‌కి కృతజ్ఞతలు పివిఎన్ మాధవ్ చెప్పారు. ఎపిలో బిజెపిని తిరుగులేని శక్తిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎపి బిజెపి అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. మా కుటుంబం, బిజెపి వేర్వేరు కాదని స్పష్టం చేశారు. పురంధేశ్వరి సారథ్యంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మూడు ఎంపీలు సాధించాని గుర్తుచేశారు. గత రెండేళ్లుగా పురందేశ్వరి నేతృత్వంలో పార్టీ బలోపేతం అయ్యిందని ఉద్ఘాటించారు. కూటమి ఈ సంఖ్యను రెట్టింపు చేసేలా ఏపీలో బీజేపీ క్రియాశీలకంగా పనిచేస్తోందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలకు భరోసా కల్పించారని చెప్పుకొచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇప్పుడు పురందేశ్వరి మరిన్ని సేవలు అందించనున్నారని అన్నారు. సోము వీర్రాజు బిజెపి బలోపేతం కోసం ఇల్లు కూడా మరచిపోయి ఎపి మొత్తం తిరుగుతూ పని చేశారని గుర్తుచేశారు. ఎంతోమంది పెద్దలు బిజెపిలో ఉన్నారు... వారి సహకారంతో పార్టీని ముందుకు తీసుకెళ్తానని పివిఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఎపి బిజెపి అధ్యక్ష పదవి కీలకమైన బాధ్యత. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి వందేళ్ల అయిన సందర్భంలో నాకు అధ్యక్ష పదవి రావడం ఆనందంగా ఉంది. ఎపిలో బిజెపి శక్తివంతంగా ఉందని కేంద్ర పెద్దలు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలో వనరులు ఉన్నాయి. వాటిని పూర్తిగా వినియోగించుకుని ప్రజలకు ఉపయోపడేలా చూడాలి. ప్రధాని నరేంద్రమోడీ ఎపికి అందిస్తున్న సహకారం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. తప్పకుండా నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. ఎంతోమంది పెద్దలు అధ్యక్షులుగా బిజెపి బలోపేతం కోసం పని చేశారు. వారి స్ఫూర్తితో నేను బిజెపిని ఏపీలో అధికారంలోకి తెచ్చే దిశగా పని చేస్తాన్న అని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నికల నిర్వాహకుడిగా బెంగుళూరు ఎంపీ, బిజెపిజాతీయ కౌన్సిల్ సభ్యులు పిసి మోహన్ వ్యవహారించారు. ఈ సందర్భంగా పిసి మోహన్ మీడియాతో మాట్లాడారు. బిజెపి ఒక సిద్ధాంతం కోసం పని చేస్తోందని పిసి మోహన్ స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు అయినా, జాతీయ అధ్యక్షుడు అయినా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకుంటామని తెలిపారు. నాయకులు, కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాలకు తమ పార్టీలో విలువనిస్తామన్నారు అదే కాంగ్రెస్‌లో అంతా వన్‌మ్యాన్ షో కనిపిస్తోందని విమర్శించారు. ఏఐసిసికి నచ్చిన నేతలను మాత్రమే కాంగ్రెస్‌లో అధ్యక్షులని చేస్తారని అన్నారు. కాంగ్రెస్‌లో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు విలువ ఉండదని చెప్పుకొచ్చారు. కేడర్‌తో సంబంధం లేకుండా కాంగ్రెస్‌లో రాష్ట్ర, జాతీయ అధ్యక్షులని ఎంపిక చేస్తారని తెలిపారు. బీజేపీలో ప్రజాస్వామ్యం ప్రకారం అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని పిసి మోహన్ స్పష్టం చేశారు.

# సర్కార్‌తోనే ఎపి అభివృద్ధి

>> చేపట్టిన సందర్భంగా సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. మాధవ్ తండ్రి చలపతిరావు ఉమ్మడి ఏపీలో బిజెపి అధ్యక్షుడిగా పని చేశారని గుర్తుచేశారు. తండ్రి అడుగుజాడల్లో నడిచిన మాధవ్ బిజెపి కోసం పనిచేశారని తెలిపారు. ఇప్పుడు మాధవ్ కూడా ఏపీ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పుకొచ్చారు. నాడు తండ్రి, నేడు తనయుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేయడం గొప్ప విషయమని ఉద్ఘాటించారు.బీజేపీలో కుటుంబ రాజకీయాలు ఉండవని సోము వీర్రాజు స్పష్టం చేశారు. మాధవ్ వ్యక్తిగతంగా నిజమైన రాజకీయ నాయకుడిగా ఎదిగారని అన్నారు. ఆయన ఆలోచనల్లో ఒక బాణి, ఒక వాణి ఉంటుందని ప్రశంసించారు. తాను మాధవ్‌ను ఎప్పటి నుంచో గమనిస్తున్నానని అన్నారు. ఆయన పని తీరును ఇప్పుడు అందరూ చూస్తారని తెలిపారు. మాధవ్ నేతృత్వంలో ఎపిలో బిజెపి తప్పకుండా బలోపేతం అవుతుందని చెప్పుకొచ్చారు. బిజెపి అధ్యక్షుడిగా పూర్తి స్థాయి సామర్థం ఉన్న నేత మాధవ్ అని కొనియాడారు. దేశం దశ, దిశ మార్చేలా దీక్షతో పని చేసే పార్టీ బీజేపీ అని అభివర్ణించారు. ఎపిలో బిజెపి తప్పకుండా అధికారంలోకి వచ్చి తీరుతుందని సోము వీర్రాజు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండండి

## పార్టీ యువ కార్యకర్తలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఏనాడూ రాజీ పడలేదు అని మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా వైసీపీలో విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశామన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం అని సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం ప్రతినిధులతో జగన్ సమావేశం అయ్యారు. ఈసమావేశానికి యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి, యూత్ వింగ్ సభ్యులు , పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. యువతకు తాజా రాజకీయ పరిణామాలు భవిష్యత్ కార్యాచరణపై జగన్ దిశానిర్దేశం చేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే . పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది. ఎన్నికష్టాలు వచ్చినా విలువలు విశ్వసనీయతకు పెద్దపీట వేశాం.పార్లీమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు.ప్రజలకు చంద్రబాబు పాలనలోని డొల్లతనం అర్థమయి పోయింది.మన పాలనకు కూటమి ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# సింగయ్య మృతికేసులో జగన్‌కు ఊరట

**విజయవాడ, జులై1,ప్రభాతవార్తప్రతినిధి:**సింగయ్య మృతి ఘటనలో వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌కు ఊరట లభించింది.ఈ కేసులో జగన్ ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాల పాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే ఈ కేసులో బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. అందువలన తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరపు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది.

# తక్షణమే స్పందిస్తాం

>> సీటు ఇప్పిస్తామంటూ తీసుకెళ్లి సీట్ అలాట్ మెంట్‌కు సంబంధించి నకిలీ లేఖను చేతిలో పెట్టి మోసం చేశారు. నగదును తిరిగి ఇవ్వాలని కోరగా సజ్జల పేరుచెప్పి బెదిరిస్తున్నారు. తప్పుడు పత్రాలతో తమను మోసం చేశారని, తమకు రావాల్సిన నగదును తిరిగి ఇప్పించాలని మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన 0.70 ఎకరాల వ్యవసాయ భూమిని ఐదేళ్ళ క్రితం విక్రయించామని, అయితే పొలం విక్రయం తాలూకా బాకీ ఉన్న రూ.12 లక్షల నగదు ఇవ్వకుండా గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఉండవల్లికి చెందిన కల్లం విజయలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తమకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ) అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాద సాయిరామ్ విజ్ఞప్తి చేశారు. ప్రతి 10వేల మందిలో ఎకరు ఎస్ఎంఏతో జన్మిస్తారని, ప్రపంచంలో ఖరీదైన జోల్ జెన్ స్మామందు ఒక్కటే నివారణ అని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ అయినందున సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమకు ఆ ఇంజక్షన్ కొనుగోలు చేసే ఆర్థికస్తోమత లేదని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

02-07Pg3exHMNWJQERKCP.qxd:02-07Pg3exHMNWJQERKCP.qxd 1/1/02 6:01 AM Page 1



# తిరుమల సమాచారం

## ఆయుర్వేదఫార్మశీలో అక్రమాలపై విచారణ చేయండి



### - టిటిడి సివిఎస్ఒకు బోర్డుసభ్యుడు భాను ఫిర్యాదు

**తిరుమల,జూలై 1ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యం లోని శ్రీనివాస ఫార్మశీలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం టిటిడి పరిపాలన భవనంలో సివిఎస్ఒ కెవి మురళీకృష్ణను కలసి స్వామివారి ఖజానాకు గండి కొట్టిన వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని చంద్రగిరి శ్రీనివాసమంగాపురం వద్ద శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీ నిర్వహిస్తున్నారు. ఈ ఆయుర్వేద ఫార్మసీకి 2022వ సంవత్సరంలో అప్పటి టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో ఆయుర్వేద మందులతయారీకి అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసినదన్నారు. ఆయుర్వేద మం దులు, పౌడర్, మాత్రలు తయారీకి ఈ యంత్రాలు అవసరమవు తాయని అప్పటి పాలకమండలి ఆమోదించి కొనుగోలు చేయించింది. అవసరమైన అన్ని రకాల యంత్రాలను కొనుగోలు చేయడానికి 3.90 కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేశారు. హైదరాబాద్‌లోని తేజ స్టీల్ కార్పొరేషన్ నుండి ఇవన్నీ కొనుగోలుచేశారు. అయితే ఇవన్నీ కొత్తవి కాదని అప్పట్లోనే ఈ యంత్రాలన్నీ పనిచేయకుండా తుప్పుపట్టాయని ఆరోపించారు. ఈ కారణంగా శ్రీవారి ఖజానాకు భారీగా నష్టంవాటిల్లిందని, ఆ యంత్రాలన్నీ ఇప్పుడు పనిచేయడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి భక్తుల కానుకలను దుర్వినియోగం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పోలవరం, బనకచర్ల పూర్తి కావాలి

### - మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుమల,జూలై 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం లో పోలవరం, బనకచర్ల సాగు,తాగునీరు అందించే ప్రాజెక్టులు పూర్తిచేసే శక్తిసామర్థ్యాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇవ్వాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి సాగు,తాగునీరందించే అవకాశం కలుగుతుందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో పూర్తికావాలని కోరుకున్నానన్నారు. రాష్ట్రమంత్రి రవీంద్ర మంగళవారం ఉదయం శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైష్ణవయాత్రాస్ నకిలీ వ్యక్తులను నమ్మొద్దు :టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,జూలై 1ప్రభాతవార్తప్రతినిధి:** పెద్దింటి ప్రభాకరాచార్యుల పేరుతో వైష్ణవయాత్రాస్ పేస్ బుక్ పేజీని నడుపుతున్న వ్యక్తి శ్రీవారి అభిషేకం, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్, 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కల్పిస్తామంటూ ప్రచారం చేయడం నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. తమ దృష్టికి వచ్చిన ఈ విషయాన్ని భక్తులను అప్రమత్తం చేస్తూ టిటిడి ఒక ప్రకటన విడుదల చేసింది. నకిలీ వ్యక్తులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోకూడదని, టిటిడి అధికారిక వెబ్‌సైట్ ద్వారానే దర్శన,వసతి టిక్కెట్లు బుక్ చేసుకోవాలని భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేసింది.

శ్రీవారి దర్శ నాల పేరుతో టిక్కెట్లను ఇస్తామని భక్తులను మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిటిడి హెచ్చరించింది.

# వడ్డీకాసులవాని దర్శనానికి గణనీయంగా పెరిగిన భక్తులు

### -24.08లక్షల మంది దర్శనం, రూ.116.86 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల,జూలై 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు, ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని జూన్‌నెలలో అత్యధికంగా 24.08లక్షలమందిభక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్టు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి 116.86కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. గత ఏడాది జూన్‌నెలకంటే భక్తుల సంఖ్య 2లక్షలమంది అదనంగా దేవదేవుని దర్శనం చేసుకోవడం విశేషం. ముఖ్యంగా జూన్‌నెలలో గురు,శుక్ర,శనివారాల్లో అదనంగా మరో పదివేలమందికిపైగా భక్తులకు అదే రోజుల్లో శ్రీవారి దర్శనం చేసుకునేలా చూడటం ఈ రికార్డుస్థాయి దర్శనాలకు కారణమైంది. గత ఏడాది జూన్‌నెలలో 113.65కోట్లు రూపాయలు కానుకల ద్వారా హుండీ ఆదాయం నమోదైంది. ఈ ఏడాది జూన్‌లో 116.86కోట్ల రూపాయలు (3.25కోట్ల అదనంగా )రాబడి లభించింది. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాలకు దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య నెలనెలా రెట్టింపవుతోంది. గడచిన జూన్‌నెలలో వేసవిసెలవుల రద్దీ కొన సాగడంతో భారీగా భక్తులు ఇష్టదైవం దర్శనానికి తరలిరావడం జరిగింది. జూన్‌నెలకు సంబంధించి 30రోజుల హుండీ ఆదాయం కూడా వందకోట్లు దాటడం విశేషం. రోజుకు లక్షమంది వరకు భక్తులు కొండకు చేరు కుం టుండగా 80వేలమందివరకు దర్శనం చేసుకోగలుగుతున్నారు. హుండీ భక్తులు తమ కష్టాల్లో, ఆపదల్లో ముడుపులుగా కట్టిన మొక్కులు చెల్లించు కునేందుకు కానుకల రూపంలో హుండీలో నగదు,నగలు సమర్పిస్తున్నారు. ఈ ఆదాయం పరిగణన లోనికి తీసుకునే టిటిడి వార్షిక బడ్జెట్ రూపకల్పన చేస్తుంది. గడచిన జూన్ నెలకు సంబంధించిన హుండీ ఆదాయం గమనిస్తే జూన్30వతేదీ హుండీ ద్వారా 5.30కోట్లు రూపాయలు, 20వతేదీ 4.88కోట్లు రూపాయలు, 23వ 4.72కోట్లు,జూన్ 15వతేదీ 4.52కోట్లు, 16వ 4.43కోట్లు రూపాయలు,29వ 4.34కోట్లు ,21వ 4.30కోట్లు,11వ 4.30కోట్లు,జూన్ 3వ 4.29కోట్లు ఇలా వరుసగా 4కోట్లరూపాయలు దాటిన రోజులే ఎక్కువ. ఆ నెలలో వరుసగా సరాసరి 3.40కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరడంతో 30రోజులకు సంబంధించి 116.86కోట్ల రూపాయలు మొత్తం అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. జూన్‌నెలలో పలు రకాలుగా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 24,08,781లక్షల మంది వరకు చేరింది. జూన్ 28వతేదీ 90,051మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 21న 90,087 మందికి, 14న 91,720మందికి, జూన్ 8న 90,802మంది, 15వతేదీ 90,815మంది,29న 88,497మంది, 22న 87,254 మంది భక్తులకు,24న 7 9 , 4 6 6 మ ం ది భక్తులకు,17న81,037మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 75వేల మంది వరకు భక్తులు మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం చేసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయం వెలుపల క్యూలైన్లను చేరినా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామ కృష్ణ స్వయంగా పర్యవేక్షించారు.

## వైద్యుల సేవలు అమూల్యమైనవి: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

విజయవాడ జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి: వైద్యుల సేవలు అమూల్యమైనవని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు.తమ ముందుకు ఆరోగ్యపరమైనసమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునఃజన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపూ చిన్నపాటి యుద్ధమే చేస్తారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవి. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.ప్రజలకు వైద్యులంటే ఎనలేని గౌరవమర్యాదలుంటాయి. మన సంస్కృతి వైద్యుడిని మరో భగవంతుడిగా చూడటం నేర్పించింది. వైద్యులు వృత్తి పరంగా పట్టణాలు, నగరాలు, ఇతర ప్రధాన ప్రాంతాల్లో ఉన్నా సామాజిక సేవా దృక్పథంలో మూరుమూల గ్రామాలు , గిరిజన ప్రాంతాలనూ సందర్శిస్తూ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.కోవిడ్ సమయంలో సేవలందించిన డాక్టర్లకు హృదయపూర్వక అభినందనలు. ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళి. డాక్టర్లపై దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు.

డాక్టర్లను గౌరవించాలి. ఆరోగ్య భారత్, ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు డాక్టర్లే ప్రధాన భూమిక పోషించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. గత ఐదేళ్లలో పాతుకుపోయిన అవినీతికి అడ్డుకట్టవేశాం. వైద్యారోగ్యశాఖలో బదిలీల్ని ఎంతో పారదర్శకంగా చేపట్టామన్నారు.

## రాజకీయాల్లో స్వలాభాపేక్ష చూసుకోలేదు : ఎంపి పురందేశ్వరి

**విజయవాడ జులై 01 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూతాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్ కుఇచ్చి పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురంధేశ్వరి మాట్లాడారు. 2013 లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం వచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు, చలపతిరావు నుంచి పట్టుదల ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకులు నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు అని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు.

పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసారు.

## 'కిశోరి వికాసం' కార్యక్రమం అమలుకు నోడల్ ఉపాధ్యాయులు !

**విజయవాడ,జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:**విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత,పౌష్టికాహారం, మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం,బాల్య వివాహాల నియంత్రణ,స్వీయ రక్షణ,ఉపాధి అవకాశాలు తదితర కీలక అంశాలపై విద్యార్థులకు పాఠశాల దశ నుంచే అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం 'కిశోరి వికాసం'కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకురానుంది. అన్ని ప్రభుత్వ,యాజమాన్య అనుబంధ ప్రైవేటు ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలలు,పాలిటెక్నిక్,ఇతర వృత్తి విద్యా సంస్థల్లోని విద్యార్థులతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయనుంది. బాలురతో ఏర్పాటు చేసే బృందానికి 'యువ' అని బాలికలతో ఏర్పాటు చేసే బృందానికి 'సఖీ'అని నామకరణం చేసింది. ప్రతి రెండు వారాలకు ఒకసారి (నో బ్యాగ్‌డే నిర్వహించే శనివారం) ఈ బృందాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమ నిర్వహణ మార్గదర్శకాలు ఖరారు చేసి విద్యాశాఖకు పంపించింది.విద్యార్థులతో ఏర్పాటు చేసే యువ,సఖీ బృందాల్లో 20-25 మందికి మించరాదు. విద్యార్థులు ఎక్కువగా ఉంటే రెండు బృందాలుగా విభజించాలి.11-14 ఏళ్ళు,15-18 ఏళ్ళ వయస్సు వారితో వేర్వేరుగా బృందాలు ఏర్పాటు చేయాలి. కిశోరి వికాసం అమలుకు నోడల్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## మద్యం మత్తులో భార్యను కడతేర్చిన భర్త

**బాలయపల్లి, జూలై 1, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలంలోని అంబలపూడి గిరిజన కాలనీకి చెందిన బాట సిద్ధమ్మను భర్త వెంకటేశ్వర్లు మద్యం మత్తులో విచక్షణ రహితంగా కొట్టి చంపేసినట్లు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. అంబలపూడి గ్రామంలోని సురేష్ నాయుడు మామిడి తోటలో గిరిజన జంట బాట సిద్ధమ్మ, వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా కాపల దారులుగా ఉన్నారు. రాత్రి ఇద్దరు మద్యం సేవించామని, భార్యపై తనకున్న అనుమానం, కుటుంబ కలహాలతో భార్యను కర్రలతో కొట్టి చంపానని తోట యజమాని సురేష్ నాయుడు, బంధువులకు నిందితుడు వెంకటేశ్వర్లు సమాచారం చరవాణి ద్వారా తెలిపాడు. సురేష్ నాయుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై కామినేని గోపి, సీఐ ఏ.వి.రమణ, గూడూరు డిఎస్పి గీత సంఘటన స్థలానికి చేరుకొని సిద్ధమ్మ శవానికి ఉన్న గాయాలు పరిశీలించారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన సందీప్ మాథూర్



ద.మ.రై. జీఎంగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందీప్ మాథూర్

**గుంతకల్లు రైల్వే, జూలై 1,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జీఎంగా దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ జీఎంగా పనిచేసిన ఎకె జైన్ జూన్ 30న పదవీ విరమణ చేశారు. దక్షిణ కోస్తా రైల్వే జీఎంగా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టాలని రైల్వే బోర్డు శుక్రవారం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జీఎంగా అదనపు బాధ్యతలను చేపట్టారని రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్లు, గుంటూరు, విజయవాడ, హైదరాబాద్,సికింద్రాబాద్,నాందేడ్ డివిజన్లతో పాటు వర్క్‌షాపులు అమృత్ భారత్ రైల్వే స్టేషన్లలో,జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణపు పనులను ఆయన పర్యవేక్షించారు.

## జగ్గయ్యపేటలో దారుణం.. కొడుకుని కడతేర్చిన తండ్రి!

**విజయవాడ జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో తల్లిదండ్రులను వేధిస్తున్న కుమారుడిని కన్న తండ్రే కడతేర్చాడు. సోమవారం రాత్రి జరిగిన కొట్లాటలో కసాయి కొడుకుని తండ్రి హతమార్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గోళ్ల వెంకటనారాయణ కు 15 ఏళ్ల క్రితం కృష్ణ కుమారితో వివాహం అయింది . అతడికి ఓ కుమారుడు కుమార్తె ఉన్నారు. ఐదేళ్ల క్రితం భార్య కృష్ణ కుమారి వదిలేసి వెళ్లిపోవడంతో వెంకటనారాయణ తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు. వెంకటనారాయణ గత కొన్ని రోజులుగా మద్యం తాగి తల్లిదండ్రులపై దాడి చేస్తున్నాడు. కుమారుడి ప్రవర్తనపై తల్లిదండ్రులు విసుగు చెందారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో బాగా మందు తాగి వచ్చిన వెంకటనారాయణ తల్లిదండ్రులను కొట్టాడు. ఈ క్రమంలో తండ్రి గోళ్ల కృష్ణ కుమారుడినిచెక్క మొద్దుతో కొట్టాడు. దాంతో వెంకటనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 2 లక్షల మందికి త్వరలో భాగస్వామి పింఛన్లు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**బొండపల్లి, (విజయనగరం జిల్లా); జులై 1 (ప్రభాతవార్త) ;** రాష్ట్రంలో సుమారు 2 లక్షల మందికి త్వరలో భాగస్వామి (స్పౌస్) పింఛన్లను మంజూరు చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. జిల్లాలోని బొండపల్లి మండలం అంబటివలసలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి మంత్రి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ముందుగా విభిన్న ప్రతిభావంతులు గ్రంధి స్వాతి, పి.ఇందిర, పాలూరు తేజ, తాళ్లపూడి దమరులక్ష్మి తదితరులకు రూ.6వేలు చొప్పున పింఛన్ అందజేశారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 నుంచి 2024 మధ్య మరణించిన పింఛన్‌దారులు (భార్య లేదా భర్త) పింఛన్‌ను వారి జీవిత భాగస్వామికి ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.సుమారు ఇటువంటి 2 లక్షల పింఛన్లను త్వరలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 62.82 లక్షల మందికి రూ.2,712 కోట్లు పింఛన్ రూపంలో చెల్లిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 2,70,847 మందికి రూ.114.84 కోట్లను చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పేద పిల్లల చదువు కొనసాగేందుకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా దూసుకుపోతోందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిపిఎం రవికుమార్, ఎంపిడిఓ గిరిబాల, తాహసీల్దార్ రాజేశ్వర్రావు, ఏపిఎం కె.పెంటంనాయుడు, కోరాడ కృష్ణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్‌లో సాయం పొందిన బాధిత కుటుంబంతో మంత్రి లోకేష్

## పసివాడి ప్రాణం నిలిపిన మంత్రి నారా లోకేష్

### - సిఎంఆర్ఎఫ్ ద్వారా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కు రూ.15 లక్షల ఆర్థికసాయం అందజేత

**విజయవాడ,జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. పుట్టకతోనే లివర్ సమస్యతో బాధపడుతున్న ఆరు నెలల చిన్నారికి వైద్యసాయం అందించి ప్రాణాలు నిలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపూ నాయుడు అనే చిన్నారి పుట్టకతోనే లివర్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మెరుగైన వైద్యం కోసం తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని, ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. పౌల్ట్రీ ఫామ్ లో పనిచేసే చిన్నారి తండ్రి జగదీష్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో ఆర్థికసాయం కోసం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలవడం జరిగింది. దీంతో వైద్యఖర్చులకు గాను రూ.10లక్షల వరకు ఎల్ వోసీ మంజూరుచేయడం జరిగింది. అయితే లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కు అధికమొత్తం అవసరం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యసాయాన్ని రూ.15 లక్షల వరకు పెంచి ఎల్ వోసీ మంజూరు చేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారిని వెంటనే కలుసుకుని సాయం అందజేయడం గొప్ప విషయమని, చిన్నారికి అండగా నిలవడం పట్ల మంత్రికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్ర వైద్య నిపుణులు గుళ్లపల్లి నాగేశ్వరరావుకు జీవిత సాఫల్య పురస్కారం

**విజయవాడ,జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ స్థాయి సదుపాయాలతో ప్రజలకు ఆధునాతన కంటి వైద్య సేవలు అందిస్తున్నామని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ గుళ్ళపల్లి నాగేశ్వరరావు వెల్లడించారు.స్థానిక మహాత్మాగాంధీ రహదారి లోని ఓ హోటల్లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్వర్యంలో గుళ్ళపల్లి నాగేశ్వరరావుకు జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమెరికాలో ప్రజలకు అందుతున్న ఆధునాతన వైద్య సేవలను దేశ ప్రజలకు అందించాలనే లక్ష్యంతోనే తిరిగి భారత దేశానికి వచ్చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాలతో పాటు వివిధ ప్రాంతాల్లో 310 ఐ కేర్ ఇనిస్టిట్యూట్‌లు ఇప్పటిఏ ఏర్పాటు చేసామని, ప్రస్తుతం దేశం మొత్తం విస్తరించాలనే లక్ష్యంతో ముందకుకు సాగుతున్నామని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా లేని విధంగా ఇక్కడ ఐ బ్యాంక్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోటరీ జీవిత సాఫల్య పురస్కారం,తన ఒక్కడికే వచ్చినట్లు కాదని, తమ సంస్థలో పనిచేస్తున్న అందరికీ వచ్చినట్లుగా భావిస్తున్నామని అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షురాలు వి.శ్రీదేవి, కార్యదర్శి ఎస్.రవిప్రకాష్,రోటరీ డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్లు డాక్టర్ ఎంసీ దాస్,డాక్టర్ పట్టాభిరామయ్య,డాక్టర్ మోహన్‌ప్రసాద్, డాక్టర్ ఎ. లీలాప్రసాద్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు కృష్ణంరాజుకు షరతులతో బెయిల్

### - దర్యాప్తుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం

విజయవాడ,జూలై1 రాజధాని అమరావతి ప్రాంత మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడు,మహిళలపై మురికి వ్యాఖ్యల కేసులో జర్నలిస్టు కృష్ణంరాజుకు షరతులతో బెయిల్‌ను ఏపీ హైకోర్టు మంజూరు చేసింది.దర్యాప్తుకు సహకరించాలని కృష్ణంరాజె ఆదేశించింది. రూ.10వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని పేర్కొంది. ప్రతి శనివారం దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని, దర్యాప్తు విషయమై ఎప్పుడు కోరితే అప్పుడు అందుబాటులో ఉండాలని కృష్ణంరాజుకు తేల్చి చెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులిచ్చినట్లు ఆయన న్యాయవాదులు తెలిపారు.. ఒక టీవీ చర్చా కార్యక్రమంలో అమరావతి వేశ్యల రాజధాని అంటూ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేసారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు పోలీసుల కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. నిందితుడు బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై జరిగిన విచారణలో న్యాయవాది డీఎస్ఎన్‌వీ ప్రసాదబాబు వాదనలు వినిపించారు. పిటీషనర్ అనారోగ్యంతో భాధపడుతున్నారని తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 లోని రూల్ 8(5) & 8 (6) ప్రకారం జారీ చేయడమైనది

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1. మెస్సర్స్ శివ మనోహరి క్యాషూ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీ మళ్ళ విజయ భాస్కర్, డి.నెం.1-1-459/బి, మొగిలిపాడు గ్రామం, పలాస, శ్రీకాకుళం జిల్లా - 532221. 2. మెస్సర్స్ శివ మనోహరి క్యాషూ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ మళ్ళ విజయ భాస్కర్, లక్ష్మీ నగర్, పలాస, శ్రీకాకుళం జిల్లా - 532221. 3. మెస్సర్స్ శివ మనోహరి క్యాషూ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ మళ్ళ విజయ భాస్కర్, రాంప, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. హామీదారులు : 1. శ్రీమతి మళ్ళ గున్నమ్మ, భర్త : మళ్ళ హరికృష్ణ, లక్ష్మీ నగర్, పలాస, శ్రీకాకుళం జిల్లా - 532221. 2. శ్రీమతి మళ్ళ రాజేశ్వరి, భర్త : విజయ భాస్కర్, లక్ష్మీ నగర్, పలాస, శ్రీకాకుళం జిల్లా - 532221 (అకౌంట్ నెం: CC HYP : 35324185586).

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(5) & 8 (6) ప్రకారం నోటీసు

డియర్ సర్/మేడమ్

దిగువ ఇవ్వబడిన షెడ్యూల్‌లో పూర్తిగా వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధి ముగిసిన తరువాత ఏ తేదీనైనా పబ్లిక్ ఇ-వేలం ద్వారా విక్రయిస్తారని తెలియజేస్తున్నాము.

బ్యాంక్ ఆస్తిని ఇ-వేలం ద్వారా వేలం వేయాలని నిర్ణయించుకున్నప్పుడు మీకు ప్రత్యేక పబ్లిక్ ఇ-వేలం నోటీసు పంపబడుతుంది.

చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముపై శ్రద్ధ వహించవలెను.

"సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మొత్తం బకాయిలు, అతను చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు, పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ నుండి కొటేషన్లు లేదా సెక్యూర్డ్ ఆస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం" ద్వారా బదిలీ చేయడానికి టెండర్‌ను ఆహ్వానించే నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు టెండరు చేయబడుతుంది. 1. సెక్యూర్డు ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడవు. మరియు 2. ఒకవేళ, ఈ సబ్ సెక్షన్ క్రింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ క్రెడిటార్ లీజు లేదా అసైన్‌మెంట్ లేదా సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడం కోసం తదుపరి చర్యలు తీసుకోరు.

**తనఖాలోని స్థిరాస్తుల వివరములు**

శ్రీకాకుళం జిల్లా, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, మొగిలిపాడు గ్రామం, సర్వే నెం.216/11, వార్డు నెం.1, లక్ష్మీ నగర్ వీధి, డి.నెం.1-1-4559/బి లోని 80 చ.గజాలలో నిర్మించిన క్రింది అంతస్థు ప్లింత్ ఏరియా 636 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 636 చ.అ.లతో గల ఆర్‌సిసి స్లాబ్ రూఫ్‌డ్ భవనం రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1293/2003, తేది.05.06.2003 ప్రకారం శ్రీమతి మళ్ళ గున్నమ్మ, భర్త: మళ్ళ హరికృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: కాసా చిన్నారావు గారి ఓపెన్ స్థలం, పడమర: కె. నాగేశ్వరరావు గారి ఓపెన్ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం : అమ్మకందారుని ఓపెన్ స్థలం.

తేది: 16-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: సోంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)

NIT No. 43/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS/ 2nd Call, Dt.01.07.2025

**E Procurement Short Tender Notice (Second Call)**

**Name of Work:** APCRDA - "RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL".

The bid can be downloaded on AP e-procurement portal from **02.07.2025 to 09.07.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **09.07.2025 up to 15.00 Hrs**, Technical bid opening **09.07.2025 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**

వార్త

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం, అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.

-రాబర్ట్ ఫ్రాస్ట్

# బతుకులు అగ్గిపాలు!

తెలంగాణ రాష్ట్ర రాజధానిలో మరో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. ఆసియాలోనే పెద్ద పారిశ్రామికవాడగా పేరున్న పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సోమవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. మంటలు వ్యాపించి పేలుడు సంభవించడంతో దీని తీవ్రతకు మూడంతస్తుల భవనాలు రెండు కుప్పకూలిపోయాయి. పరిశ్రమల పైకప్పు, రేకులు, ఇతర యంత్రభాగాలు ఎగిరి దాదాపు అరవై, డెబ్భైమీటర్ల దూరంలో పడ్డాయి. ఇప్పటివరకు నలభైరెండు మంది కార్మికులు చనిపోయినట్టు అధికార వర్గాలు చెప్తుండగా మరెందరో శిథిలాల కింది చిక్కిఉంటారని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పేలుడు సమయంలో దాదాపు ఎనిమిది వందల డిగ్రీల ఉష్ణోగ్రత ఉండి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అరడజన్ మందికిపైగా అక్కడ పని చేస్తున్న కార్మికులు సజీవ దహనం అయ్యారు. ప్రమాద తీవ్రతకు పరిశ్రమ భవనంలో పధ్నాలుగు అంగుళాల మందంతో ఉన్న ప్లింత్‌బీమ్ సైతం విరిగి కుప్పకూలిపోవడంతో ప్రాణనష్టం భారీగా జరిగినట్టు చెప్తున్నారు. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ క్వాలిటీ కంట్రోల్ విభాగం నుంచి కిందికి దిగుతున్న సమయంలో పేలుడు జరగడంతో ఆయన మృతదేహం దాదాపు అరవై మీటర్ల దూరం వరకు ఎగిరిపడిందంటే తీవ్రతను ఊహించుకోవచ్చు. గుజరాత్ కేంద్రంలో పనిచేస్తున్న సిగాచి సంస్థకు తెలంగాణ,మహారాష్ట్రల్లో పరిశ్రమలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రమాదం జరిగిన పరిశ్రమ పాశమైలారం పారిశ్రామికవాడలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ పరిశ్రమలో దాదాపు 190కిపైగా సిబ్బంది పనిచేస్తుంటే ఇందులో అధికభాగం ఉత్తరాది రాష్ట్రాల వారే ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 147మంది ఉన్నట్లు అధికార వర్గాలే చెప్తున్నాయి. కొన్ని మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మాంసం ముద్దలుగా మారిపోయాయి. దీంతో వారిని గుర్తుపట్టేందుకు కుటుంబ సభ్యుల డిఎన్ఎలతో పోల్చిచూడాల్సి ఉంటుందని చెప్తున్నారు. ప్రమాదానికి స్పష్టమైన కారణాలు ఇంకా తెలియకపోయినాఎయిర్ డ్రైయర్ యూనిట్‌లో సమస్య తలెత్తడంతో మంటలు చెలరేగినట్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంఘటనా స్థలంలో చేపట్టిన సహాయచర్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. సహాయ చర్యలు నిరంతరంగా కొనసాగిస్తూ పర్యవేక్షిస్తూ ప్రభుత్వం తరపున ఒక కమిటీని కూడా వేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సిఎస్, లేబర్ డిపార్ట్‌మెంట్ సిఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డిజీలను సభ్యులుగా నియమించారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగడం ఇది మొదటిది ఔకాదు. గతంలో కూడా ఎన్నో జరిగాయి. ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అధిక శాతం వలసకార్మికులు, నిరుపేదలేనని చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రంలో సగటున ప్రతి రెండు రోజులకు ఒక ప్రమాదం జరుగుతున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం గత పదేళ్లలో ఆరువందలకుపైగా పారిశ్రామిక ప్రమాదాలు జరగ్గా ఒక వెయ్యి నూటపదహారు మంది మరణించారు. గత పదేళ్ల ఫార్మా యూనిట్‌లోనే నూటరెండు అగ్నిప్రమాదాలు జరగ్గా వంద కోట్లకుపైగా ఆస్తి నష్టం జరిగినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. 2020లో జరిగిన ప్రమాదాల్లో యాభైఒక్క మంది మృతిచెందగా తొంభైఎనిమిది మంది గాయపడ్డారు. 2021లో యాభై మంది చనిపోతే అరవైఐదు మంది క్షతగాత్రులయ్యారు. 2022లో అరవై మంది ప్రాణాలు కోల్పోగా, యాభైఏడు మంది గాయపడ్డారు. 2023లో బొల్లారంలోని ఒక ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదిహేను మంది,షాద్‌నగర్‌లోని రంగుల తయారీ యూనిట్‌లో పదకొండు మంది గాయపడ్డారు.2024లో సంగారెడ్డిలోని ఒక ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు చనిపోగా పధ్నాలుగు మంది గాయపడ్డారు. అదే యేడాది షాద్‌నగర్‌లోని ఒక గ్లాస్‌ఫ్యాక్టరీలో జరిగినప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా పదిమంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ అగ్నిప్రమాదాలకు కారణాలు రియాక్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం,ముడిసరుకుల ఉత్పత్తుల నిల్వ, రవాణాలో అజాగ్రత్తలు ఈ అగ్నిప్రమాదాలకు కారణమవుతున్నాయి.నిబంధనల ప్రకారం ఏర్పాటుచేయాల్సిన సేఫ్టీ మెజర్స్‌లో కూడా కొన్ని యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. పరిశ్రమలకు అత్యంత వేగంగా అనుమతులు ఇస్తున్న పాలకులు కార్మికుల భద్రత అంశాన్ని పట్టించుకోవడంలేదనే విమర్శలను కొట్టివేయలేం. అంతేకాదు అమాయక కార్మికులు ఇలాంటి ప్రమాదాల్లో మరణించినప్పుడు యాజమాన్యాలపై తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఎన్నో దేశాలు కార్మికుల భద్రత విషయంలో అత్యంతప్రాధాన్యత ఇస్తున్నాయి.సింగపూర్‌లో పనిప్రదేశంలో కార్మికులుప్రమాదంలో చనిపోతే నిర్లక్ష్యానికి కారణమైన యాజమానికి జైలుశిక్ష వేస్తారు. ఆస్ట్రేలియాలో పనిప్రదేశంలో కార్మికుడి ప్రాణాలు పోతే మ్యాన్ స్లాటర్‌గా పరిగణించి కేసు బుక్ చేస్తారు. యజమానికి విధించే శిక్షను 2023 పదేళ్లనుంచి ఇరవైఏళ్లకు పెంచారు. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. కొన్ని సంఘటనలలో చార్జ్‌షీట్ కూడా దాఖలు చేయడం లేదు. కర్మాగారాల్లో భద్రతా వైఫల్యాలు, కార్మిక చట్టాల ఉల్లంఘనల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

కష్టాల్లో ఉన్నాననీ, తాను హీనుడనీ, ఏమీ సాధించలేననీ, పగలూ రాత్రి అనుకుంటూ ఉండే మనిషి ఎందుకూ కొరగాడు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



## సామాజిక భద్రత

**భారతదేశం** సామాజికభద్రత రంగంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని దాటింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 95 కోట్లకు పైగా పౌరులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి లాభంపొందుతున్నారు. ఇదికేవలం ఒక గణాంకం కాదు, ఇది ఒక మారుతున్న భారత దేశ కథ - సమగ్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి అంకితమైన దృక్పథాన్ని ప్రతిబింబించే కథ. ఈగొప్ప విజయానికి కేంద్ర ప్రభుత్వపు దూరదృష్టి నిబద్ధత కారణం. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఇప్పటివరకు 6కోట్లకుపైగా ఆసుపత్రి భర్తీలావాదేవీలుజరిగాయి.పథకం ద్వారా 11కోట్లమంది రైతులకు రూ.3లక్షల కోట్లకుపైగా నేరుగా ఖాతాల్లో జమయ్యాయి.ఉజ్జ్వలయోజన ద్వారా 9.5కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించబడ్డాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## క్రమశిక్షణారాహిత్యమే కారణం

జూన్29 ఆదివారం పూరిజగన్నాథ్ రథయాత్రలో గుడించా ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ వెడుతూండగా జరిగిన తొక్కిసలాటకు కిందపడి ముగ్గురు మరణించగా ఏభై మందికి గాయాలవగా అందులో కొందరిపరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. గతంలో ఇలా పుణ్య క్షేత్రాలలో, తీర్థాలలో, ప్రముఖుల మీటింగ్‌లలో,సినిమా హాళ్ళ దగ్గర తొక్కిసలాటలుజరిగి ప్రాణాలుపోయాయి.కన్నవాళ్ల, కట్టుకున్న వాళ్ల జీవితాలు కుంటుపడ్డాయి. పడుతున్నాయి. ఎన్ని నివారణ చర్యలు తీసుకుంటున్నా ఇటువంటి ప్రమాదాలను అరికట్టలేక పోతున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నరమేధం

**మావోయిస్టులతో** చర్చలుజరిపి శాంతినెలకొల్పేప్రయత్నం చేయకుండా వందలాది మంది ప్రాణాలను హరిస్తున్నారు. వేటాడి వేటాడి మరీ హతమారుస్తున్నారు. ఆ పైన తామేదో గొప్ప ఘనకార్యం సాధించినట్టు సంబరపడుతున్నారు. తమను తాము మెచ్చుకుంటున్నారు. మనుషులని చంపటాన్ని సమర్థించుకుంటున్నారు. అడవుల్లో ఉన్న సంపదను, వనరులని తమ దోస్తులకి దోచిపెట్టడానికే కదా ఈ హింస. ఏ దేవుడు మెచ్చుకుంటాడు.

- మిథునం, హైదరాబాద్

## షరా మామూలే

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని ముందు వెనుక ఆలోచించకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హామీల వర్షం కురిపేస్తుంటారు పార్టీలకు చెందిన నాయకులు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరు మోసం చేసినా మరొకరు మంచి చేయకపోతారా అనేఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. అలానే సంవత్సరం ముందు ఎపిలో ప్రభుత్వ మార్పిడి చేశారు. వై.యస్ఆర్‌సిపిని తప్పించి తెలుగుదేశంకి పట్టం గట్టారు. అయితే వీరు ఒరగబెట్టిందేమీ లేదని టాకి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదని సూపర్‌సిక్స్ సూపర్ ఫ్లాప్ అని అనుకుంటున్నారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో తేడా కన్పించడంలేదని విరమ్శలు మొదలయ్యాయి.

-ఎమ్.ఎస్.శర్మ, మైదరాబాద్

## గ్రామాభివృద్ధి అవసరం

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విద్యాశాఖ మంత్రి విజ్ఞులు విదేశాల్లో చదువుకున్న వారు కావడంవల్ల ఉపాధ్యాయుల పట్ల సుహృద్భావంతో ఉన్నారు. వారు చేస్తున్న పనులను కొన్ని సందర్భాల్లో అభినందిస్తూ ఉన్నారు. ఇటీవల కాలంలో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామంలో ఒక హైస్కూల్లో హెడ్మాస్టర్లు బాధ్యతలు అదనపు బాధ్యతలుగా నిర్వహించిన ఒక టీచర్ ఆవేదనను అర్థం చేసుకొని ఎక్స్‌వేదిక ట్విట్ చేశారు. కొద్ది రోజుల ముందు ప్రభుత్వపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తన పిల్లలను ప్రైవేటు పాఠశాలల నుండి వెనకకు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలో తిరిగి జాయిన్‌చేయడాన్ని ఎక్స్ వేదికగా మళ్లీ అభినందించారు. ఈ సమస్య నుండి బయట పడాలంటే గ్రామాభివృద్ధి జరగాలి అందుకు చిత్తశుద్ధి కావాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## నిరుద్యోగులందరికీ భృతి ఇవ్వాలి

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్న నిరుద్యోగ భృతిపథకంలో అర్హులందరికీ నిరుద్యోగభృతి పంపిణీ చేయాలి. కేవలం యువతకే నిరుద్యోగ భృతి ఇస్తే చదువుకున్ననిరుద్యోగులు నష్టపోతారు. ఉన్నత విద్య చదివినఅరవై ఏళ్ల లోపు నిరుద్యోగులు ఎందరో ఉన్నారు.కనీసం ఐదు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తే బాగుంటుంది.

-డి చాంద్ బాషా, కర్నూలు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విధాన లోపం ..విద్యకు శాపం!

***విద్యావ్యవస్థలోనే అంతరాలు, అసమానతలు బలంగా ఉన్నప్పుడు ఒక పాఠశాలను మరొక పాఠశాలలో కలపడంలో ఉపయోగం ఏమిఉండదు. లోప భూయిష్టమైన వ్యవస్థను మార్చకుండా పాఠశాలల విలీనంతో ప్రయోజనం శూన్యం. పాఠశాలల విస్తరణతో విద్యా వ్యవస్థ ఏమాత్రం మెరుగుపడలేదు. ఫలితాలు, ప్రమాణాలు మరింతగా దిగజారిపోయాయి. విలీనంతో ఏదో ప్రయోజనం చేకూరుతుందని ఆశించడం కూడా పొరపాటే. విలీనంతో విద్యావ్యవస్థలో దిగజారుతున్న ఫలితాల పరిణామక్రమం తగ్గకపోగా, పెరిగిపోయే ప్రమాదం ఉంది. విస్తరణ విలీనం (హేతుబద్ధీకరణ)ను ప్రక్కన పెట్టి ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను ఆలోచించాలి. సామాజిక, విద్యావేత్తల, మేధావుల, అనుభవజ్ఞుల సల హాలు, సూచనలు పాటించాలి. విద్యా వ్యవస్థలో ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అన్ని మౌలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. సమాజ నిర్మాణంలో ప్రధాన రంగాలైన విద్యా, వైద్య రంగాలను జాతీయం చెయడమే ఏకైక పరిష్కారం.***

విశ్వ జంపాల

గత 30 ఏండ్లుగా వినబడిన మాట ప్రభుత్వ పాఠశాలల విస్తరణ విద్యావ్యాప్తి. గత పదేళ్లుగా వినబడుతున్న మాట ప్రభుత్వ పాఠశాలల హేతుబద్ధీకరణ (రేష్నలైజేషన్). 19 కంటె తక్కువ విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను, 75 కన్నా తక్కువ విద్యార్థులున్న ఉన్నత పాఠశాలలను సమీపంలో ఉన్న వేరొక పాఠశాలలో విలీనం చేయడం. ఈ రకమైన విలీనానికి ప్రభుత్వం పెట్టిన ముద్దుపేరు హేతుబద్ధీకరణ. అందరికి అందుబాటులోకి విద్యను తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో పాఠశాలల విస్తరణ చేపట్టి "పల్లె పల్లెకో పాఠశాల" నినాదంతో గత ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడిగా పాఠశాలలను ఏర్పాటు చేసి పక్కా భవనాలను నిర్మించింది. రెండు దశాబ్దాల తర్వాత వెనకకు తిరిగిచూస్తే ఆశించిన ఫలితాలు రాకపోగా విద్యా నాణ్యత ప్రమాణాలు మరింతగా దిగజారిపోయాయి. ఆ కాలంలో ప్రారంభించిన పాఠశాలల పక్కా భవనాల నిర్మాణం కారణంగా అప్పుడు ప్రభుత్వంలో వున్న వారిని కాంట్రాక్టర్లుగా తయ్యారు చేయడానికి, వారి జేబులు నింపడానికి మాత్రం ఉపయోగపడింది. పాఠశాలల ఏర్పాటులో చూపిన శ్రద్ధను మౌలిక వసతులు కల్పించడంలోను, నాణ్యమైన విద్యను అందించడంలోను ప్రభుత్వం చూపలేదు. మారిన పరిస్థితుల కారణంగా విద్యార్థులున్న చోట ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేరు. ఇద్దరు ఉన్న చోట మౌలిక వసతులు లేవు. ఈ పాఠశాలల నిర్వహణను ప్రభుత్వాలు తలకు మించిన భారంగానే భావిస్తున్నాయి. మరో ప్రక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విస్తరించిన కొద్దీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. విద్యార్థులు లేరన్న కారణంతో కొన్ని పాఠశాలలను శాశ్వతంగా మూసివేసి అక్కడి విద్యార్థులను, ఉపాధ్యాయులను దగ్గరలోని వేరొక పాఠశాలలో సర్దుబాటు చేయడం ద్వారా మెరుగైన విద్యను అందించవచ్చు, ఖర్చును తగ్గించవచ్చునని ప్రభుత్వం భావిస్తుంది. ప్రభుత్వ తీరును ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, మేధావులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హేతుబద్ధీకరణతో పాఠశాల విద్యావ్యవస్థ బాగుపడుతుందనుకోవడం కూడా ఒక భ్రమ మాత్రమే. ముందు చూపులేని ప్రభుత్వాలు ఉన్నతాధికారులు లేడికి లేచిందె పరుగు అన్నట్లు ఒకప్పుడు పాఠశాలల విస్తరణను చేపట్టి చేతులు కాల్చుకున్నారు. ఇప్పుడు అంతే వేగంతో హేతుబద్ధీకరణకు పూనుకుంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. చర్చావిశ్లేషణ,



సంవాదం, సమన్వయం లేకుండా చేపట్టే ఏ కార్యాక్రమాలైనా, పథకాలైనా ఇలాగే కొనసాగి ఆచరణలో విఫలం అవుతాయి. విస్తరణ లేదా హేతుబద్ధీకరణ ముఖ్యం కాదు. అందరికి సమానమైన, నాణ్యమైన విద్యా అందుతుందా లేదా అనేది ముఖ్యం. విస్తరణ, హేతుబద్ధీకరణ రెండు ఆనాలోచిత అసంబద్ధమైన విధాన నిర్ణయాలే. పుండోకటైతే మందొకటి వేసినట్లుగా ప్రభుత్వ వ్యవహారశైలి ఉంది. విస్తరణ, హేతుబద్ధీకరణతో విద్యావ్యవస్థలో ఏండ్ల తరబడి ఉన్న మౌలిక సమస్యలు తీరవు. పాఠశాలల విస్తరణ పేరుతో 30ఏండ్లు కాలం గడిపిన ప్రభుత్వాలు, హేతుబద్ధీకరణ పేరుతో మరో 30ఏళ్ల కాలం వెలబుచ్చాలని ప్రయత్నిస్తున్నాయి. క్రమక్రమంగా పాఠశాలల సంఖ్యను, ఉపాధ్యాయుల సంఖ్యను కుదించడం ద్వారా ప్రభుత్వాలు ఖర్చును తగించుకోవాలని, బాధ్యతల నుండి తప్పకోవాలని చూస్తున్నాయి. ప్రభుత్వాలు ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటాయోనన్న భయంతో విద్యార్థులువారి తల్లిదండ్రులు అయోమయ (సంకట) స్థితిలో నలిగిపోతూ, నష్టపోతున్నారు. వివిధ వర్గాల ప్రజల ఒత్తిడి మేరకు ప్రభుత్వాలు తాత్కాలికంగా వెనక్కు తగ్గినప్పటికి చాపకింద నీరు లాగ హేతుబద్ధీకరణ అమలుకు పూనుకుంటుంది. విద్యా వ్యవస్థలో నెలకొన్న మౌలిక సమస్యలను, అనుబంధ సమస్యలను చర్చించి, పరిష్కరించకుండా మాయల గారడి చేతిలో మంత్రదండం" లాగా హేతుబద్ధీకరణను చూపడం, హేతుబద్ధీకరణ ఒక్కటే విద్యా వ్యవస్థలో అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలకు పరిష్కారంగా చూపడం ప్రభుత్వాల అవివేకానికి, అసమర్ధతకు నిదర్శనం. ఒక పాఠశాలను తీసి మరో పాఠశాలలో కలిపితే, వచ్చే ఫలితం సన్యాసిసన్యాసి రుద్దుకుంటే బూడిద రాలినట్లుగా ఉంటుంది. మొత్తం విద్యావ్యవస్థలోనే అంతరాలు, అసమానతలు బలంగా ఉన్నప్పుడు ఒక పాఠశాలను మరొక పాఠశాలలో కలపడంలో ఉపయోగం ఏమిఉండదు. లోప భూయిష్టమైన వ్యవస్థను మార్చకుండా పాఠశాలల విలీనంతో ప్రయోజనం శూన్యం. పాఠశాలల విస్తరణతో విద్యా వ్యవస్థ ఏమాత్రం మెరుగుపడలేదు. ఫలితాలు, ప్రమాణాలు మరింతగా దిగజారిపోయాయి. విలీనంతో ఏదో ప్రయోజనం చేకూరుతుందని ఆశించడం కూడా పొరపాటే. విలీనంతో విద్యావ్యవస్థలో దిగజారుతున్న ఫలితాల పరిణామ క్రమం తగ్గకపోగా, పెరిగిపోయే ప్రమాదం ఉంది. విస్తరణ విలీనం (హేతుబద్ధీకరణ)ను ప్రక్కన పెట్టి ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను ఆలోచించాలి. సామాజిక, విద్యావేత్తల, మేధావుల, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు పాటించాలి. విద్యా వ్యవస్థలో ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అన్ని మౌలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. సమాజ నిర్మాణంలో ప్రధాన రంగాలైన విద్యా వైద్య రంగాలను జాతీయం చెయడమే ఏకైక పరిష్కారం. •

# అకాల మరణాలు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

ఐ.ప్రసాద రావు

ఇటీవల మత పరమైన క్రతువుల్లో, పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించి పలువురు అకాల మరణాలు చెందుంతుండంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఆయా కుటుంబాలు తీవ్ర దుఃఖంతో కుమిలిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో జరిగిన తొక్కిసలాటలో,సింహాచలంలో చందనోత్సవంసందర్భంగా గోడ కూలిన ఘటనలో, గత వారంలో పూరీ జగన్నాథ్ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు అకాల మరణం పొందడం అందరికీ తీవ్ర దుఃఖం కలిగించింది. దీనికి ప్రధాన కారణం ఆయా దేవాలయాల బోర్డులు, ప్రభుత్వాలు, భక్తుల తొందరపాటు. ఇక గత పరిశ్రమల్లో జరిగిన ప్రమాద సంఘటనలు పక్కన పెడితే, ఇప్పుడు పటాన్ చెరువఉ "పాశమైలారం రసాయన పరిశ్రమలో సంభవించిన ప్రమాదంలో పలు అకాల మరణాలకు కారణం యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనపడుతుంది. నిబంధనలు పాటించకపోవడం. సేఫ్టీమెజర్స్ పాటించకపోవడం,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లేబర్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ అధికారులు, ఫైర్ డిపార్ట్మెంట్ ఏమి చేస్తున్నారు.? అనే ప్రశ్న అందరి మెదళ్లను తొలిచి వేస్తుంది.మరో పక్క ఇటీవల కాలంలో 'విమాన ప్రమాదాలు' దేశ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీనికి విమానయాన సంస్థలు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది. ఇక రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ప్రతీ సంవత్సరం సగటున ఒక లక్షా యాభై వేల మంది అకాల మరణాలు చెందుతున్నారు. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్‌రూల్స్ అతిక్రమించడం, వాహనాల ఫిట్నెస్ లోపం, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాలతో పాటు సంబంధించిన డిపార్ట్మెంట్స్ అలసత్వం. ఇక వీరాభిమానంతో సినిమా హాల్స్ వద్ద, క్రికెట్ స్టేడియంల వద్ద అకాల మరణాలు చెందుతున్నారు. దీనికి కూడా వ్యక్తిగత కారణాలతో పాటు యాజమాన్యం, పోలీసు, ఫైర్ డిపార్ట్మెంట్స్ కారణం కనపడుతుంది.ఇటీవల బెంగళూరు క్రికెట్ స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో కొందరు అకాల మరణాలు చెందడం మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. ఇలా పలు సందర్భాల్లో, పలు కార్యక్రమాల్లో ప్రజలు అకాల మరణాలు చెందడం చాలా బాధాకరం.దీనికి ప్రధాన కారణం కొంతమేరకు భక్తులు, ప్రజలు తొందరపాటు కారణం అయితే, ఎక్కువ శాతం యాజమాన్యాలు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇక అనుకోకుండా ఇటువంటి ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తరచూ ' చాలా దురదృష్టకరమైన సంఘటన అని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం అని, పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదనే డైలాగులు సర్వసాధారణంగా వినిపిస్తారు. కానీ జరిగిన ప్రమాదాల్లో త్వరితగతిన విచారణ జరిపి, ఎంత మందిపై చర్యలు చేపట్టారు అని విశ్లేషిస్తే కనుచూపు మేరలో ఎక్కడా కనపడవు అంటే అతిశయోక్తికాదు.ఇటువంటి పరిస్థితుల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎలా చూడగలం.? అనే విషయాన్ని అందరూ సీరియస్‌గా ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రజలు తమ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగిఉండాలి.. ప్రభుత్వ సూచనలు సలహాలు గైడ్లెన్స్ పాటించాలి. ఏ విషయంలోనైనా 'అతి' అనేది ప్రమాదకరం అని గ్రహించాలి. ఇక ప్రభుత్వాలు జన సమీకరణ ప్రాంతాల్లో, ప్రదేశాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టాలి.. అధికారులు, సంబంధించిన డిపార్ట్మెంటల ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పరిశ్రమల్లో అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. కార్మికుల భద్రతపై దృష్టి సారించాలి. నైపుణ్యం కలిగిన వారిని సంబంధిత పనుల్లో బాధ్యత అప్పగించాలి. ప్రభుత్వ యంత్రాంగం పారదర్శకంగా పరిపాలన అందించాలి. ప్రజలు కూడా సంయమనంతో వ్యవహరించాలి. జీవితం విలువైనది అని గ్రహించాలి. మనతో పాటు మన పొరుగు వారు ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవించడానికి అందరూ సహకరించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగానికి, దేవాలయాల సిబ్బందికి సహకరించాలి. పరిశ్రమలు, సినిమా హాల్స్, స్టేడియంల తదితర ప్రజా కేంద్రిక స్థలాల యాజమాన్యం అక్కడ ప్రజల ప్రాణాలకు భద్రత ఏర్పాటుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలు జరగకుండా, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోకుండా కాపాడగలుగుతాం. •

# 'సుపరిపాలన'లో జవాబుదారీతనం పెరగాలి

డి వి.లక్ష్మీ ్రనారాయణ

సహజంగా ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీ, బాధ్యత కలిగి ఉండి పౌరులలో చట్టాల పట్ల గౌరవం, నేరగాళ్లలోభయం కలిగి ఉంటే దానిని సుపరిపాలన అనవచ్చు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన, స్వర్ణాంధ్ర పేరుతో ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. కానీ విమాన దుర్ఘటన కారణంగా నిలిపివేశారు. కాగా ప్రభుత్వంలో కీలక వ్యక్తులైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి అధికారులు, వారి పార్టీల నాయకులు సైతం సరైన సమాచారం ఇవ్వట్లేదు అనిపిస్తోంది. అవినీతిని, రౌడీయిజానీ సహించనని ముఖ్యమంత్రి తరచుగా చెబుతూ ఉంటారు. అయితే ఇటీవల జరిగిన రౌడీయిజంతో భూకబ్జాల వార్తలు ముఖ్యమంత్రి దృష్టికి వచ్చినట్లు లేదు.ఇక ప్రభుత్వ పనితీరు పరిశీలిస్తే లోగడ స్పందన పేరుతో కొనసాగిన ప్రజల ఫిర్యాదుల వేదికని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా (పిజిఆర్ఎస్) కొనసాగిస్తున్నారు. పేరు మార్పుతోపాటు పనితీరులో సైతం గణనీయమైన మార్పు రావాలి. జిల్లా కార్యాలయాలలో అలాగే ముఖ్యమంత్రి కార్యాలయ నిర్వహణలో కొనసాగుతున్న కేంద్ర ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సైతం పరిష్కారం అనేది గణాంకాలలో ఘనంగా ఉంటోంది గానీ వాస్తవానికి పరిష్కారం అనేది అనేక ఫిర్యాదులలో కేవలం కాగితాలకే పరిమితమైంది. అలా కాకుండా పరిష్కారం అనేది కార్యరూపం దాల్చాలంటే అధికారుల నుండి నివేదిక అందగానే జిల్లా లేక ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమస్య పరిష్కారం గురించి ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదుదారుని వాకబు చేయాలి. ఫిర్యాదుదారు పరిష్కారం అయిందని నిర్ధారిస్తే అప్పుడు ఫిర్యాదు ముగించాలి. పరిష్కారం కాలేదని చెబితే అధికారులను ఫిర్యాదుదారుని ఇరువురిని ప్రత్యేక యంత్రాంగం ద్వారా పిలిపించి అవసరం అయితే లోక్‌అదాలత్‌కి పంపి సాక్షాధారాలు పరిశీలించి తీర్మానం చేయాలి. ఈ ప్రక్రియలో అధికారుల స్థాయిలో పరిష్కారంకాదని కోర్టు ద్వారా మాత్రమే పరిష్కారం లభిస్తుందని నిర్ణయిస్తే ఫిర్యాదారు తన సమస్య పరిష్కారంకి సంబంధించి కోరిన పత్రాలు,ప్రమాణ పత్రం ద్వారా సమాచారం మొత్తం అందజేసి సహకరించాలి. తద్వారా కోర్టులో అనవసరపు కొర్రిలతో కాలయాపన లేకుండా త్వరితగతిన తీర్పుకి మార్గం సుగమం చేయాలి. వివిధ కోర్టులలో దాఖలు అవుతున్న సివిల్ వివాదాల సంఖ్యని బట్టి సమస్యల పరిష్కార శాతాన్ని నిర్ణయించాలి. పౌరులు ప్రతి చిన్న సమస్యకి కోర్టులను ఆశ్రయించే దుస్థితిని నివారించాలి. ఇంక రెండవది సంక్షేమ పథకాలు. వీటిలో అనర్హులు జొరపడకుండా పార్టీలకు అతీతంగా కఠినంగా ఉండాలి. అలాగే అర్హులలో ఏ ఒక్కరూ అవకాశం కోల్పోకూడదు. అర్హతల అనర్హతల విషయంలో అధికారులను జవాబుదారీ చేయాలి. ఇక మూడవది అభివృద్ధి. అన్ని రంగాలలో అభివృద్ధి అనేది తప్పనిసరి.ఇది సుపరిపాలనలో మరొక భాగం అది. ఇక నాలుగవ అంశం అవినీతి నిర్మూలన. అవినీతి అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్నదని మంత్రం వేసినట్టు రోజులలో గంటలలో పోయేది కాదని అది విస్మరించదగిన అంశాలలో ఒకటిగా భావిస్తూ దాటివేతను పారిపోవటంగానే పరిగణలోకి వస్తుంది. అసలు అవినీతికి ఆక్సిజన్‌లా ఉపయోగపడుతున్న అంశాలు ఏమిటో వాటి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. మన దేశంలో,రాష్ట్రంలో సైతం



అవినీతి కారణంగా ఎన్నో జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయి. అవినీతి ఎందరి జీవితాల్లోనో చిచ్చు రేపుతోంది. మరెన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోంది. అందరినీ కష్టనష్టాలకు గురిచేస్తోంది.అవినీతితో సర్దుకుపోవాల్సిన, కలిసి జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. మరో కోణంలో ఆలోచిస్తే కొందరి అవినీతి మరి కొందరి నిర్భాగ్యుల జీవితాలకు ఆసరాగా నిలుస్తోంది. ఇది మరో కోణం. ఉదాహరణకు ప్రభుత్వ వైద్యశాలలో అడుగడుగునా డబ్బు వెదజల్లితేమంచి వైద్యం లభించి ప్రాణాలు నిలుస్తాయి. ప్రైవేట్,కార్పోరేట్ వైద్యశాలలో అయ్యే ఖర్చులతో పోల్చుకుంటే ప్రభుత్వ వైద్యశాలలో మామూళ్లకు ఖర్చుచేసే డబ్బు నాలుగోవంతు మాత్రమే. అంటే మొత్తం ఖర్చు భరించలేని వారికి నాలుగోవంతు ఖర్చుతో ప్రభుత్వవైద్య నారాయణులు వైద్య సేవలు అందిస్తున్నారు. వాళ్ళ అవినీతి నాలుగో వంతు భరించగలిగిన వారిని ఆదుకుంది. భరించలేని వారికి పరలోక ప్రాప్తి కలిగిస్తున్నారు.కాబట్టి అభాగ్యుల దృష్టిలో ప్రభుత్వం, వైద్యులు ,సిబ్బంది కనిపించే దైవాలు. కారణ జన్ములు.అలాగే రేషన్ కార్డు ఉన్నాగాని సరిపోని వారు బయట నల్ల బజారులో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం కిలో 50 రూపాయల పై మాటే. ఉచిత వ్యయం బ్లాకులో 20 రూపాయల నుండి 30 రూపాయలకు దొరుకుతున్నాయి. బహిరంగ మార్కెట్లో బియ్యం కిలో 50 రూపాయలు పైన కొనుగోలు చేయలేని వారు నల్ల బజారులో బియ్యం కొనుగోలు చేసి చేసి బ్రతుకు బండి ఈడుస్తున్నారు. వీళ్ల దృష్టిలో అక్రమాలకు పాల్పడే రేషన్‌డీలర్లు, రైస్ మిల్లర్లు, అవినీతికి పాల్పడే అధికారులు, తమ బ్రతుకులు అలా కావడానికి కారకులైన రాజకీయ నాయకులు కనిపించే ప్రత్యక్ష దైవాలు. అవినీతి అక్రమాలు లేకపోతే ప్రభుత్వం ఇచ్చేది చాలక బ్లాక్లోసైతం దొరకక అర్థాకలితో జీవితాలు ముగించాల్సి వస్తుందని వాళ్ల భయం. కాగా, అవినీతిరహిత పాలన అందిస్తామని ఇంట్లోకూర్చుని వాట్సాప్ ద్వారా దాదాపు 350ప్రభుత్వ సేవలు ఇంకా ఫిర్యాదులు సైతం పరిష్కారం పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అది కల కాదు నిజమేనని సేవలు పొందిన దరఖాస్తుదారులు లేక ఫిర్యాదారులు తమ అనుభవాన్ని తెలపాలి (ఫీడ్ బ్యాక్).అలాగే వంట గ్యాస్ రాయితీ పొందటంలో ఏదైనా సమస్య ఎదురైతే 1967 నెంబర్‌కి ఫోన్ చేస్తే పరిష్కారం అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఏప్రిల్ నెలనుండి డబ్బు చెల్లించి గ్యాస్‌బండ తీసుకున్నవారికి ఇప్పటికీ రెండు నెలలు గడిచినా గాని అనేక మందికి రాయితీ డబ్బుబ్యాంకులో జమ కాలేదు. ప్రభుత్వం రాయితీ డబ్బు విడుదల చేసిందని ఏప్రిల్ నెలలోనే పత్రికలలో వార్తలు వచ్చాయి. రాయితీ లభించని వారు 1968 నెంబర్‌కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా గాని బిజీ అని వస్తుంది. లైన్ కలవదు కొన్నిసార్లు మీరు ఫోన్ చేసిన వ్యక్తి ఏ ఫోన్ స్వీకరించుట లేదు కాసేపాగి ప్రయత్నించండని వస్తుంది. ఆ నెంబరు వినియోగదారుల సహనానికి పరీక్ష. ఎవరిని అడగాలో తెలీదు. వార్డు, గ్రామ సచివాలయాలలో, గ్యాస్ డీలర్లను అడిగితే తమకి తెలియదు అంటారు. పౌర సరఫరాల శాఖను అడిగితే ఎప్పుడు వస్తాయో చెప్పరు. విసిగిస్తున్నారని కసురుకుంటారు. అలాగే వాట్సప్‌కి సమస్య చెబుదామంటే సాధ్యం కాదు. నమోదు కాదు ఆశల పల్లకిలో ఊరేగినట్లే ఉంటుంది. కొంచెం ఎక్కువ తక్కువ చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు కానీ అమలు తీరు అధికారులు కచ్చితంగా పరిశీలించాలి లేకపోతే ప్రజలకి అవిచేస్తాం, ఇవి చేస్తాం అని చెప్పి తీరని ఆశలు కల్పించినట్లు అవుతుంది. దాని ప్రభావం ఎన్నికలలో కచ్చితంగా కనిపిస్తుంది. అలాగే మీసేవ కేంద్రాలు అనేక సేవలు అందిస్తున్నాయి. అయితే తప్పనిసరిగా వీటిద్వారా మాత్రమే వివిధ ప్రభుత్వ సేవలకు దరఖాస్తులు సమర్పించాలని 10 సం॥ క్రితమే నిబంధన విధించారు. ఏదైనా సమస్యవచ్చినా గానిచెప్పరు ఎందుకంటే ప్రయోజనాలు నిలిపి వేస్తారేమోనని భయం ఒకటి ఉంటుంది. ఫిర్యాదుల పరిష్కార వేదికలు పటిష్టంగా ఉండీ, పబ్లిక్ సర్వెంట్లలో బాధ్యత,జవాబుదారి ఏర్పరిస్తే పరిపాలనఅంతా సక్రమంగానే సాగుతుంది.దానికి ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదు. ఎన్నికలలో ఓటర్లు పెద్ద సర్టిఫికెటే ఇస్తారు. •

# ముంబయి ఎన్నికల్లో ఎవరికి వారే!

**పొత్తులపై తెగని చర్చలు, ఎంవిఎలో ఒంటరిపోరుకే మొగ్గు**



**ముంబయి,జులై 1 :** బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ బీఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అధికార కూటమి మహా వికాస్ అఘాడీ ఎంవీఏలో విభేదాలు బయటపడ్డాయి. బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని, మిత్రపక్షాలైన శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గంతో పొత్తు వద్దని మహారాష్ట్ర కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు. ఈ మేరకు తమ అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానం ముందు ఉంచారు. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్ అధిష్ఠానం మహారాష్ట్ర నేతలతో ఓ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేశ్ చెన్నితాల, రాజ్యసభ సభ్యుడు ముకుల్ వాస్నిక్, మాజీ పీసీసీ అధ్యక్షుడు నానా పటోలే వంటి ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు బీఎంసీ ఎన్నికల వ్యూహంపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంవీఏ కూటమిగా బరిలోకి దిగితే ముంబై నగరంలో కాంగ్రెస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అధిష్ఠానానికి వివరించారు. కూటమి పొత్తుల వల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతోందని నేతలు వివరించారు. ముఖ్యంగా, కాంగ్రెస్‌కు అండగా ఉండే మైనారిటీ ఓట్లు క్రమంగా ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన వైపు మళ్లుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో, హిందుత్వ భావజాలం ఉన్న ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతివ్వడం లేదని, దీంతో పార్టీ రెండు వైపులా నష్టపోతోందని వారు పేర్కొన్నారు. అత్యంత సంపన్నమైన బీఎంసీలో పట్టు కోల్పోతే భవిష్యత్తులో పార్టీ కోలుకోవడం కష్టమని వారు అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ఫలితాలు కూడా కాంగ్రెస్ నేతల ఆందోళనకు బలం చేకూరుస్తున్నాయి. 2017 బీఎంసీ ఎన్నికల్లో మొత్తం 227 స్థానాలకు గాను కాంగ్రెస్ కేవలం 31 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అంతకుముందు 2012లో 56, 2007లో 75 స్థానాలు దక్కించుకున్న పార్టీ, క్రమంగా తన బలాన్ని కోల్పోతూ వస్తోంది. అంతేకాకుండా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవీఏ కూటమి ఘోరంగా విఫలమైంది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఎంవీఏ కేవలం 46 సీట్లకే పరిమితం కాగా, అందులో కాంగ్రెస్ గెలిచింది కేవలం 16 స్థానాలే. కాంగ్రెస్ అధిష్ఠానం ఈ క్లిష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం రాకపోవచ్చని తెలుస్తోంది. ఎందుకంటే, శివసేన ఉద్ధవ్ వర్గం కూడా బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఒంటరి పోరుకు సిద్ధమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బీఎంసీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో గానీ, వచ్చే ఏడాది ఆరంభంలో గానీ జరగనున్నాయి.



## మరో 'ఎయిరిండియా'కు తృటిలో తప్పిన ప్రమాదం

### టేకాఫ్ అయిన కొద్దిసేపటికే 900 అడుగుల కిందకు విమానం

**న్యూఢిల్లీ,జులై 1 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద విషాదం నుంచి దేశం ఇంకా తేరుకోకముందే ఎయిరిండియాకు చెందిన మరో విమానం పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. ఢిల్లీ నుంచి వియన్నా వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే గాల్లో ఒక్కసారిగా 900 అడుగుల కిందకు రావడంతో ప్రయాణికులు భయంతో వణికిపోయారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 14న ఢిల్లీ నుంచి వియన్నాకు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 777 విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రతికూల వాతావరణం కారణంగా విమానం అకస్మాత్తుగా భూమివైపు దూసుకెళ్లింది. 900 అడుగుల మేర కిందకి దిగడంతో వెంటనే ప్రమాద హెచ్చరిక సిగ్నల్స్ మోగాయి. అప్రమత్తమైన పైలట్లు వెంటనే విమానాన్ని తమ నియంత్రణలోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికి అహ్మదాబాద్ దుర్ఘటన జరిగి రెండు రోజులు మాత్రమే అయింది. ఈ ఘటనతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తీవ్రంగా పరిగణించింది. తక్షణమే విచారణకు ఆదేశించడమే కాకుండా, ఆ విమానాన్ని నడిపిన ఇద్దరు పైలట్లను తాత్కాలికంగా విధుల నుంచి తొలగించింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ గతనెల 17న ఎయిరిండియా భద్రతావిభాగాధిపతికి డీజీసీఏసమన్లు జారీ చేసింది. వరుస ఘటనల నేపథ్యంలో దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో డీజీసీఏ ఇటీవల విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో విమానయాన భద్రతా వ్యవస్థల్లో పలు తీవ్రమైన లోపాలు ఉన్నట్లు గుర్తించింది. ఒక విమానాశ్రయంలో అరిగిపోయిన టైర్లతో ఒక విమానం నిలిచిపోయినట్లు, మరికొన్ని విమానాల్లో ఒకేరకమైన సాంకేతిక సమస్యలు పదేపదే తలెత్తినట్లు డీజీసీఏ తన నివేదికలో పేర్కొంది. ఒక చోట పైలట్లకు శిక్షణ ఇచ్చే సిమ్యులేటర్ సాఫ్ట్‌వేర్ కూడా అప్‌డేట్ చేయలేదని, అది ప్రస్తుత విమానం కాన్ఫిగరేషన్‌తో సరిపోలడంలేదని వెల్లడించింది. పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఈ అంశాలు స్పష్టం చేస్తున్నట్లు డీజీసీఏ అభిప్రాయపడింది.



## కేంద్రంలో అధికారంలోకి రాగానే ఆర్ఎస్ఎస్‌పై నిషేధం!

**బెంగళూరు,జులై 1 :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై నిషేధం విధిస్తామని కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థ దేశంలో విద్వేషాలను ప్రోత్సహిస్తోందని, రాజ్యాంగ పరిధికి లోబడి నడుచుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ 'ఒకవేళ మేము కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే, ఆర్ఎస్ఎస్‌ను కచ్చితంగా నిషేధిస్తాం. గతంలో ఇందిరా గాంధీ కూడా ఆ పని చేయలేదా? వారు కేవలం చట్టాన్ని అనుసరిస్తున్నట్లు పైకి కనిపిస్తారు. కానీ వారి అసలు ఉద్దేశాలు వేరు' అని అన్నారు. శాసనసభ్యుల పని చట్టాలు చేయడమని, తాము రాజ్యాంగానికి అతీతంగా ఎలాంటి చర్యలు తీసుకోమని ఆయన స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్‌కు అందిన రూ. 250 కోట్ల నిధులపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు తప్పనిసరిగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## నా తరపున ఎవ్వరూ మాట్లాడొద్దు

### అంతా హైకమాండ్ చూసుకుంటుంది

### కర్ణాటక డిప్యూటి సిఎం శివకుమార్



**బెంగళూరు, జులై 1:** కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి మార్పు ఖాయమని, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ఆయన వర్గానికి చెందిన నాయకుల ప్రకటనలతో మొదలైన ఈ వివాదం, కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో సద్దుమణిగిందని అనుకుంటున్న తరుణంలోనే మరో రూపంలో బయటపడింది. ఒక సీనియర్ ఎమ్మెల్యే ఫోన్ సంభాషణకు సంబంధించిన వీడియో లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. కొద్ది రోజులుగా కర్ణాటకలో ముఖ్యమంత్రిని మారుస్తారని, రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. ఈ నేపథ్యంలో స్పందించిన డీకే శివకుమార్ ఆ వ్యాఖ్యలను ఖండించారు. నా తరపున ఎవరూ మాట్లాడొద్దు. పార్టీ ప్రయోజనాలే నాకు ముఖ్యం. మనమంతా 2028 ఎన్నికలపై దృష్టి పెట్టాలి. కాంగ్రెస్‌లో వర్గాలు లేవు. మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో పనిచేస్తున్న ఒకే ఒక కాంగ్రెస్ ఉందని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తగా అధిష్ఠానం ఆదేశాలను పాటించడమే తన విధి అని ఆయన పేర్కొన్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే రంగంలోకి దిగింది. పార్టీ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సూర్జేవాలాను హుటాహుటిన కర్ణాటకకు పంపింది. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు ఉండబోదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీ పథకాలను అడ్డుకునేందుకే బీజేపీ ఇలాంటి నిరాధారమైన పుకార్లను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. అధిష్ఠానం, డీకే శివకుమార్ ఇద్దరూ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్న సమయంలోనే సీనియర్ నేత బీఆర్ పాటిల్‌కు సంబంధించిన ఒక వీడియో బయటకు రావడం కలకలం రేపింది. ఆ వీడియోలో ఆయన ఒకరితో ఫోన్‌లో మాట్లాడుతూ సిద్ధరామయ్యకు లాటరీ తగిలింది. ఆయన్ను సోనియా గాంధీకి పరిచయం చేసిందే నేను. ఆయన అదృష్టం బాగుండి ముఖ్యమంత్రి అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను సూర్జేవాలాను కలిసి చెప్పాల్సింది చెప్పాను. ఏం జరుగుతుందో చూద్దాం అనడం స్పష్టంగా వినిపించింది.

## ఆసుపత్రిలో యువతి దారుణ హత్య



**నర్సింగ్‌పూర్(భోపాల్),జులై 1:** వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సిన ఆసుపత్రే ఓ యువతి పాలిట మృత్యుశాలగా మారింది. మధ్యప్రదేశ్‌లోని నర్సింగ్‌పూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పట్టపగలు, అందరూ చూస్తుండగానే ఓ ఉన్మాది 19 ఏళ్ల యువతిని గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు అక్కడే ఉన్నా ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. నర్సింగ్‌పూర్‌కు చెందిన 19 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని ఈ నెల 27న ఆసుపత్రికి వచ్చింది. ప్రసూతి వార్డులో ఉన్న స్నేహితురాలి బంధువును చూసేందుకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి మధ్యాహ్నం 2 గంటల సమయంలో బయలుదేరింది. అయితే, ఆమెను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్న అభిషేక్ కోష్టి అనే యువకుడు అప్పటికే ఆసుపత్రి వద్ద ఆమె కోసం ఎదురుచూస్తున్నాడు. వార్డు నంబర్ 22 బయట ఆమెతో కొద్దిసేపు మాట్లాడిన అభిషేక్, ఒక్కసారిగా యువతిపై దాడికి దిగాడు. నల్ల చొక్కా ధరించిన అభిషేక్, యువతిని చెంపపై కొట్టి కిందపడేశాడు. ఆమె ఛాతీపై కూర్చుని, తనతో తెచ్చుకున్న కత్తితో గొంతు కోసేశాడు. దాదాపు 10 నిమిషాల పాటు ఈ ఘోరం జరుగుతున్నా అక్కడున్న వైద్యులు, నర్సులు, వార్డు బాయ్‌లు, ఇతర ప్రజలు నిలువరించే ప్రయత్నం చేయకుండా నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయారు. తీవ్ర రక్తస్రావంతో విద్యార్థిని అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. దాడి జరిగిన సమయంలో ట్రామా సెంటర్ బయట ఇద్దరు సెక్యూరిటీ గార్డులు విధుల్లో ఉన్నారు. లోపల వైద్య సిబ్బంది కూడా ఉన్నారు. అయినా ఎవరూ స్పందించలేదు. హత్య చేసిన తర్వాత నిందితుడు అభిషేక్ తన గొంతు కోసుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. అనంతరం అక్కడి నుంచి నేరుగా బయటకు వచ్చి, పార్క్ చేసి ఉన్న బైక్‌పై పరారయ్యాడు. ట్రామా వార్డులో చికిత్స పొందుతున్న 11 మంది రోగులలో ఎనిమిది మంది అదే రోజు డిశ్చార్జ్ తీసుకుని వెళ్లిపోగా, మిగిలిన వారు మరుసటి రోజు ఉదయం ఆసుపత్రిని ఖాళీ చేశారు. మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఈ విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. వారు వచ్చేసరికి కూడా సంధ్య మృతదేహం ఘటనా స్థలంలోనే పడి ఉంది. ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఉన్నతాధికారులు కలుగజేసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాత్రి 10:30 గంటలకు ఆందోళన విరమించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## భారత్‌కు విదేశీ జమలు 136 బిలియన్ డాలర్లు

### గత యేడాదికంటే 14% అధికం.

**న్యూఢిల్లీ,జులై 1:** విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కష్టార్జితాన్ని దేశానికి పంపడంలో సరికొత్త రికార్డు సృష్టించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అందిన విదేశీ జమలు ఏకంగా 135.46 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆర్‌బీఐ వెల్లడించింది. విదేశాల నుంచి సొమ్మును స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు రూపొందించిన నివేదిక ప్రకారం, 2024క్యాలెండర్ ఇయర్‌లో భారత్‌కు 129.4 బిలియన్ డాలర్ల జమలు వచ్చాయి. ఈ జాబితాలో 68 బిలియన్ డాలర్లతో మెక్సికో రెండో స్థానంలో, 48 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ఫిలిప్పీన్స్ 40 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్ 33 బిలియన్ డాలర్లు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. 2023లో కేవలం 1.2శాతంగా ఉన్న రెమిటెన్సల వృద్ధి రేటు 2024లో ఏకంగా 5.8 శాతానికి పెరగడం గమనార్హం.

## తొక్కిసలాటకు తప్పంతా ఆర్సీబిదే

**ఐపిఎస్ అధికారి సస్పెన్షన్ రద్దు చేసిన క్యాట్**




**బెంగళూరు,జులై 1:** బెంగళూరులో ఇటీవల చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీదే ప్రధాన తప్పిదమని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) తేల్చి చెప్పింది. ఆర్సీబీ అనాలోచితంగా వ్యవహరించడం వల్లే లక్షలాది మంది అభిమానులు ఒక్కచోట చేరి గందరగోళం నెలకొందని అభిప్రాయపడింది. ఈ ఘటనకు సంబంధించి సస్పెన్షన్‌కు గురైన ఒక సీనియర్ ఐపీఎస్ అధికారికి ఉపశమనం కలిగిస్తూ ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేసింది. ఇటీవల బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటన తర్వాత ఐపీఎస్ అధికారి వికాస్ కుమార్‌ను సస్పెండ్ చేశారు. తన సస్పెన్షన్‌ను సవాలు చేస్తూ ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన క్యాట్ బెంగళూరు బెంచ్, ఆర్సీబీ వైఖరిని తప్పుబట్టింది. దాదాపు 3 నుంచి 5 లక్షల మంది ప్రజలు గుమిగూడటానికి ఆర్సీబీనే కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పోలీసుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోకుండా, అకస్మాత్తుగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో ఈ గందరగోళం తలెత్తిందని క్యాట్ తన తీర్పులో పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో అంత పెద్ద జనసందోహాన్ని నియంత్రించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసుల నుంచి ఆశించడం సరికాదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీసులు కూడా మనుషులే, దేవుళ్లు కారు. వారి దగ్గర ఎలాంటి మంత్రదండాలు ఉండవని వ్యాఖ్యానించింది. భారీ సంఖ్యలో జనం వస్తున్నప్పుడు, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని కానీ ఈ ఘటనలో పోలీసులకు ఆ సమయం ఇవ్వలేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోందని ట్రిబ్యునల్‌పేర్కొంది. ఈ కారణాలను వివరిస్తూ, ఐపీఎస్ అధికారి వికాస్‌కుమార్ సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ట్రంప్, మస్క్ మధ్య ముదురుతున్న వివాదం

### ఆ రాయితీలే లేకుంటే మస్క్ దుకాణం మూసుకోవలసిందే: ట్రంప్




**వాషింగ్టన్, జులై 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య వివాదం ముదురుతోంది. టెస్లా అధినేత హెచ్చరికలకు శ్వేతసౌధం నుంచి తీవ్రస్థాయిలో ప్రతిస్పందన వచ్చింది. ట్రంప్ మాట్లాడుతూ 'మానవ చరిత్రలో ఎవరూ పొందనంతగా రాయితీలను ఎలాన్ మస్క్ తీసుకొంటున్నారు' అని ఆరోపించారు. ఒకవేళ అవి లేకపోతే అతడు దుకాణం మూసేసుకుని వెళ్లాల్సిందేనని చెప్పారు. తాజాగా ఆయన మస్క్ ఆరోపణలపై స్పందిస్తూ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'కొన్నాళ్ల క్రితం వరకు అధ్యక్షుడిగా నాకు అతడు బలమైన మద్దతు ఇచ్చారు. అప్పటికే నేను విద్యుత్ వాహనాలను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్న విషయం ఎలాన్‌కు బాగా తెలుసు. ఎలక్ట్రిక్ కార్లు మంచివే. కానీ, ప్రతి ఒక్కరూ వాటినే కొనాలని బలవంతం చేయలేం. ఇప్పటివరకు మానవ చరిత్రలో ఎవరూ పొందనంత సబ్సిడీని ఎలాన్ అందుకొన్నారు. ఆ రాయితీలే లేకపోతే ఆయన దుకాణం సర్దుకొని దక్షిణాఫ్రికాలోని ఇంటికి పోవాల్సి వచ్చేదేమో. ఇకపై రాకెట్, ఉపగ్రహ ప్రయోగాలు.. ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తులు ఉండవు. మన దేశం మరింత సొమ్మును ఆదా చేసుకొంటుంది. ఈ అంశాన్ని డోజ్ పరిశీలించాలి. చాలా పెద్ద మొత్తం ఆదా అవుతుంది' అని ట్రూత్‌లో పేర్కొన్నారు.

అమెరికా చట్ట సభల్లో 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'ను ఆమోదిస్తే.. తానే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని మస్క్ ప్రకటించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ మొదటి నుంచి వ్యతిరేకంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది అమెరికా అప్పును ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యతిరేకత నేపథ్యంలో అధ్యక్షుడికి, టెస్లా అధినేతకు మధ్య విభేదాలు కూడా తలెత్తాయి. ఇటీవల ఈ బిల్లుకు సెనెట్‌లో ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లుపై విరుచుకుపడుతూ మస్క్ ఎక్స్ వేదికగా వరుస పోస్టులు పెట్టారు. తాజాగా ట్రంప్ సోషల్ మీడియా పోస్టుకు ఎలాన్ మస్క్ కూడా దూకుడుగానే స్పందించారు. 'ఇప్పుడే ఆ రాయితీలను కత్తిరించండి' అని ట్రంప్‌నకు సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు.

## భారీ వర్షాలకు మిల్లులో కరిగిపోయిన చక్కెర

### రూ.60 కోట్లకుపైగా నష్టమని యాజమాన్యం అంచనా

**చండీగఢ్,జులై 1:** దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. హర్యానాలో కుండపోత వర్షాలకు ఆసియాలోనే అతిపెద్ద చక్కెర కర్మాగారంగా పేరుగాంచిన సరస్వతి షుగర్ మిల్లులో భారీ నష్టం వాటిల్లింది. వరద నీరు గిడ్డంగిలోకి చేరడంతో సుమారు రూ.60 కోట్ల విలువైన పంచదార నీటిపాలైంది. యమునానగర్‌లోని ఈ మిల్లులో రాత్రికి రాత్రే ఈ ఘటన చోటుచేసుకుంది. మిల్లు పక్కనే ఉన్న కాల్వ పొంగిపొర్లడంతో వరద నీరు ఒక్కసారిగా ప్రాంగణంలోకి చేరిందని సరస్వతి షుగర్ మిల్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా తెలిపారు. గిడ్డంగిలో నిల్వ ఉంచిన 2.20 లక్షల క్వింటాళ్ల పంచదారలో అత్యధిక భాగం తడిసిపోయిందని ఆయన వెల్లడించారు. సుమారు 50నుంచి 60 కోట్ల రూపాయల నష్టం వాటిల్లి ఉండవచ్చని అంచనా వేస్తున్నా మని ఆయన వివరించారు. అయితే ఈ నష్టం వల్ల స్థానికమార్కెట్లపై పంచదార సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన స్పష్టం చేశారు.


## ఇక ఒకే యాప్‌లో అన్ని సేవలు

### అమల్లోకి తెచ్చిన 'రైల్ వన్' యాప్




**న్యూఢిల్లీ,జులై 1:** భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్'ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని ప్రవేశపెట్టింది. భారతీయ కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి తెచ్చారు. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స్ ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకో వాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్ఆన్‌మొబైల్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు. ఎంపిన్, బయోమెట్రిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌గా నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి. భారతీయ రైల్వే టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్లు బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది.

## పోర్చుగల్ బీచ్‌లో క్లౌడ్ వండర్!



**లిస్బన్,జులై 1:** పోర్చుగల్‌లోని ఓ బీచ్‌లో ఆకాశంలో అద్భుతమైన, అదే సమయంలో భయం కలిగించే దృశ్యం కనిపించింది. సముద్రంలో వచ్చే భారీ కెరటంలా ఓ పెద్ద మేఘం తీరం వైపు దూసుకురావడంతో అక్కడున్న పర్యాటకులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. ఈ అరుదైన వాతావరణ దృగ్విషయాన్ని 'రోల్ క్లౌడ్' అంటారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోమవారం పోర్చుగల్‌లోని పోవోవా డో వర్జిమ్ బీచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆకాశంలో పైపు ఆకారంలో ఉన్న ఓ భారీ మేఘం వేగంగా తీరం వైపు కదులుతూ వచ్చింది. అది సమీపిస్తున్న కొద్దీ బలమైన గాలులు వీయడంతో, బీచ్‌లోని గొడుగులు, ఇతర వస్తువులు ఎగిరిపోయాయి. ఊహించని ఈ పరిణామానికి పర్యాటకులు ఆందోళనకు గురయ్యారు. మరికొందరు భయంతో పరుగులు తీశారు. వాతావరణ నిపుణుల ప్రకారం ఇది 'రోల్ క్లౌడ్' అనే చాలా అరుదైన మేఘం. వేడి, చల్లని గాలులు ఒకదానికొకటి కలిసినప్పుడు ఇలాంటివి ఏర్పడతాయి. ఇవి చూడటానికి సునామీ అలల్లా కనిపించినా, వీటికి సునామీలకు ఎలాంటి సంబంధం లేదని నిపుణులు స్పష్టం చేశారు. ఇవి భూమికి సమాంతరంగా కదులుతూ, దొర్లుతున్నట్లు కనిపిస్తాయి. ప్రస్తుతం పోర్చుగల్ తీవ్రమైన వడగాల్పులతో అల్లాడుతోంది. దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరగడంతో వాతావరణంలో అస్థిరత నెలకొంది. దీని కారణంగానే సోమవారం ఇలాంటి వింత మేఘాలు ఏర్పడినట్లు యూరోన్యూస్ కథనం పేర్కొంది. మరో వైపు పెరుగుతున్న ఎండల కారణంగా అటవీ ప్రాంతాల్లో కార్చిచ్చు ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

## కంబోడియా నేతతో ఫోన్‌కాల్..థాయ్‌లాండ్ పిఎం సస్పెన్షన్



**బ్యాంకాక్, జూలై 1:** థాయ్‌లాండ్ యువ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ పొరుగు దేశం నేతకు చేసిన ఓ ఫోన్‌కాల్ లీక్ అవడం ఆమె ప్రధానమంత్రి పదవికి ఎసరుపెట్టింది. ప్రధాని.. కంబోడియా నేతతో దేశానికి సంబంధించిన విషయాలు చర్చించి, మంత్రివర్గ నీతిని ఉల్లంఘించారని అక్కడి కన్జర్వేటివ్ సెనేటర్ల బృందం ఆరోపించింది. దేశంలోని రాజ్యాంగ నిబంధనలను పేటోంగ్టార్న్ ఉల్లంఘించారని పేర్కొంటూ ఇటీవల ఆమెపై కేసు దాఖలు చేసింది. దానిపై విచారణ జరిపిన ఆ దేశ న్యాయస్థానం ప్రధానిపై సస్పెన్షన్ వేటు వేసింది. తుది తీర్పు వెలువడే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఆ తీర్పు ఆమెకు వ్యతిరేకంగా ఉంటే పేటోంగ్టార్న్ ప్రధాని పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది.

**అసలేమయ్యిందంటే..?:** కంబోడియా మాజీ ప్రధాని హున్‌సేన్ 2023 వరకు అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత పదవి నుంచి దిగిపోగా ఆయన కుమారుడు హున్‌మానెట్ అధికార పగ్గాలు చేపట్టారు. అయితే, పదవిలో లేకపోయినా కంబోడియా రాజకీయాలను ప్రభావితం చేయగల వ్యక్తి హున్‌సేన్. ఇటీవల ఆయనకు థాయ్ ప్రధాని షినవత్రా ఫోన్ చేశారు. అంకుల్ అంటూ ఆయనను సంబోధించిన ఆమె.. తన దేశంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా థాయ్ ఆర్మీ కమాండర్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడని పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్‌కాల్ సంభాషణ లీకైంది.

2-7Pg6exHMNWJQE.qxd:2-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1



# మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలం - 13 మంది విద్యార్థుల సస్పెన్షన్

**మంగళగిరి, జులై 1, ప్రభాతవార్త :** మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) లో ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై హాస్టల్లోని సీనియర్లు..

ర్యాగింగ్ కు పాల్పడగా, వేధింపులు తాళలేక గత నెల 22వ తేదీన సదరు విద్యార్థి హాస్పిటల్లో చికిత్స పొందుతూ బాధిత విద్యార్థి యాజమాన్యానికి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై యాజమాన్యం స్పందించి హాస్టల్లోని బాధిత విద్యార్థి రూమ్ లో ఉంటూ, ర్యాగింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలపై 15 మంది విద్యార్థులను.. యాజమాన్యం కాలేజీ నుండి సస్పెండ్ చేసి తాత్కాలికంగా హాస్టల్ నుండి పంపించి వేశారు. ఎయిమ్స్ మెడికల్ కాలేజీ లోని యాంటీ ర్యాగింగ్ కమిటీ లో ఉన్న ఓ సభ్యుని కుమారుడు కూడా..ర్యాగింగ్ కు పాల్పడి తోటి విద్యార్థిని వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎయిమ్స్ మెడికల్ కాలేజ్ హాస్టల్లో జరిగిన ర్యాగింగ్ ఘటనపై ఎయిమ్స్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై చర్యలు తీసుకునే విషయంపై యాంటీ ర్యాగింగ్ కమిటీ , పోలీసు వారు పూర్తిగా విచారించి తుది నివేదికను మంగళవారం ఏం యాజమాన్యానికి నివేదించగా

ఇందులో 13 మంది విద్యార్థులను దోషులుగా తేల్చి వారిని సస్పెండ్ చేసినట్లు యాజమాన్యం వివరణ ద్వారా తెలిపింది.

మరో ఇద్దరు విద్యార్థులు వారికి ఎటువంటి సంబంధం లేదని నిర్ధారణ అయినట్లు ఎయిమ్స్ యాజమాన్యం తెలియజేసింది.

# అత్యాచార నిందితులకు కఠిన శిక్షలు

## - వేపర్ల కేసులో నిందితునికి జీవిత ఖైదు- లక్ష జరిమానా, మరొకరికి కఠిన కారాగారం, 25 వేలు జరిమానా : డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా

**విజయవాడ,జూలై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలపై జరుగుతున్న దాడులు,వారిపై అత్యాచారాలకు పాల్పడే నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు.ఈ కేసుల్లో నిందితులపై నేరారోపణలకు తగిన సాక్ష్యాధారాలను పోలీసు నూతన సాంకేతిక విజ్ఞానాన్ని వినియయోగిస్తున్నామని తెలిపారు.డీజీపీ కార్యాలయం నుంచి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో క్రైమ్ ఎగ్నేస్ట్ విమెన్ కేసుల్లో దాదాపు అన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయని తెలిపారను.మహిళపై అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు వేపర్లలో 33 ఏళ్ల మహిళపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు తిప్పాబత్తిన క్రిష్ణయ్య అలియాస్ ఒబులయ్య (54)కి జీవిత ఖైదుతోపాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ కడపలోని అదనపు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. 2022 జనవరి 11న మైలవరం మండలం, వేపర్ల గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు ఇంట్లోకి నిందితుడు బలవంతంగా చొరబడి ఆమెపై అత్యాచారం చేశాడు. బాధితురాలు అదే రోజున సాయంత్రం మైలవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. బాధితురాలు మహిళా మేజిస్ట్రేట్ ఎదుట (164 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం) ఇచ్చిన వాంగ్మూలం, స్థానికుల నుండి సేకరించిన వాంగ్మూలాలు, నిందితుడి సామర్థ్య పరీక్ష మరియు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికల ఆధారంగా పూర్తి సాక్ష్యాలు సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితుడికి జీవిత ఖైదు శిక్షతోపాటు ఐపీసీ సెక్షన్ 376 కింద రూ.1,00,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో 3.6 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించాల్సిందిగా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. సెక్షన్ 448 కింద ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మూడునెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సిందిగా న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది.



అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాస్మిన్ బాదితురాలి పక్షాన వాదనలు వినిపించి నేరస్తునికి శిక్ష పడే విధంగా కృషి చేసారు. కర్నూలు జిల్లాలో పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేలు జరిమాన పడింది.మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో శిక్ష ఖరారు... కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువడిందని తెలిపారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతంగా వినియోగించి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు.ఈ కేసులో నిందితుడు షేక్ చాంద్ బాషా (21) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు . నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 64 / 2021 పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు గారు నిందితుడు షేక్ చాంద్ భాషా కఠిన కారాగార శిక్ష, రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు.

# దుర్గమ్మకు వైభవంగా ఆషాఢం సారె సమర్పణ



మాధవ్ దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



అమ్మకు ఆషాడం సారె అందించిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, జూలై 1, ప్రభాతవార్త** దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు మంగళవారం ఆషాడం సారెను సమరి ్పంచారు. వారికి దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు.

- వైభవంగా శ్రీ సుబ్రహ ్మణ్య కళ్యాణం:

దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసి వున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా మంగళవారం నిర్వహించారు. ప్రత్యేక ఆసనంలో శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణ క్రతువు నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్ పాల్గొన్నారు.

- గుప్త నవరాత్రులకు ప్రత్యేక పూజలు:

దుర్గమ్మవారి ఆలయంలో గుప్త నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం యాగశాలలో పంచ వారాహీ మంత్రములతో శ్రీ అమ్మవారి జప, తర్పణ, హోమాలు నిర్వహించారు. ఈనెల 4న శుక్రవారం పూర్ణాహుతి నిర్వహిస్తామని ఇఒ తెలిపారు.

- దుర్గమ్మ సేవలో బిజెపి రాష్ట్ర నూతనాధ్యక్షుడు:

దుర్గమ్మవారిని మంగళవారం రాష్ట్ర నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం , శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

- ఆక్రమణలు తొలగించిన ప్రదేశం పరిశీలించిన సిపి:

దుర్గమ్మవారి ఆలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను తొలగించిన ప్రదేశాలను మంగళవారం విజయవాడ సిపి రాజశేఖరబాబు ఇఒ వికె శీనా నాయక్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం సిపి దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. సిపికి ఇఒ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు.

# పారిశుద్ధ్యంలో కుప్పం మున్సిపాలిటీ భేష్ !

## - రాష్ట్ర స్థాయి టాప్ టెన్‌లో చోటు .. ప్రభుత్వ ఐవిఆర్ఎస్ సర్వేలో ప్రజల సంతృప్తి ! 'శ్రమ'కు తగిన ఫలితం : మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు !

**కుప్పం, జూలై 1 ప్రభాతవార్త** కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో పారిశుద్ధ్యం విషయంగా ఉత్తమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య విషయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐవిఆర్ఎస్ సర్వేలో పెద్ద పెద్ద మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను తోసిరాజని కుప్పం మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో ప్రకటించిన టాప్ 15లో మూడు స్థానాలు దక్కించుకుని రికార్డు సృష్టించింది. కుప్పం మున్సిపాలిటీలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులపై ప్రజలు 92శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయడం విశేష ం. సిఎం చంద్రబాబునాయుడు కుప్పం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా చేస్తామని ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కుప్పం మున్సిపాలిటీ కమీషనర్ శ్రీనివాసరావు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యంపైప్రత్యేక దృష్టి సారించారు. కుప్పం పట్టణంలో ఉదయం, రాత్రి రెండు పూటల పారిశుద్ధ్య కార్మికులతో పట్టణాన్ని శుభ్రం చేయిస్తున్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛకుప్పంకు శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎవరూ రోడ్లపై చెదారాలు



పడేయకుండా చర్యలు చేపట్టారు. నిత్యం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 25వార్డుల్లో ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. ఇటీవలే డంపింగ్‌యార్డులో పోగైన 20వేల టన్నుల చెత్త చెదారాలను తమిళనాడు ఈరోడ్‌కు చెందిన సంస్థ ద్వారా వేరు చేయించి డంపింగ్ యార్డ్‌ను శుభ్రం చేయిస్తున్నారు. త్వరలోనే అక్కడ అవెన్యూ ప్లాంటేషన్ పనులు చేపట్టనున్నారు. కాగా ఈ సర్వేలో పలమనేరు మున్సిపాలిటీ పద్నాలుగో స్థానం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్ కుప్పంగా మార్చడమే తమ లక్ష్యమని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ మేస్త్రీలు, కార్యదర్శుల సహకారంతో తాము ఈ గుర్తింపు పొందామన్నారు. కుప్పం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా పనిచేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.



# ఎన్నికల హామీలు పక్కాగా నెరవేరుస్తున్నాం

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సుప్రయాణం

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విపక్షాలు రాద్ధాంతం: మంత్రి అచ్చెన్నాయుడు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జులై 1,ప్రభాతవార్త ;** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండల ఉమిలాడ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయాన్నే మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారి అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. పింఛన్లు, తల్లికి వందనం,, మత్స్యకార భరోసా,దీపం పథకం, అన్నా క్యాంటిన్, మెగా డీఎస్సీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మరో ముఖ్య మైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. గత ఐదేళ్లలో మత్స్యకారుల అభ్యున్నతిని విస్మరించారని, వారికి పరికరాలు ఇవ్వలేదని, చేపల వేట నిషేధం సమయంలో భృతి కింద రూ.10 వేలు తప్ప మరేమి ఇవ్వలేదని విమర్శించారు. వైకాపా నేత జగన్ రెడ్డికి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్ప ఇంకేం పని లేదని అచ్చెన్న ఆక్షేపించారు. వైసీపీ నేతలు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న జగన్ భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారికి కూడా శంకుస్థాపన చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.

పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత కార్యకర్త కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన వారిని పరామర్శించడం రాజకీయ నాయకుడి లక్షణమా అని ప్రశ్నించారు.

# జులై నుంచి సెప్టెంబర్ 2025 వరకు విద్యుత్ సరఫరా పై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



**విజయవాడ, జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** జులై నుండి సెప్టెంబర్ 2025 వరకు విద్యుత్ సరఫరా కు సంబంధించి సీలేరు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంతో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విద్యుత్ సంస్థల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏ పీ జెన్కో ఎం డీ కె వీ ఎన్ చక్రధర్ బాబు, జెఎండీ ఏపీట్రాన్స్కో కీర్తి చేకూరి , ఏపీట్రాన్స్కో , జెన్కో డైరెక్టర్లతో విద్యుత్ సరఫరా పై సిఎస్ క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జులై నుంచి సెప్టెంబర్ వరకు కోల్ స్టాక్ పొజిషన్ , ఓవర్ హౌల్ , థర్మల్ ప్లాంట్ల స్థితిగతుల గురించి ఆయన సమీక్షించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సోలార్ విద్యుత్ తగ్గుతున్న దృష్ట్యా , సీలేరు , థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచేదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జులై లో యావరేజ్ విద్యుత్ డిమాండ్ 216 మిలియన్ యూనిట్లు , ఆగష్టులో 231 ఎంయు , సెప్టెంబర్లో 232 ఎంయు ఉండవచ్చని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. రాబోయే వర్షా కాలంలో వచ్చే ఇన్ ఫ్లోస్ ను ఉపయోగించుకుని విద్యుత్ ఉత్పత్తి మరింత పెంచుకోవాలని, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని,అందుకోసం విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కోల్ స్టాక్ ఎప్పటికపుడు సమీక్షించుకోవాలని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఓవర్ హౌలింగ్ ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండదని సిఎస్ తెలిపారు.నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది అందరూ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

**వరికుంటపాడు (నెల్లూరు), జులై 2, ప్రభాతవార్త :** విద్యాబుద్దులు నేర్పి సమాజంలో విద్యార్దులను ఉన్నత స్థితిలో నిలబెట్టాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్దులపట్ల అసభ్యకరంగ ప్రవర్తిండంపై ఆగ్రహించిన తల్లిదండ్రులుఆకీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ది చేసిన సంఘటన మండలంలోని తూర్పుబోయమడుగుల ప్రాధమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది.తల్లిదండ్రల వివరాలమేరకు గ్రామంలోని యుపి పాఠశాలలోస్కూల్ అసిస్టెంటు విదులు నిర్వహిస్తున్నాడు.ఈక్రమంలో అదేపాఠశాలకు చెందిన ఏడవతరగతి విద్యార్దులపట్ల ఆయన ఆసభ్యకరంగ ప్రవర్తించడంపై గత విద్యాసంవత్సరంలో తల్లి,దండ్రులు నిలదీశారని, వేశవిసెలవుల్లో సైతం ఓ గిరిజన బాలికపట్ల అసభ్యకరంగ ప్రవర్తించాడని ఆరోపణల నేపద్యంలో ఆయన పాఠశాల ప్రారంభమైనప్పటినుంచి మెడికల్‌లీవ్ తీసుకొని పాఠశాలకు రాకుండ ఉండగ ఆసెలవు పూర్తయింది.మంగళవారం విదులకు రాగ తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులుసైతం ఆయనను ఇదేంపద్దతని ప్రశ్నించారు.దీనికి ఆయన నిర్లక్ష్యపు సామాదానంతోపాటు వాదనకు దిగాడని దీంతో మహిళలు కోపోద్రీకులై ఉపాద్యాయుడు వెంగయ్యకు దేహశుద్ధిచేసి కట్టివేసేందుకు ప్రయత్నించగ ఆకీచక టీచర్ గోడదూకి పారిపోయాడని ఆగ్రహించిన తల్లిదండ్రులు ఉపాద్యాయుడి కారును ద్వంసం చేశారు.ఈఉపాద్యాయుడి తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.కాగ ఉపాద్యాయుడు వెంగయ్య ఎక్కడ పనిచేసిన అక్కడ వివాదాస్పదుడిగ పేరు పొందివుండడం కొసమెరుపుగా చెపుతున్నారు. ఇటువంటి చరిత్ర కలిగిన ఆయన ఈపాఠశాలలో పనిచేస్తుడడంతో ఆతనితోపాటు పనిచేసే ఎక్కువమంది ఉపాద్యాయులు బదిలీఆయిన క్రమంలో వారిస్థానంలో వేరే ఉపాద్యాయులు ఇక్కడికి రాకడానికి జంకుతున్నారన్న ప్రచారంవుంది.ఈప్రభుద్దుడుపాఠశాలలో పనిచేస్తున్నాడని కారణంతోనే ఎవ్వరు ఇక్కడికి రాలేదన్న విమర్శలు వినవస్తున్నాయి.కావున ఉన్నతాదికారులు స్పందించి ఆకీచక ఉపాద్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లి,దండ్రులతోపాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# దుష్ప్రచారాలు చేయకండి.. మంచి చేసే వారికి సహకరించేటట్లు ఉండండి :హోం మంత్రి అనిత .. హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** వ్యవస్థలో ఉన్న లోపాలను సరి చేస్తూ ప్రభుత్వాన్ని నమ్ముకున్న ప్రజలకు సక్రమమైన రీతిలో పరిపాలన అందించాలని లక్ష్యం తో ముందడుగులు వేస్తున్న ప్రభుత్వ పనితీరుపై దుష్ప్రచారాలు మానుకోవాలని, చేసేది మంచి పని అనుకుంటే సహకరించాలని, ఈ సమాజాన్ని ముందుకు నడిపించడానికి అవకాశం ఉంటుంది తప్ప కంటికి కనిపించని అవాస్తవాలను చూపించి ప్రజలను తప్పు త్రోవ పట్టించాలని చూడడం సరైన పద్ధతి కాదని, ఇప్పటి కైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అధినేత మానుకోవాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు .మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో 2047 విజన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల అనుసరించి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగిందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవస్థలో మార్పు తీసుకురావాలని ఉద్దేశంతో ముందడుగులు వేస్తే అడుగులను భరించలేక ప్రజలను మభ్య పెట్టాలని చూడడం దారుణమని, అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదని అన్నారు. పాయకరావుపేట సోషల్ వెల్ఫేర్ బాలికల ఇంటర్మీడియట్ హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని, అక్కడ పిల్లలతో మాట్లాడడం జరిగిందని, వారు అనేకమైన సమస్యలు దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న సమయానికి సన్నబియ్యం తో మంచి మెనూతో భోజనం పెట్టమని ఆదేశాలు ఇచ్చామని, ఆదేశాలను అనుసరించని వార్డును నిరక్ష్య ధోరణ వలన సన్నబియ్యం వాడకపోవడం, నాణ్యమైన భోజనం పెట్టకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం, బాలికల హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేకపోవడం గుర్తించడం జరిగిందని చెప్పారు. ఏ ఆశయంతో తోనైతే బీసీ, ఎస్సీ హాస్టల్లో నాణ్యమైన రీతిలో విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆలోచనతో ఉన్నాము ఆలోచనకు అనుగుణంగా జరగకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసినప్పుడు ఆ భోజనంలో తల వెంట్రుక కనిపిస్తే దానిని భోజనంలో బొద్దింక కనిపించిందని వైయస్సార్ సోషల్ మీడియా దుష్ప్రచారం చేయడం దారుణమని, ఇటువంటి ఆలోచన వారికి ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. బాధ్యత ప్రకారం హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని, అది కూడా పాయకరావుపేట నియోజకవర్గంలోని చేశానని చెబుతూ జరిగిన లోపాలని కలెక్టర్ కు





తెలియజేయడం జరిగిందని ,స్పందించిన కలెక్టర్ వార్డెన్ ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని మంత్రి చెప్పారు. ఐదు సంవత్సరాలు కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ, బీసీ హాస్టల్ ను మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ, ఏ ఒక్కరు సందర్శించిన సందర్భాలు లేవని, అటువంటిది ఈనాడు ప్రభుత్వం వ్యవస్థలో మార్పు తీసుకురావడం కోసం ముందడుగులు వేస్తుంటే ఎక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో సోషల్ మీడియాలో, ట్విట్టర్లో, తప్పుడుగా గా ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ప్రచారాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రభుత్వం చట్టాలను కఠిన తరం చేస్తున్నామని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి భోజనం పెట్టడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇష్టం లేదేమో అందుకే ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని అనిత అన్నారు.

# రైల్వేలో భద్రతకే తొలి ప్రాధాన్యత

## - సమీక్ష సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిఎం సందీప్ మాథూర్

**గుంతకల్లు రైల్వే, జూలై 1,ప్రభాతవార్త** రైల్వే రవాణా వ్యవస్థలో రైళ్ల నిర్వహణలో రైలు భద్రతకే తొలి ప్రాధాన్యం ఉంటుందని దక్షిణ మద్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ అదనపు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన జోనల్ ప్రధాన అధికారులతో పాటు జోన్ పరిధిలోని గుంతకల్లు,గుంటూరు,విజయవాడ,హైదరాబాద్ ,సికింద్రాబాద్,నాందేడ్ డివిజన్లకు చెందిన డిఆర్ఎంలతో, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోన్, డివిజన్ల పనితీరును సమీక్షించారు. అదనపు జీఎంగా నీరజ్ అగర్వాల్,డిజిఎంలు మల్లాది శ్రీనివాస్,కోట్ల ఉదయ్‌నాథ్, రైల్వే వివిధ శాఖలకు చెందిన ప్రధానాధికారులు,ఇతర సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైల్వే నిర్వహణలో భద్రతకే ఎప్పుడూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వక్కాణించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకోవలసిన జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. ప్రయాణికుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పర్యవేక్షించాలని, రైల్వే నిర్వహణలో సమయపాలనను నిర్ధారించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులతో సహా జోన్‌అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరిగే సమయంలో పనినాణ్యతను, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు.

# తిరుమల అన్నమయ్యభవనం వద్ద చిరుతసంచారం

**తిరుమల,జూలై 1 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుతపులి సంచారం ఏకంగా తిరుమలలో భక్తుల రద్దీగా ఉంటే అన్నమయ్యభవనం వద్ద ఇనుపకంచే దాటుకుని గోడపై రావడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. మంగళవారం రాత్రి అన్నమయ్య భవనం సమీపంలోనే అటీవప్రాంతం ఉంది. అక్కడ నుండి చిరుతపులి ఏకంగా రక్షణగా వేసిన ఇనుపకంచెను దాటుకుని భవనం వద్దకు వచ్చేసింది. సిసిటివి పుటేజీల్లో గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అక్కడకు అటవీశాఖ సిబ్బందిని పంపారు. భారీ శబ్దాలతో,హైమాస్‌లైట్ల వెలుగుతో చిరుతను అడవిలోకి తరిమేశారు. జనసంచారం ఉన్న చోటుకే చిరుతపులి రాత్రివేళ రావడంతో భక్తులు భయంతో వణికిపోత్నున్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు వినతి

**విజయవాడ, జూలై 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామ వార్డు సచివాలయ రేషనలైజ్ విషయంలో జరుగుతున్న పరిణామాలు మంత్రికి వివరించి వాటిపై విఆర్‌ఓల స్ట్రెంత్ క్యాడర్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతమున్న గ్రామ రెవెన్యూ అధికారులను యధావిధిగా కొనసాగించాలని కోరారు. అర్హులైన గ్రేడ్ 1 విఆర్‌ఓకు వన్‌టైం సెటిల్మెంట్ కింద వెంటనే సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గ్రేడ్2 విఆర్‌ఓలకు గ్రేడ్ 1 ప్రమోషన్లిచ్చి, జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ ఇవ్వాలన్నారు. వీటిపై ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి ఆయనకు హామీ ఇచ్చారు.




# పదవి విరమణ వయో పరిమితి పెంపొందించాలి

**ఎంవి ప్రణవ్ గోపాల్‌కు వినతి**



# అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



గొలుగొండ, జూలై 1, ప్రభాతవార్త

జూలై 4న అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ప్రభుత్వ పర్వదినంగా ఘనంగా నిర్వహించనున్నారు. అను బంధంగా జరుగనున్న కార్యక్రమాల కోసం అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలోని కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్క్‌లో ఏర్పాట్లను మంగళవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, జయంతి వేడుకల్లో నిర్వహించబోయే అనేక కార్యక్రమాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ "అల్లూరి 128వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా అత్యంత ఘనంగా నిర్వహించనుం దని, ఈ వేడుకలను అల్లూరి అభిమానులు, గ్రామ ప్రజలు, పెద్దలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలసి వేడుకగా నిర్వ హించుకోవాలని, అన్ని ప్రభుత్వ శాఖలు ఇందులో పాల్గొనాలి" అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. విజయనగరం రాజ్యసభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ పార్కు అభివృద్ధికి అడగకుండా పది లక్షల రూపాయలు తన ఎంపి నిధులు కేటాయించినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, అనకాపల్లి 8వ పేజీలో

## దుష్ప్రచారాలు చేయకండి.. మంచి చేసేవారికి

# సహకరించేటట్లు ఉండండి

నక్కపల్లి, జూలై 1, ప్రభాతవార్త



## రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత.. హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్.!

వ్యవస్థలో ఉన్న లోపాలను సరి చేస్తూ ప్రభుత్వాన్ని నమ్ముకున్న ప్రజలకు సక్రమమైన రీతిలో పరిపాలన అందించాలని లక్ష్యంతో ముందడుగులు వేస్తున్న ప్రభుత్వ పనితీరుపై దుష్ప్రచారాలు మానుకోవాలని, చేసేది మంచి పని అనుకుంటే సహకరించాలని, ఈ సమాజాన్ని ముందుకు నడిపించడానికి అవకాశం ఉంటుంది తప్ప కంటికి కనిపించని అవాస్తవాలను చూపించి ప్రజలను తప్పు త్రోవ పట్టించాలని చూడ డం సరైన పద్ధతి కాదని, ఇప్పటి కైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అధినేత మాను కోవాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాయకరావు పేట నియోజకవర్గంలో 2047 విజన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల అనుసరించి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లను తనిఖీ చేయడం జరిగిందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవస్థలో మార్పు తీసుకురావాలని ఉద్దేశంతో ముందడుగులు వేస్తే అడుగులను భరించలేక ప్రజలను మభ్య పెట్టాలని చూడడం దారుణమని, అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదని అన్నారు. పాయకరావుపేట సోషల్ వెల్ఫేర్ బాలికల ఇంటర్మీడియట్ హాస్టల్‌ను తనిఖీ చేయడం జరిగిందని, అక్కడ పిల్లలతో మాట్లాడడం జరిగిందని, వారు అనేకమైన సమస్యలు దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న సమయానికి సన్నబియ్యం తో మంచి మెనూతో భోజనం పెట్టమని ఆదేశాలు ఇచ్చామని, ఆదేశాలను అనుసరించని వార్డును నిర్లక్ష్య ధోరణ వలన సన్నబియ్యం వాడకపోవడం, నాణ్యమైన భోజనం పెట్టకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం, బాలికల హాస్టల్‌లో సెక్యూరిటీ కూడా లేకపోవడం గుర్తించడం జరిగిందని చెప్పారు. ఏ ఆశయంతోనైతే 8వ పేజీలో

# జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ ను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో విశాఖ నగర అభివృద్ధి పై, నగర ప్రజలకు కల్పించే మౌలిక వసతులు, అందించే సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై వారు చర్చించుకున్నారు.

# సరుకు రవాణా కోసం మరిన్ని చర్యలు తీసుకుంటా

**రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రా**



విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త

సరుకు రవాణా కార్యకలాపాలు మౌలిక సదుపాయాల సమన్వయాన్ని బలోపేతం చేయడానికి మంగళవారం డివిజనల్ రైల్వే మేనేజర్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. సరకు రవాణాకు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం సమన్వ యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా వాల్టెయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అన్నారు. మౌలిక సదు పాయాలను సమీక్షించడం సరుకు రవాణా లాజిస్టిక్స్, వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరచడానికి మార్గాలను చర్చించడం ఈ పర్యటన లక్ష్యం అని చెప్పారు. డివిజనల్ మేనేజర్ లలిత్ బోహ్రాతో పాటు సీనియర్ అధికారుల బృందం పాల్గొన్నారు. వీరిలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్-2, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ (ఫ్రైట్) సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సౌత్) ఉన్నారు. ప్రతినిధి బృందం వైజాగ్ స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె. బాగ్చితో పాటు ఇతర సీనియర్ ప్లాంట్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. సరకు రవాణాను పెంచడం, 8వ పేజీలో

# పారిశుద్ధ్య నిర్వహణలో కేంద్ర సంస్థలు, జీవీఎంసీ సమన్వయంతో వ్యవహరించాలి

**జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి కేంద్ర సంస్థల ప్రతినిధులతో సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 1, ప్రభాతవార్త

పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదల, ప్రజా ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాల్లో కేంద్ర యాజమాన్య సంస్థలు, జిల్లా యంత్రాంగంతో, జీవీఎంసీతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆయా సంస్థల లోపల, బయట ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, జీవీఎంసీ, కేంద్ర సంస్థల మధ్య సమన్వయం కొరవడకుండా ఉండేందుకు గాను ఇరువైపుల నుంచీ ప్రత్యేక ప్రతినిధులను నియమించుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం, కేంద్ర సంస్థలు వ్యవహరించాల్సి ఉంటుందని నిర్దేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి ఆయన కేంద్ర సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై, ఇతర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ నిర్దేశించారు. కేంద్ర సంస్థలు, తప్పకుండా జీవీఎంసీతో అనుసంధానమై పారిశుద్ధ్య పరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయా సంస్థల సమీపంలో, పరిధిలో ఉన్న డ్రెయిన్ల నుంచి మురుగు నీరు సాఫీగా వెళ్లిపోయేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ డబ్బాలు కాలువలోకి రాకుండా ముందుగానే ఎక్కడికక్కడ మెస్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పోర్ట్, రైల్వే, గెయిల్, ఎన్.హెచ్.ఎ.ఐ., ఐవోసీఎల్, స్టీల్ ప్లాంట్, హెచ్.పి.సి.ఎల్, కోరమాండల్, గంగవరం పోర్టు పరిసరాల్లో ఉత్పన్నమవుతున్న పారిశుద్ధ్య సమస్యలపై ఇరువురూ దృష్టి సారించి శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ నిర్దేశించారు. ఆయా సంస్థల పరిధిలో ఉన్న సమస్యలను, జీవీఎంసీ వైపు నుంచి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న 8వ పేజీలో

# 'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా సతీష్ మేకా

**పదవీ కాలం నాలుగేళ్లు -విశాఖ వాసికి అమెరికాలో అరుదైన గౌరవం**

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 1, ప్రభాతవార్త



అమెరికాలో స్థిరపడిన విశాఖ వాసి సతీష్ మేకాకు ప్రపంచంలోనే అతి పెద్ద దేశం అమెరికాలో గొప్ప గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక 'తానా'కు ఆయన ఫౌండేషన్ ట్రస్టీగా నియమితులయ్యారు. 2025నుంచి 2029వరకు (నాలుగేళ్ల పాటు) ఆయన ఆ పదవిలో ఉంటారు. తానా ఎలక్షన్ కమిటీ, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కలిపి సతీష్ మేకాను ఈ పదవికి ఎంపిక చేశారు. ఇదిలా ఉంటే 2027లో జరగనున్న తానా 50వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించే పాలకవర్గంలోనూ తనను ఈ పదవికి ఎంపిక చేసిన తానా బోర్డు అఫ్ డైరెక్టర్స్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ సతీష్ ఈ సందర్భంగా ఓ ప్రకటనలో 8వ పేజీలో

## విశాఖపట్నం- రాయపూర్ ఎక్స్ప్రెస్ వే

# 6 గంటల ప్రయాణం...

**ఆంధ్రాలో 90 శాతం పూర్తయిన పనులు**




విశాఖపట్నం, జూన్ 1 ప్రభాతవార్త

విశాఖపట్నం నుండి రాయపూర్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ హైవే 464 కిలోమీటర్ల పొడవునా పనులు చేపట్టారు. మూడు రాష్ట్రాల మీదుగా 8వ పేజీలో

# నిఘా ఎక్కడ.. !

**డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నా అదే తంతూ -అసాంఘిక శక్తులకు అడ్డాలుగా రోడ్లు, పార్కులు, స్మశానాలు -ఎక్కడికక్కడ బహిరంగ మద్యపానం -పేట్రేగుతున్న ఆకతాయిలు -విచ్చలవిడిగా గంజాయి వినియోగం..! -ఉదయం 6 గంటల నుండే మద్యం అమ్మకాలు -జూద క్రీడలకు వేదికగా మారుతున్న లాడ్జిలు, హొటళ్లు -పెరుగుతున్న రౌడీల కార్యకలాపాలు -నేరాలు జరగక ముందే కట్టడి చేయాలని ప్రజల విజ్ఞప్తి -పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించాల్సిందే**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రశాంత విశాఖ నగరంలో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి..? దుష్ట శక్తులు స్వైర విహారంతో అశాంతి నెలకొంటుం ది..! రౌడీల కార్యకలాపాలు పెరిగిపోవడంతో పాటుగా అక్రమ సంబంధాలు, ఆర్థిక గొడవలు, అనుమానాలు, కక్షాకార్పణ్యాల కారణంగా అనేక నేరాలు వెలుగు చూస్తున్నాయి. వీటికి తోడు అసాంఘక శక్తులు పేట్రేగిపోతున్నాయి. విశాఖలో విచ్చలవిడిగా బహిరంగ మద్యపానం చేస్తూ తోటి వారికీ ఇబ్బందులు కలిగించే ఆకతాయిలు పెరిగిపోయారు. కిళ్ళీ దుకాణాలను,బెల్ట్ షాపులను అడ్డాలుగా చేసుకొని విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ముఠాల బెడద ఎక్కువై పోయింది..? పార్కులు, రోడ్లు, నిర్మానుష ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని పేకాట ,క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే జూదరులు వికటాట్టహాసం చేస్తున్నారు. చిన్న పిల్లలు సైతం మద్యం, ధూమపానం,జూడ క్రీడల బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకొంటున్నారు. మద్యం దుకాణాలు ,బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహ కులు అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా ఉదయం 6గంటల నుండే మద్యం అమ్మకాలను చేస్తూ నేరాలు, ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారు. కొందరైతే నిత్యం గంజాయి లేదా ఇతర మత్తులో జోగుతూ పగలు, రాత్రి అనే తేడా లేకుండా హల్చల్ చేస్తున్నారు. పోలీసులు ఎప్పటికపుడు అసాంఘక శక్తులపై కొరడా ఝుళిపిస్తున్నప్పటికీ పరిస్థితిలు మారడం లేదా యధావిధిగానీ అసాంఘిక శక్తులు పేట్రిగిపోతూనే ఉన్నాయి. వీటిపై పోలీసులు దృష్టి సారించి నేరాలకు కేంద్రాలుగా మారుతున్న అసాంఘిక శక్తుల అడ్డాలపై కొరడా ఝుళిపించి ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## పోలీస్ నిఘా ఎక్కడ ..?

విశాఖ నగరంలో దాదాపు అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలలో నేరాలు జరిగే ఆస్కారమైన అడ్డాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని కేంద్రాలుగా చేసుకొని రౌడీలు, నేరస్థులు, ఆకతాయిలు, ఈవ్ టీజర్లు, డ్రగిస్టులు పెట్రిగిపోతున్నారని తెలుస్తుంది. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్వతంత్ర నగర్,కరెంట్ ఆఫీస్ రోడ్డు, శివశక్తి నగర్ రోడ్డు, కొమ్మాది డౌన్, ఓజోన్ వ్యాలీ రోడ్డు ,సేవా నగర్,లా కళాశాల నుండి పనోరమా హిల్స్ కు వెళ్లే రోడ్డు అడ్డాగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది. కొందరు బహిరంగ మద్యపానం చేస్తూ హడావిడి చేయడం అక్కడ నిత్యకృత్యమని స్థానికులు అంటున్నారు. కొందరు నేరస్తులు ,ఆకతాయిలు రోడ్లు ,పార్కులలో తప్పతాగుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నా పట్టించుకొనే నాధుడే లేడనీ స్థానికులు వాపోతున్నారు .ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో చినగదిలి ,ముసర్లోవ ,ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్,గాంధీ నగర్ ఏరియా లలో ఈ తరహా అడ్డాలు ఉన్నాయని తెలుస్తుంది . ఇకపోతే టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లిపురం,కొబ్బరితోట ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పందిమెట్ట ,కుమ్మరివీధి ,వార్డ్ బాయ్ లైన్ ,ఏనుగుల వీడి ,దండుబాజార్ ,వెలంపేట ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు సమాచారం . అలాగే టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొబ్బరితోట ,అల్లిపురం,చాకలిపేట ,బొక్కు పార్కు ప్రాంతాలలోనూ త్రీ టౌన్ పరిధిలో ఏయూ గ్రౌండ్స్ ,మానసిక ఆసుపత్రి ఏరియా ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు తెలుస్తుంది . ఇకపోతే ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెహ్రూ బజార్,శంకరమఠం ,రైల్వే న్యూ కోలని ,దొండపర్తి ప్రాంతాలలో నేరస్తులు అడ్డాలుగా రెచ్చిపోతున్నట్టు తెలుస్తుంది . అదే విదంగా ఫిఫ్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బర్మా క్యాంప్ ,ఎన్జీవోస్ కోలనీ ,మాధవధార కొండ ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు సమాచారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెల్లి వీధి ,ఎవిఎన్ కళాశాల డౌన్ ,లక్ష్మీ టాకీస్ ,మూడు చిలకల ఏరియా ,కొత్త రోడ్ ,కోట వీధి ప్రాంతాలలో అడ్డాలు ఉన్నట్టు తెలుస్తుంది. అలాగే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇందిరా నగర్ ,కొత్తపాలెం ,సింహాచలం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,గోపాలపట్నం స్మశాన వాటిక పరిసర ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నట్టు తెలుస్తుంది. ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కరసా స్మశాన వాటిక, ఎన్.ఏ.డిప్లై ఓవర్ బ్రిడ్జ్ క్రింద గంజాయి బ్యాచ్‌తో పాటుగా మందుబాబులు హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది. అలాగే పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిదిలో నరవ వాటర్ డ్యామ్ ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు, గంజాయి బ్యాచ్ హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది. అలాగే గాజువాక పోలీస్ స్టేషన్ పరిదిలో గాజువాక హాయ్ స్కూల్ రోడ్డు అలాగే స్మశాన వాటిక రోడ్డు, కణితి రోడ్డు, వంటిల్లు జంక్షన్,పోర్ట్ ప్రాంగణంలోని కొన్ని రోడ్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నట్టు తెలుస్తుంది. అలాగే దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిదిలో మంగళపాలెం జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీ కూర్మన్న పాలెం నుండి దువ్వాడ రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డులో అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నట్టు తెలుస్తుంది. న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెదగంట్యాడ, గంగవరం, సమతా నగర్ ప్రాంతాలు అడ్డాలుగా చేసుకొని రెచ్చిపోతున్నట్టు సమాచారం. ఇంకా మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జనతా కాలనీ,పారిశ్రామిక ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు,గంజాయి బ్యాచ్ హడావిడి చేస్తుంటారని తెలుస్తుంది. అలాగే భీమిలి, ఆనందపురం, పద్మనాభం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా నేరస్తులు, మందుబాబులు, గంజాయి బ్యాచ్‌లు కొన్ని అడ్డాలు ఏర్పాటు చేసుకొని పెట్రేగిపోతున్నట్టు తెలుస్తుంది.


## డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నా అదే తంతూ ..

అసాంఘిక శక్తుల భారతం పట్టేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు.. అయినప్పటికీ అసాంఘిక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో గుర్తించడం లేదు అలాగే అడ్డుకట్ట వేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెందుర్తి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్ కెమెరాల ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి తరచూ చర్యలు తీసుకుంటున్నారు.. మిగిలిన పోలీస్ స్టేషన్ల పరిధిలో మాత్రం డ్రోన్ కెమెరాల ద్వారా ఆకతాయిలను, మందు బాబులను, జూదరులను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.. ఇప్పటికైనా విశాఖ నగర అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## లైట్‌గా తీసుకోవద్దు ..!

విశాఖలో రౌడీ కార్యకలాపాలతో శాంతిభద్రతలను నాశనం చేసే వారు, నిత్యం బహిరంగ మద్యం, గంజాయి, జూద క్రీడలను నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు, మత్తులో జోగుతూ నేరాలకు ఒడిగడ్డి దర్జాగా సంచరించే వారు గ్రూపులుగా మారి మహిళలను టీజ్ చేసే వారిపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఆ విధంగా పోలీసుల చర్యలు లేకపోవడంతో అసాంఘిక శక్తులు పెట్రిగిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరాలు జరగడానికి ఆస్కారంగా నిలుస్తున్న అడ్డాలపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లైట్‌గా తీసుకొని వదిలేసి తర్వాత జరిగే నేరాలకు బాద్యులు కావొద్దని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తూ పోలీసులను కోరుకొంటున్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన గంటా



విశాఖపట్నం ప్రతినిధి, జులై 1, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం గంభీరంలోనూ, పద్మనాభం మండలం పాండ్రంగిలోనూ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల 1 వ తేదీ నాడు ఇంటి వద్దకే కూటమి ప్రభుత్వం పెన్షన్ అందిస్తుండడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ.. రాష్ట్రంలో 65.31 లక్షల మందికి రూ. 4,408 కోట్ల పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. సంక్షేమానికి నాంది పలికిన ఎన్టీఆర్ బాటలోనే పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తాన్ని పెన్షన్ గా అందించడం లేదని చెప్పారు. అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రేషన్ కార్డుల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను పాండ్రంగిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మనాభం ఎం.పి.డి.ఓ. ఎం. విజయ్ కుమార్, పార్టీ నాయకులు తాట్రాజు అప్పారావు, ఈశ్వరరావు, అప్పల రాము, చందక అప్పలరాజు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురిమిన లీలావతి, రామరాజు, మొకర అప్పలనాయుడు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# పించన్లు పంపిణీ చేసిన స్పీకర్ సతీమణి పద్మావతి

నర్సీపట్నం, జూలై 1, ప్రభాతవార్త



మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్‌గా సేవలందిస్తున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి మంగళవారం ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ప్రతి వీధిలోని ఇంటింటికీ స్వయంగా వెళ్లి తన చేతుల మీదుగా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పేదవారి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. గెలిచిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేద కుటుంబానికి రూ.4,000 పెన్షన్ అందజేస్తున్నాం. ఇది ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనం" అని అన్నారు. ఒకటో తేదీ సెలవు రోజుగా ఉన్నపుడు ముందురోజే పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాత ప్రభుత్వంలో వాలంటీర్ల ఆధారంగా వారం రోజులపాటు సాగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పుడు వాలంటరీ వ్యవస్థ లేకుండానే ఒకే రోజులో 98 శాతం అందించిన తీరు ప్రభుత్వ పరిపాలన సామర్థ్యానికి ప్రతిరూపమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోరప్రోలు శ్రీను, వార్డు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

7వ తరువాయి ..

ఎంపీ సీఎం రమేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. అలాగే కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తన యుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ఆర్డీవో వి.వి. రమణ, ఇన్చార్జ్ టూరిజం జిల్లా అధికారి కే.మనోరమ, ఈవోఆర్డీ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల నాని బాబు, మాజీ జడ్పిటిసి వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలు చేయకండి..

7వ తరువాయి ..

బీసీ, ఎస్సీ హాస్టల్లో నాణ్యమైన రీతిలో విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆలోచనతో ఉన్నాము ఆలోచనకు అనుగుణంగా జరగకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసినప్పుడు ఆ భోజనంలో తల వెంట్రుక కనిపిస్తే దానిని భోజనంలో బొద్దింక కనిపించిందని వైయస్సార్ సోషల్ మీడియా దుష్ప్రచారం చేయడం దారుణమని, ఇటువంటి ఆలోచన వారికి ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. బాధ్యత ప్రకారం హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని, అది కూడా పాయకరావుపేట నియోజకవర్గంలోని చేశానని చెబుతూ జరిగిన లోపాలని కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందని ,స్పందించిన కలెక్టర్ వార్డెన్ ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని మంత్రి చెప్పారు. ఐదు సంవత్సరాలు కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ, బీసీ హాస్టల్ ను మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ, ఏ ఒక్కరు సందర్శించిన సందర్భాలు లేవని, అటువంటిది ఈనాడు ప్రభుత్వం వ్యవస్థలో మార్పు తీసుకురావడం కోసం ముందడుగులు వేస్తుంటే ఎక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో సోషల్ మీడియాలో, ట్విట్టర్లో, తప్పుడుగా గా ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ప్రచారాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రభుత్వం చట్టాలను కఠిన తరం చేస్తున్నామని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి భోజనం పెట్టడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇష్టం లేదేమో అందుకే ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని అనిత అన్నారు. రాష్ట్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో అన్ని హాస్టలను తనిఖీలు చేస్తామని చెప్పారు. బాధ్యతగా ఏ ఒక్కరు వ్యవహరించక పోయినా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఒక్క హాస్టల్ విషయంలోనే కాదు రాష్ట్రంలో ఇటీవల కాలంలో గోవులు చనిపోతున్నాయని, లడ్డులో బొద్దింక ఉందని ,ఇలా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల నమ్మరని, పూర్తిస్థాయిలో సంవత్సరకాలం పరిపాలన ప్రజలు గ్రహించారని అన్నారు. ప్రజలకు న్యాయం చేస్తామని, న్యాయం చేసేందుకే ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రతిపక్షంలోని లాగే ప్రజలకు జవాబిదారితనంగా ప్రతి విషయం తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని ,ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత కారు కింద పడిపోతే కనికరం లేకుండా వెళ్ళిపోయిన వ్యక్తి ఈనాడు మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందని ,తనకు అధికారం తప్ప బంధత్వాలు తెలియవని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం చేసిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు వారి నుంచి సమస్యలు అడిగి తెలుసుకునే ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఈ తొలి అడుగు కార్యక్రమాన్ని నెలరోజులు పాటు నిర్వహిస్తున్నామని, పనిచేసాం కాబట్టి దమ్ము, ధైర్యంతో ప్రజల వద్దకు వెళుతున్నామని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

# సరుకు రవాణా కోసం మరిన్ని చర్యలు తీసుకుంటా..

7వ తరువాయి ..

సమర్థవంతమైన రేక్ నిర్వహణ వ్యూహాత్మక ప్రణాళిక ద్వారా పరస్పర వ్యాపారాన్ని పెంచే అవకాశాలను అన్వేషించడం వంటి కీలక అంశాలపై చర్చలు జరిగాయి. మొత్తం కార్యాచరణ పనితీరును పెంచడానికి రేక్ డిటెన్షన్ సమయాన్ని తగ్గించడం లాజిస్టిక్‌లను ఆప్టిమైజ్ చేయడంపై దృష్టి సాధించాలని నిర్ణయం తీసుకున్నారు.

# పదవి విరమణ వయో పరిమితి పెంపొందించాలి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 1, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వయో పరిమితిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచాలని విఎంఆర్‌డిఎ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా తమకు కూడా పదవి విరమణ వయస్సును పెంచటం వల్ల ఎంతో మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే అథారిటీ సమావేశంలో చర్చించిన తదుపరి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. చైర్మన్ ను కలిసిన వారిలో సంఘం ప్రతినిధులు ఎస్.వి.ఎస్.ఎన్. రాజు, కిషోర్, రవి కుమార్, ఏ.ఎస్.నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు తదితరులు ఉన్నారు.

# విశాఖపట్నం- రాయపూర్ ఎక్స్ప్రెస్ వే

7వ తరువాయి ..

ఈ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్. ఈ హైవే పూర్తయితే, ప్రయాణ సమయం సగానికి తగ్గి, కేవలం 6 గంటల్లో రాయ్‌పూర్ చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి సాలూరు, కోరాపుట్, జయపురల మీదుగా వెళ్తున్నారు. లేకపోతే బొబ్బిలి, పార్వతీపురం, రాయగడల వైపు నుంచి రాయ్‌పూర్‌నకు రాకపోకలు సాగిస్తున్నారు. ఏ మార్గంలో అయినా దాదాపు 12 గంటల నుంచి 13 గంటలు ప్రయాణించాల్సి వస్తోంది. ఇప్పుడీ రెండు నగరాల మధ్య సులువుగా రాకపోకలు సాగించేలా 464 కిలోమీటర్ల మేర ఆరు లైన్లతో యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. దీనివల్ల ప్రయాణ సమయం సగానికి తగ్గిపోనుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో 90 శాతం పనులు పూర్తి

అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిని కలుపుతూ సబ్బవరం సమీపంలో చిన్నయ్యపాలెం వద్ద సింగిల్ ట్రంపెట్ ఫ్లైఓవర్ నిర్మాణం మినహా మిగిలిన పనులు పూర్తయ్యాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే విశాఖ శివారు సబ్బవరం వద్ద కోల్‌కతా-చెన్నై నేషనల్ హైవే వద్ద నుంచి మొదలై విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మీదగా వెళ్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో 100 కిలోమీటర్లు నాలుగు ప్యాకేజీలుగా, ఒడిశాలో 241 కిలోమీటర్లు 11 ప్యాకేజీలుగా, ఛత్తీస్‌గఢ్‌లో 124 కిలోమీటర్లు 3 ప్యాకేజీలుగా కలిపి మొత్తం 464 కిలోమీటర్లు 18 ప్యాకేజీలుగా పనులు చేస్తున్నారు. ఏపీలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.ప్యాకేజీ 2, 3, 4ల్లో భూసేకరణ సమస్యల కారణంగా 2.5 కిలోమీటర్లు మేర పనులు ఆగిపోయాయి. కోర్టు కేసులు ఉండటంతో భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యలు కొలిక్కి వస్తే వచ్చే జూన్ నాటికి ఆంధ్రప్రదేశ్ పరిధిలో 100 కిలోమీటర్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది.ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్యాకేజీలు ఆలస్యంగా మొదలయ్యాయి. అవన్నీ కలిపి వచ్చే సంవత్సరం చివరికి పూర్తై, హైవే పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్‌లోని 100 కిలోమీటర్లకు రూ.3,000 కోట్లు వెచ్చిస్తున్నారు. సబ్బవరం వద్ద ఈ హైవే కోల్‌కత్తా-చెన్నై హైవేలో కలిసేచోట టంప్రెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మిస్తున్నారు.

## ఆరు చోట్లే ప్రవేశం

విశాఖ-రాయ్‌పూర్ యాక్సెస్ కంట్రోల్ హైవేను ఆరు లైన్లతో నిర్మిస్తున్నారు. దీనికి సర్వీస్ రోడ్లు ఉండవు. ఏపీ పరిధిలో ఆరుచోట్ల మాత్రమే ఈ హైవేలోకి ప్రవేశించేందుకు, హైవే నుంచి బయటకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోల వంటి చిన్న వాహనాలు అనుమతి ఉండదు. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని వివిధ ప్రాంతాలతో పాటు విశాఖపట్నం పోర్టు నుంచి సులువుగా కనెక్టివిటీ లభిస్తుంది.

# పారిశుద్ధ్య నిర్వహణలో కేంద్ర సంస్థలు..

7వ తరువాయి ..

ఆయన వాటి పరిష్కారం కోసం ఇరు వర్గాల వారూ సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదించాలని సూచించారు. ఎక్కడైనా డ్రెయిన్లు, గెడ్డలు, మురుగు నీటి కాలువలు ఆక్రమణకు గురైతే గనుక యుద్ధప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెలా జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరువురికీ సూచించారు.

## ఆ నాలుగు అంశాలపై ప్రధాన దృష్టి సారించాలి : జీవీఎంసీ కమిషనర్

ప్రజారోగ్యం దృష్ట్యా కేంద్ర సంస్థలు ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ఆయా కేంద్ర పరిశ్రమలు, సంస్థలు, యూనిట్ల పరిధిలో పక్కా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రత్యేక సిబ్బందిని నియమించుకొని ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూచించారు. డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సరిగ్గా నిర్వహించాలని చెప్పారు. మురుగు నీరు పారేందుకు అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడిక తొలగింపు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే పచ్చదనం పెంపుదలకు, సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర సంస్థల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యకలాపాల నిర్వహణలో జీవీఎంసీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జీవీఎంసీ సీఎంవో నరేశ్ కుమార్, ఇతర అధికారులు, కేంద్ర సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా సతీష్ మేకా

7వ తరువాయి ..

కృతజ్ఞతలు తెలియజేశారు. తానా అభివృద్ధికి, అమెరికాలోని తెలుగు వారికి సహాయ సహకారాలు అందించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు అన్ని విధాలా సహకరిస్తున్న తానా కార్యవర్గానికి, సభ్యులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సతీష్‌ది మన వైజాగే

'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా నియమితులైన సతీష్ మేకా ది స్వస్థలం విశాఖే. పదో తరగతి వరకూ జ్ఞానాపురంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో చదివిన ఆయన పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేశారు. డిగ్రీ, పీజీ కూడా విశాఖలోనే చదువుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం అమెరికా వెళ్లి సతీష్ స్థిరపడ్డారు. స్కూల్‌లో చదువుతున్నప్పుడే రెడ్ క్రాస్ సేవల్లో చురుకుగా పాల్గొనేవారు. ప్రభుత్వం అప్పట్లో ప్రవేశ పెట్టిన 'వయోజన విద్య' హాజరై రైల్వే క్వార్టర్స్ స్లమ్స్‌లోని పేదలకు అక్షర జ్ఞానం అందించే బృందంలో సభ్యుడిగా ఉన్నారు. తాను చదువుకున్న సెయింట్ పీటర్స్ పాఠశాలకు సొంత నిధులతో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశారు. విశాఖ, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ప్రపంచాన్నే గడగడలాడిరచిన కరోనా కష్ట సమయంలోనూ సతీష్ విశాఖలో అనేకమందికి వైద్య సాయం అందించారు. తాను స్థాపించిన 'సాత్విక్ ఇన్‌స్పైర్' ఫౌండేషన్ ద్వారా మిత్ర బృందం సహకారంతో ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహాయం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. పాఠశాలల్లో ల్కైబరీలు, క్రీడా సామాగ్రి అందజేసేవారు. గత పదేళ్ల కాలంలో ఆపదలో ఉన్న పేదలతో పాటు పలువురు జర్నలిస్టుల వైద్యానికి కూడా ఆయన సహాయం అందించారు. తెలుగు రాష్ట్రాల్లో 100కు పైగా క్యాన్సర్ క్యాంప్‌లు నిర్వహించిన బృందంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

## సేవల్లో మిన్న

తానా , బసవ తారకం క్యాన్సర్ ఫౌండేషన్ బృందంలోనూ సతీష్ సభ్యులుగా ఉన్నారు. ఇలా చెప్పుకొంటూపోతే సతీష్ ఖాతాలో సేవా కార్యక్రమాల చిట్టాకు అంతే ఉండదు. విశాఖలోని పెందుర్తి ప్రాంతానికి చెందిన సతీష్ మేకా ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక 'తానా' ఫౌండేషన్ ట్రస్టీగా నియమితులవ్వడం పట్ల ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుంచే సేవాభావం పుణికి పుచ్చుకున్న సతీష్ మేకా 'తానా' పదవికే వన్నె తెచ్చి భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



ఈ నెల 09, 10వ తేదీల్లో జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ (విశాఖపట్నం- ప్రతినిధి)

# జిల్లా వ్యాప్తంగా స్కూల్ బస్సులపై రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్

**44 వాహనాలపై కేసులు, 2 వాహనాలు సీజ్, 97,480 జరిమానా -జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్**

అనకాపల్లి, జులై 1, ప్రభాతవార్త



రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు విద్యా సంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనేక ఉల్లంఘనల నిమిత్తం 44 వాహనాలపై కేసులు నమోదు చేయబడినట్టు జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్ తెలిపారు. నమోదు చేసిన కేసుల్లో ప్రధానంగా వాహన సామర్థ్య ధృవీకరణ లేకపోవడం, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ లేకపోవడం, ప్రథమ చికిత్స పెట్టె లేకపోవడం, సీటింగ్ పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి ఉలంఘనలు ఉన్నట్టు అయన తెలిపారు.వాహన పన్ను, ఫిట్‌నెస్, పర్మిట్ లేకుండా నడుపుతున్న రెండు స్కూలు వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఇంకా పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోలపై కూడా కేసులు నమోదు చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం ఒక ఆటోలో ఆరుమందికి మించి విద్యార్థులను తీసుకెళ్లరాదు అనే నిబంధనను పాటించకపోవడం వల్ల ఈ చర్యలు తీసుకున్నట్లు అయన వెల్లడించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం రూ.97,480 జరిమానా విధించారు. ఈ తనిఖీలు విద్యార్థుల భద్రత దృష్ట్యా కొనసాగుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి జి,మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రమణ, రాజన్న, వెంకట రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ 70 వ వార్షికోత్సవం



విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

స్టేట్ బ్యాంక్ 70 వార్షికోత్సవాన్ని బిర్లా జంక్షన్లో గల హెచ్ ఎల్ సి 2 లో ఏజీఎం కె.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏజీఎం కే.మల్లికార్జునరావు కేక్ కట్ చేసి ఎస్‌బిఐ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఏర్పడి 69 సంవత్సరాలు పూర్తి చేసుకుందని కస్టమర్లకు బ్యాంకు ద్వారా ఇస్తున్న సర్వీసులో భారతదేశంలోనే మొదటి ర్యాంకులో నిలబడిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు


వార్త VAARTHA CLASSIFIEDS

**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, POLAMARASETTY SIVA S/O POLAMARASETTY APPALARAJU previously called POLAMARASETTI SHIVA R/O 50-50-40, FNO. 401, KAAVALIS PRIDE, SEETHAMMADHARA, VIZAG now changed my name from POLAMARASETTI SHIVA to POLAMARASETTY SIVA Henceforth I will be called as POLAMARASETTY SIVA for all purposes.
(Ro.No. 12496)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**

రీజనల్ కార్యాలయం, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం

**ఋణగ్రహీతలు కొరకు సంక్షిప్త డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టంగా పరిగణించబడును)

1) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస డి నెం.19-161, స్వతంత్ర నగర్, రేషన్ డిపో దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530048.
2) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : కె. శ్రీనివాసరావు, నివాస డి నెం.19-161, స్వతంత్ర నగర్, రేషన్ డిపో దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530048.
3) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస ఇంటి నెం.4-191, తులసి నగర్, యలమంచిలి, యలమంచిలి మండలం, విశాఖపట్నం-531055.
4) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు, నివాస ఇంటి నెం.4-191, తులసి నగర్, యలమంచిలి, యలమంచిలి మండలం, విశాఖపట్నం-531055.
5) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస ఫ్లాట్ నెం.104 & 105, అక్షిత లేఅవుట్, జొన్నాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం-533233.
6) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు, నివాస ఫ్లాట్ నెం.104 & 105, అక్షిత లేఅవుట్, జొన్నాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం-533233.

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెం.: HL A/c No.73181465241 & Top-Up A/c No.73181465354

3) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.05.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.71,27,595/- మరియు రూ.3,10,309/- మరియు తేది.06.06.2025 నాటి నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను. ఒప్పందపూర్వక వడ్డీ రేటు తోసూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి.

4) డిమాండు నోటీసు తేది : 05.06.2025 ఎన్‌పిఏ తేది : 29.05.2025

షెడ్యూల్-"సి" : విజయనగరం జిల్లా & భోగాపురం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, డెంకాడ మండలం, జొన్నాడ గ్రామం & గ్రామ పంచాయితీ యొక్క సర్వే నెం.24/26, 24/26P ప్రకారం మొత్తం విస్తీర్ణం 180 చ॥గ॥లులోని అక్షిత లే-అవుట్ (LP No.101/2015) నందు ఫ్లాట్ నెం.104, 105 వద్ద ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. ఫ్లాట్ నెం.105 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు). విస్తీర్ణం 90 చ॥గ॥లు (22.78 చ॥మీ॥లు) ఫ్లాట్ నెం.104 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు). విస్తీర్ణం 90 చ॥గ॥లు (22.78 చ॥మీ॥లు). హద్దులు : తూర్పు : 30 అ॥లు BT రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.103, పడమర : ఇతరు భూమి, ఉత్తరం : ఫ్లాట్ నెం.106.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (పూర్వం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), కంటోన్మెంట్ బ్రాంచ్ వారి నుండి ఇంటి ఋణాలు పొంది ఉన్నారు. సదరు ఇంటి ఋణమునకు వారి పేర్ల ఎదుట తెలిపిన పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి ఋణము సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. అందుచే మీరు తనఖా పెట్టిన ఆస్తులపై చర్యలు తీసికొనుట కొరకు బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదుల యందు ఋణగ్రహీతలు పైన తెలిపిన చిరునామాలో లేనందున మాకు తిరిగి వచ్చినవి కావున ఈ పత్రికా మూలముగా మీకు ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న బకాయి మొత్తములను నోటీసు తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 05.06.2025
స్థలం : విజయనగరం

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

Main tab page 62_Main tab page 62.qxd 7/2/2025 12:56 AM Page 1






# ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించండి

**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 1, ప్రభాతవార్త**

ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు జరిగి 6 నెలలు గడిచినా మ్యుటేషన్లు పరిష్కరించ లేదని తాహాశీల్దారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్సు హాలు నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో పిజి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మ్యుటేషన్లు, భూముల రీసర్వే, రెవెన్యూ సమస్య పరిష్కారంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 368 రెవెన్యూ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందిండం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎపి సేవా సర్వీసెస్ వెబ్సైట్లో నేటికి పరిష్కరించ వలసిన ఫిర్యాదులు ఎన్ని ఉన్నాయని ఆరాతీసారు. పిజి ఆర్ ఎస్, రెవెన్యూసమస్యలు పరిష్కారానికి తాహాశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేసి ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు.



మూడు డివిజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. రీ సర్వే వేగంగా జరిపించాలని ఆదేశించారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటాలన్నారు. మట్టి ఇళ్లు, కచ్చా ఇళ్లలో ఉన్న వారిని పక్కా గృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాజ్ వేలను గుర్తించి నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్ వే వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాటర్స్ పాల్సుకు పర్యాటకులకు మధ్యాహ్నం నుండి పర్యాటకులను కూడదని తాహాశీల్దారులకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహాశీల్దారులపైనే ఉందన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. 13 నోటిఫికేషన్ జారీ సమస్యలు, సాంకేతిక సమస్యలుంటే సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. పెదబయలు, జి.మాడుగల మారేడు మిల్లి మండలాల్లో రీ సర్వే, 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా పిజిఆర్ ఎస్లో చూపించాలని స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చెప్పారు. అర్జీదారులతో రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన ఫిర్యాదులపై విఆర్ఓలతో సమీక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె. పద్మావతి, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, 22 మండలాల తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 1.21 లక్షల మందికి రూ.51.13 కోట్లు లబ్ది

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,జూలై1, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ టి ఆర్ భరోసా సామజిక పింఛను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు మండలం, లగిశపల్లి పంచాయతి పివిటిజి గ్రామమైన ఉగ్గంగోయిలో కలెక్టర్, పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి సంయుక్తంగా లబ్దిదారులకు ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పింఛన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయదానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,21,659 మందికి రూ. 51,13,96,500 లు లబ్ది చేకూరుతుందన్నారు. మొదటి రోజైన మంగళవారం సాయంత్రం 04.00 గంటల సమయానికి 84.69 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,21,659 మందికి రూ. 51,13,96,500 లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 04.00 గంటలకు 1,03,226(84.85 ) మందికి రూ.43,30,97,500 లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, స్థానిక నేతలు బొర్రా నాగరాజు, నోర్ర విజయ్ రాణి, లగిశపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకులగాంధీ 50వ జయంతి వేడుకలు

**కొయ్యూరు జూలై 1 ప్రభాతవార్త**



దివంగత బిజెపినేత, ఖిది లోకులగాంధీ ట్రస్ట్ఖి వ్యవస్థాపక అధ్యక్షుడు లోకుల గాంధీ 50వ జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని శరభన్నపాలెం, నడిం పాలెం గ్రామాలలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శరవన్నపాలెంలోని లోకులగాంధీ స్మృతి వనం వద్ద ఆయనకు ఘనంగా నివాళులర్పించి, ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుని, కొనియాడారు. బిజెపి మండలాధ్యక్షుడు సంపరి శివకుమార్, అలాగే లోకుల గాంధీ సోదరుడు లోకుల చంద్ర కిరణ్, అభిమానులు, కుటుంబ సభ్యుల తదితరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వంలోనే పింఛను దారులకు న్యాయం

**- పింఛను పంపిణీ చేసిన సర్పంచ్ పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు జూలై 1 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ మాలిపుట్ గ్రామంలో సర్పంచ్ దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి స్వయానా పింఛను దారులకు పింఛను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వంలోనే పింఛను దారులకు నిజమైన పండగ అని నెల మొదటి రోజే వృద్ధులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ప్రతి ఒక్కరికి పింఛను అందుతుందని కూటమి ప్రభుత్వంలో సెలవు రోజు కూడ పింఛను పంపిణీ చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని పింఛను దారులు ఆనందంగా ఉన్నారని ప్రజలందరూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి పింఛను అందిస్తుందని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి,హార్టికల్చర్ అసిస్టెంట్ చందు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, పంపిణీ

**ముంచంగి పుట్టు జూలై 1 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో స్కూల్ లో విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన యూనిపామ్, బూట్లు, బుక్స్ అందించడం వల్ల విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారని దారేలా సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,ఉపాధ్యాయులు నాగేష్,త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా సీతామహాలక్ష్మీ

**చింతపల్లి జూలై 1 ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా సిహెచ్ సీతామహాలక్ష్మీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాజా బదిలీల్లో భాగంగా మూడేళ్లుగా ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన యుఎస్వి శ్రీనివాసరావుని అచ్యుతాపురం మండల పరిషత్కి బదిలీ చేయగా, ఆ స్థానంలో మాకవరపాలెంలో పనిచేస్తున్న సీతామహాలక్ష్మి నియమించారు. ఈ మేరకు ఆమె విధుల్లో చేరారు.

## విద్యార్థి మరణం చాలా విచారకరం

**- టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి**

**పాడేరు,జూలై1, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం జి.మాడుగుల మండలం బంధవిధి గిరిజన సంక్షేమ బాలిక పాఠశాల విద్యార్థి మర్రి లక్ష్మీ 8వ తరగతి చదువుతుంది. ఉదయం 10 గంటల సమయంలో విరోచనాలు వస్తుందని బాత్రూమ్ కు వెళ్లిందని అక్కడపడిపోయి ఉండటంతో పాడేరు గవర్నమెంట్ జిల్లా హాస్పిటల్కు తీసుకోని వచ్చే మార్గం మధ్యలో మర్రి లక్ష్మి మరణించారు.ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మర్రి లక్ష్మి మరణం చాలా విచారకరమని మర్రి లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలనీ దగ్గరుండి పోస్టుమార్టం చేయించి కుటుంబానికి పరామర్శించిన అనంతరం దైర్యంగా ఉండాలని భరోసా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను మోసగించిన యువకుడు అరెస్ట్

**రాంబిల్లి, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం వై. లోవ గ్రామానికి చెందిన బద్ది స్వామి (20) ని మంగళవారం అరెస్టు చేసామని స్థానిక సీఐ సిహెచ్ నరసింహా రావు చెప్పారు, మండలంలో ఒక గ్రామానికి చెందిన బాలిక(16) ను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించినట్లు సోమవారం బాలిక ఫిర్యాదు చేసిందన్నారు. తనతో శారీరకంగా ఆ యువకుడు కలిసినట్టు బాధిత బాలిక ఫిర్యాదులో పేర్కొన్నట్టు సీఐ తెలిపారు. నిందితుడు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సేవ చేయడంలోనే నిజమైన జన్మదినోత్సవం

**- వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన బిజెపి నేత అరిమెలరాజు**

**కొయ్యూరు, జూలై 1, ప్రభాతవార్త**



వృద్ధులకు, నిరుపేదలకు చేతనైనంత సేవ చేయడంలోనే నిజమైన జన్మ దినోత్సవ సంతృప్తి ఉంటుందని బిజెపి గిరిజన మోర్చా విభాగ నేత అరిమెల రాజు అభిప్రాయపడ్డారు. బిజెపి దివంగతనేత లోకుల గాంధీ జయంతి, అలాగే ఆయన శిష్యుడైన అరిమెల రాజు జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలోని రత్నం పేటలో ఘనంగా నిర్వహించారు. ఖినేను సైతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుసిరెడ్డి శివప్రసాద్ సహకారంతో 25 మంది వృద్ధులకు బిజెపి నేత అరిమెల రాజు చీరలు పంపిణీ చేసారు.లోకులగాంధీ మన్య ప్రజల కోసం రూ. లక్షల జీతాన్ని తృణప్రాయంగా విడిచి పెట్టి, నీతిగా నిజాయితీగా, నిస్వార్థంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినటువంటి మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం బిజెపి మండల అధ్యక్షులు సందక గౌరినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సిక్కిరెడ్డి రామదాసు, అల్లూరి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ రీమల చంద్రావు, సామాజిక సేవకుడు మర్రి అర్జున్ రెడ్డి, నాగేష్, శివ రత్నంపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరకు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ఆకస్మకంగా తనిఖీ

**డుంబ్రిగుడ జూలై 1 ప్రభాతవార్త**



మండలం పరిధిగల అరకు పంచాయతీ అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ రాణి ఆకస్మకంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలో ఉన్న స్టాక్ రికార్డులను, చిన్నారుల హాజరు పట్టికను పరిశీలించారు. నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని,అంగన్వాడి కేంద్రాన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడి కార్యకర్తను సూచించారు.మెనూ అమలులో పొరపాట్లు జరిగితే సహించేది లేదని అన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు

**పాడేరు,జూలై1, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన శ్రేణుల అభిమానుల్లో నూతనోత్సాహాన్ని నింపిన ఈ జన్మ దిన వేడుకలు. ఈ సందర్భంగా డా. వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జనసేన శ్రేణులతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో నిబద్ధతతో క్రమశిక్షణ గల నాయకునిగా రూపుదిద్దుకున్న డాక్టర్ వంపూరు గంగులయ్య తన సేవ కార్యక్రమాలు ద్వారా జనసేన పార్టీ అధిష్ఠానం దృష్టిలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారాన్నారు. డా.గంగులయ్య కు జనసేన నాయకులు, వీరమహిళలు పూలబుకెళతో, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ నాకు ఈ రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నా జనసేన కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.మీకు నాపై ఉన్న అభిమానానికి, ఇలాంటి జనసేన కుటుంబాన్ని ఇచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి. పద్మ, విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్,అధికార ప్రతినిధి బొంకుల. దివ్యలత, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీ కృష్ణ,ఉపాధ్యక్షులు సీసాల.భూపాల్,ఐటీ ఇంచార్జ్ సాలెబు. అశోక్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్. అనిల్ కుమార్, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి.నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ.. సమస్యలు తెలుసుకొన్న ఎమ్మెల్యే

**రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త**



మంగళవారం చెరుకుంపాలెం పంచాయితీ మిరియాలవీధి, చెరుకుంపాలెం గ్రామాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి పింఛను సొమ్ములను పంపిణీ చేశారు. మిరియాలవీధి, మర్రిపాలెం, చెరుకుంపాలెం గ్రామాల్లో త్రాగునీటి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యేకు. వెయరపెట్టకున్నారు. మిరియాలవీదికి జలజీవన్ మిషన్ లో త్రాగునీటి పథకం మంజూరైన దని, పనులు ప్రారంబించడానికి చర్యలను తీసుకొంటానని ఎమ్మెల్యే అన్నారు.మిరియాలవీదిలో జిపి ఎస్ పాఠశాల భవనం పడిపోయేలా ఉందని, చిన్నారులను హాస్టల్ కు తరలిస్తామని అంటున్నారని గిరిజన మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు. పాఠశాలను పరిశీలించి ఇక్కడే పాఠశాలలో కొనసాగడానికి విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి సమస్యను తెలుపుతామని అన్నారు. సమస్యలు, పింఛన్లు కోసం అర్జీలను ఇచ్చారు. మిరియాలవీధి లో ఆశవర్కర్ వద్ద మందులు లేవని తెలిపారు మర్రిపాలెంలో త్రాగునీటి సమస్యను మహిళలు తెలిపారు. చెరుకుంపాలెంలో నూతనంగా త్రాగునీటి పథకం నిర్మించినా ఒక వీధికి నీరు రావడం లేదని మహిళలు తెలిపారు. వీధి సమీపంలో నూతికి మోటార్ ఏర్పాటు చేయించాలని కోరారు. పంచాయితీ సెక్రటరీ వరప్రసాద్ ను నీటిసమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. అనంతరం పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే వైస్సార్సీపీ పార్టీ నేతలు విమర్శలు పనిగా పెట్టుకొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మమనరావు, జనసేన నేతలు కొచ్చా లోకేష్, పోకల మల్లికాసులు, మడకం సత్యనారాయణ,మార్కెట్ కమిటీ మెంబర్ గట్టు మాణిక్యం, వాసంశెట్టి గంగాధర్, జెట్టి మధు, పెదిరెడ్ల సత్యనారాయణ, ముప్పన మోహన్, చెక్కా పండు, వజ్రపు అప్పారావు, వీఆర్వో నాగేశ్వరరావు, హౌసింగ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయం ఉద్యోగులు, సి.ఐ సన్యాసినాయుడు, ఎస్. ఐ చిన్నబాబు పర్యవేక్షణ లో పోలీసులు విధులను నిర్వహించారు

## సుపరిపాలనకు తొలిఅడుగు డోర్టుడోర్ కార్యక్రమం

**- మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,జూలై1, ప్రభాతవార్త**



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశానుసారం 30 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి బూత్ సభ్యులు వెళ్లి టీడీపీ ఈ ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాన్ని పంపిణీ చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించనున్నామనీరాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశానికినవ్యాంధ్రప్రదేశ్ ను రోల్ మోడల్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో సకాలంలో పింఛన్, వేతనాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు ఒకేసారి రూ.4 వేలకు పెంచి 64 లక్షల మందికి క్రమం తప్పకుండా ఒకటో తారీఖునే ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల అమలులో భాగంగా దీపం2 కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు కోటిపైగా కుటుంబాలకు అందజేశాం. 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం కింద రూ.15 వేలు చొప్పున అందజేశాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. జగన్ రెడ్డి తొలి ఏడాదిలో పింఛన్ ను రూ.250 మాత్రమే పెంచితే... సీఎం చంద్రబాబు మొదటి నెలలోనే పింఛన్ ను రూ.1000 పెంచి రూ.4 వేలు అందజేసి పేదలకు ఆసరాగా నిలబడ్డారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని ఎన్నికల ముందు జగన్ రెడ్డి హామీ ఇచ్చి ఒక్కరికే పరిమితం చేశారు. 42 లక్షల మందికి కుదించారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమంది తల్లులకు రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం అందజేసింది. 67 లక్షల మందికి ఈ పథకం వర్తింపజేసింది. ప్రతి ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని ఎన్నికల ముందు మాటిచ్చి ఒక్క ఏడాది కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను జగన్ రెడ్డి వంచించారు. 16,347 పోస్టులతో డీఎస్సీ భర్తీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టి నిరుద్యోగులకు అండగా నిలిచింది. టీడీపీ ప్రభుత్వం రైతుల నుంచి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది. ఇప్పటివరకు రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించడం వైసీపీ హయాంలో ధాన్యం అమ్మిన ఏడాదికి కూడా రైతులకు డబ్బులు జమకాని పరిస్థితి. పైగా వారు పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు ఈ మంచి ప్రభుత్వమే చెల్లించింది. వైసీపీ హయాంలో మత్స్యకారులకు వేట విరామ భృతి రూ.10 వేలు ఇస్తే.. నేడు రూ.20 వేలు చెల్లించి వారికి చేయూతనివ్వడం జరిగింది. ఉచిత ఇసుక విధానాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేసి భవన నిర్మాణ రంగాన్ని గాడిలో పెట్టింది. పేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది అని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## రుణాలు చెల్లింపులో ప్రథమ స్థానంకు చేరాలి

**రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త**



మహిళా సంఘాలు తీసుకున్న శ్రీనిధి, ఇతర రుణాలు సకాలంలో చెల్లించి మండల మహిళా సమైక్య ప్రథమ స్థానంలో నిలవాలని ఏపిడి దేగలయ్య అన్నారు. మంగళవారం మండల విఓఏ ల సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ఏపియం నీలి సూరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ లోపు శ్రీనిధి బకాయిల చెల్లింపులు పూర్తిగా జరగాలన్నారు. మండలంలో విఓఏలు రుణ వసూళ్లలో బాధ్యతగా వ్యవహరిస్తూ సమగ్ర వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాలన్నారు. శ్రీ నిధి రుణం చెల్లింపులు వివరాలను మేనేజర్ కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి దేగలయ్య, మండల సమైక్య ప్రతినిధులు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, కోసూరి లక్ష్మి, ఏ. పి. యం.సూరిబాబు, శ్రీనిధి మేనేజర్ కృష్ణ, సిసిలు రామకృష్ణ, లింగమ్మ, సూర్యనారాయణ, గణపతి, చిలకమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, విఓఏలు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దుచేయాలి: సిపిఎం కార్యదర్శి పి.అప్పల నరస

**పాడేరు,జూన్30, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో అనంతగిరి మండలం లో పెద్ద కోట వద్ద అదానీ కంపెనీ వారి హైడ్రో పవర్ ప్రాజెక్టను స్థానిక ఆదివాసీలను సంప్రదించకుండా ఏకపక్షగా అనుమతులు ఇస్తూ సోమవారం ఉత్తర్వులు జి. ఓ నెంబర్ 51 ను రాష్ట్ర ప్రభుత్వం జరిచేసిందనీ దీన్ని రద్దు చేయాలనీ సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆ జిఓ లో పెద్ద కోట ప్రాజెక్టు కెపాసిటీ 1800 ఎండబ్ల్యూకు పెంచడమే కాకుండా, స్థానిక వాగు నుంచి 16.547ఎంసిఎం నీటిని తరలించడానికి కూడా అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. పెద్ద కోట ప్రాంతం, రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ క్రింద నోటిఫై చేయబడిన ప్రాంతం. ఆ షెడ్యూల్డ్ ప్రాంతంలో, ఆదివాసీలకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని ప్రభుత్వం గుర్తించాలన్నారు. అటువంటి ఏకపాక్షిక అనుమతులు కేంద్ర ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలు, పీసా, అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘించడం అవుతుందన్నారు.ఆ చట్టాలక్రింద, ప్రభుత్వం స్థానిక ఆదివాసీ గ్రామసభల ముందస్తు అనుమతి తీసుకోవాలి, కాని ప్రభుత్వం అటువంటి అనుమతి తీసుకోలేదు.కావునా జిఓ నెంబర్ 51 3062025 చట్టపరంగా చెల్లదన్నారు. ఆ ప్రాంతంలో ఆదివాసీలు, వారి నీటి అవసరాల కోసం, అక్కడి వాగుల మీద ఆధారపడతారన్నారు. ప్రభుత్వం తక్షణం జిఓ 51 ను వెనక్కి తీసుకుని, ప్రాజెక్టును రద్దు చేయాల్సి న చేయాలనీ లేని పక్షం లో ఆదివాసీ ఉద్యమం ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వనీకి సి.పి.ఎం హెచ్చరిస్తుందని అప్పల నరస స్పష్టంచేశారు.

## బంధ వీధి బాలిక గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్యార్థినీ మృతి

**పాడేరు,జూలై1, ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలంలోని బంధ వీధి బాలిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మర్రి లక్ష్మీ మంగళవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. బందవీధి పాఠశాలలో ఇంటర్వెల్ సమయంలో బాత్ రూమ్ కు వెళ్లిన లక్ష్మీ, బాత్ రూమ్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉంది. ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వడంతో విద్యార్థి వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించి అప్పటికే విద్యార్థి పరిస్థితి ఆందోళనగా ఉండటంతో హుటాహుటీన పాడేరు జిల్లా ఆస్పత్రికి అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్లో తరలించారు. ఆస్పత్రికి చేర్చే లోపు విద్యార్థిని మృతి చెందినట్టు వైద్యులు పేర్కొన్నారు. విద్యార్థిని మృతి విషయం తెలుసుకొని జి.మాడుగుల ఏటి డబ్ల్యూఓ నాగ శిరీష జిల్లా ఆస్పత్రికి వచ్చి విద్యార్థినీ మృతికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా విద్యార్థి జ్యోతి కాలు జారి క్రింద పడిపోవడంతో తలకు గాయమై మృతి చెందినట్టు తెలుస్తోంది. పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి విద్యార్థినీ మృతదేహాన్ని తరలించారు.

**ఎమ్మెల్యే ఆరా:**

పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మృతి చెందిన విద్యార్థినీ జ్యోతి మృతదేహాన్ని పాడేరు ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి ఫరామర్శించారు.అలాగే మృతికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ మృతికి సంతాపం తెలియజేశారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/2/2025 12:55 AM Page 1






## కొల్లాటి జన్మదిన వేడుకల్లో "వీసం"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి పట్టణానికి చెందిన సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు కొల్లాటి దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు గొడుగుల బంగార్రాజు ,అల్లాడ కొండబాబు, వీసం అప్పారావు, ముద్ద శ్రీనివాసరావు, అల్లాడ బాబ్జీ, ఎలెక్ట్రికల్ సాయి, సర్పంచ్ సాది రెడ్డి శ్రీను, కే. గాంధీ, కొండబాబు, నాడిల్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## కోటవురట్ల మండలంలో హోంమంత్రి అనిత విస్తృత పర్యటన



**నర్సీపట్నం, కోటవురట్ల జూలై 1,(ప్రభాతవార్త**

రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత మంగళవారం కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా హోంమంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కష్టాలను తెలుసుకున్నారు. తదనంతరం రూ.26. 10లక్షల నిధులతో రోడ్లు, కాలువలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ బి.కె పల్లి అభివృద్ధి కోసం సర్పంచ్ లింగంనాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. ఎన్డీయే పాలనలో గ్రామ సర్పంచ్ లకు పునరుజ్జీవనం వచ్చిందన్నారు. ఒకటో తేదీ ఉదయమే ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సకాలంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ఉచిత బస్సు కూడా ఆగస్టు 15 నుండి అమల్లోకి వస్తుందన్నారు. తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉన్నా ఇస్తున్నామని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు జల్జీవన్ మిషన్‌ను ఎవ్వరూ పట్టించుకోలేదని, ఎన్డీయే పాలనలో జల్జీవన్ మిషన్ ప్రారంభించామన్నారు. వం దూరు బ్రిడ్జి కూడా త్వరలోనే పూర్తి అవుతుందని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. కోటవురట్ల మండలంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ వచ్చేలా ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. టాయ్ పార్క్ కోసం నావంత ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. టాయ్ పార్క్ వస్తే 25 వేల మంది మహిళలకు ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి సెక్రటరీ శ్రీనివాస్



**చోడవరం, జూలై 1, ప్రభాతవార్త**

చోడవరం పంచాయతీ ఆఫీస్ లో మంగళవారం ఉదయం గ్రామసభ నిర్వహించారు పంచాయతీ సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ అనుబంధ సంస్థలు 28 ఉన్నాయని వాటి గురించి వివరించారు అలాగే ప్రస్తుతం వర్షాలు పడుతున్న కారణంగా సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా నాకు తెలియజేసినట్లయితే పరిష్కరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటానని తెలిపారు పంచాయతీలో జ్వరాలు ఉన్న డయేరియా వంటి వ్యాధులు గురించి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆశ, ఏఎన్ఎం, సిబ్బందికి తగు సూచనలు చేశారు శానిటేషన్ పై తగు శ్రద్ధ వహించాలని పంచాయతీ సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా లేనట్లయితే వారిపై చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ మెంబర్ శ్రీనివాస్, వరప్రసాద్, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం యుపిస్కూల్ ఆదర్శం: డిఇవో అప్పారావు



**మాకవరపాలెం జూలై 1 ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం శెట్టిపాలెం ప్రభుత్వ పాఠశాల ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని శెట్టిపాలెం యూపీ స్కూల్ ను ఆయన సందర్శించి గ్రామ పెద్దలను ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో హాజరు శాతం ఘనంగా పెరిగేందుకు స్థానిక సర్పంచ్ అల్లు రామునాయుడు కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్పంచ్ రామునాయుడు తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధి చేయడంలో పలుగురికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ పాఠశాలకు మరింత అభివృద్ధి చెందాలంటే అవసరమైన మౌలిక వసతులు కల్పించవలసిన జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని డిఇఓ కోరారు. బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తన వంతు కృషిగా పెద్ద సహకారంతో చేయడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన వసతులతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ రామునాయుడు డీఈఓ కు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ గొర్లి సత్తిబాబు మండల విద్యాశాఖ అధికారి మూర్తి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకపక్క శానిటేషన్ పనులు.. మరోపక్క పింఛన్లు పంపిణీ



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎక్కడ ఇబ్బందులకు గురి కాకుండా ఉండేటట్లు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఈవో ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు సారథ్యంలో పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారు. అన్ని గ్రామాల్లో కాలువల్లో చెత్త నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు క్లోరినేషన్ చేస్తున్నారు. ప్రజలకు కూడా ఎక్కడకక్కడ చెత్త ఉండకుండా అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూటికి నూరు శాతం పింఛన్లు పంపిణీ సకాలంలో జరగాలని ఉద్దేశంతో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం ఉదయం 5 గంటల నుంచి గ్రామాల్లో పర్యటిస్తూ పింఛన్లు అందజేశారు. ఆయనతో పాటు కార్యదర్శి లు పీవీపీ రాజశేఖర్, సిహెచ్ జయప్రకాష్, నర్సింగరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## వ్యక్తి అరెస్ట్

**రాంబిల్లి ,ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామానికి చెందిన లాలం వెంకటేష్ (40)ను పోలీసులు అరెస్టు చేశారు .ఇతను అక్రమంగా మద్యం సీసాలను నిల్వ ఉంచి అమ్ముతున్నారని సమాచారం రావడంతో సిఐ సిహెచ్. నరసింగరావు సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నామన్నారు. దాడుల్లో మూడు రకాల మద్యం బ్రాండ్లకు చెందిన 10 ఫుల్ బాటిల్లు, 24 క్వార్టర్ బాటిల్ మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

### నేటి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు

# ఇంటింటికీ ప్రభుత్వం కార్యక్రమం జయప్రదం చేయండి

### - హోం మంత్రి అనిత పిలుపు






**నక్కపల్లి, ప్రభాతవార్త**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభం కానుండడంతో నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్ ఛార్జులతో సమావేశం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 2014-19 మధ్య పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని గుర్తు చేశారు. కానీ 2019 24 మధ్య వైసీపీ హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రం అథోగతి పాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గంతో పాటు రాష్ట్రం మళ్లీ ప్రగతి బాట పట్టిందని చెప్పారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను నియోజకవర్గానికి తెచ్చామని తెలిపారు. త్వరలో బొమ్మల తయారీ పరిశ్రమ రాబోతోందని, నియోజకవర్గంలో సుమారు 55 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం, దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 గ్యాస సిలిండర్లు, పెన్షన్లు.. ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయాలు కూడా తీసుకోవాలని హోం మంత్రి అనిత సూచించారు. బుధవారం ఉదయం పాయకరావుపేట మండలం సీతారాంపురం గ్రామం సీనియర్ పార్టీ నాయకులు ఉరుకుట్ల వెంకటరమణ ఇంటి నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దేవరపు సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,కోటఉరట్ల మండల పార్టీ అధ్యక్షులు లింగన్న నాయుడు,యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం,నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,పాయరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చించలపు పద్దు,మాజీ ఎం.పి.పి వినోద్ రాజు, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు,సినీయర్ నాయకులు గుర్రం రామకృష్ణ లు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు



**చోడవరం, జూలై 1, ప్రభాతవార్త**

చోడవరం నియోజకవర్గంలో గల వివిధ మండలాల్లో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చోడవరం తామర చెరువు వీధిలోను,చోడవరం మండలం గోవాడ , బుచ్చయ్య పేట మండలం దిబ్బిడి గ్రామం లో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒకటో తేదీ పెన్షన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సచివాలయం ఉద్యోగస్తులతో టిడిపి నాయకులు కార్యకర్తలు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, టిడిపి టౌన్ అధ్యక్షులు ఎర్రం శెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన బుద్ద



**అనకాపల్లి, జూలై 1, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. తెల్లవారు జాము నుండి వర్షం పడుతున్న లెక్కచేయకుండా సచివాలయం సిబ్బంది ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు 81వ డివిజన్ లో పీలా వెంకటరెడ్డి నాయుడు వీధిలో లబ్ధిదారులకు 4000 రూపాయలు చొప్పున తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయం సిబ్బంది సమక్షంలో అందజేచేశారు. ఈ కార్యక్రమంలో చదరం శివ అప్పారావు కొణతాల బాబురావు పెంటకోట శివరాం బొడ్డేడ ఈశ్వర్ అయ్యప్ప సచివాలయం సిబ్బంది ఎన్ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర రథసారధిని కలసిన జనసేన నేత "తోట"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ, విశాఖవాసి పివిఎన్ మాధవ్ లను జనసేన నాయకులు,ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ జిల్లాకే ఇదొక గొప్ప అవకాశం అని పార్టీలో అంకితభావంతో పనిచేస్తే క్రమశిక్షణ కలిగిన పార్టీలో ఇటువంటి గొప్ప అవకాశాలు మీలాంటి వారికి దొరుకుతాయని, అది మిమ్మల్ని చూస్తేనే అర్థమైందని నగేష్ ఈ సందర్భంగా మాధవ్ తో అన్నారు. ఆయనతోపాటు నక్కపల్లి బిజెపి మండల మాజీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఉన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు మంచి స్పందన



**అనకాపల్లి, జూలై 1, ప్రభాతవార్త**

పట్టణంలోని వేల్పులవీధి శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో బొద్దపు మాణిక్యం 85వ జయంతి సందర్భంగా బీ.ఎం.చారిటేబుల్ సంస్థ, 83వ డివిజన్ టీడీపీ ఇంచార్జీ బొద్దపు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బిమరశెట్టి రాంకీ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా బొద్దపు మాణిక్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలార్పించారు సుమారు 500 మంది పైగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్ వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఇరువురి అతిధులు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ భవాని (ఆర్థోపెటిక్), డాక్టర్ రమ్య (కార్డియాలజిస్ట్) , డాక్టర్ సరళ (కంటి స్పెషలేషన్), డాక్టర్ ధనలక్ష్మి (జనరల్), డాక్టర్ సంధ్య, డాక్టర్ కోమలి, డాక్టర్ సత్యనారాయణ, రాష్ట్ర ఎస్.సీ.కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, 80వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ మాధంశెట్టి నీలబాబు, 82వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, కర్రి బాబి, మరియు వేల్పుల వీధి గ్రామ పెద్దలు, కూటమి పార్టీ నాయకులు, బొద్దపు మాణిక్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎంపీపీ బోదుపు గోవిందు



**ఎలమంచిలి,జులై 1, ప్రభాతవార్త**

విజయవాడ తాడేపల్లి లోనే వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ బోదుపు గోవిందు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారని బోదుపు గోవింద్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**ఎలమంచిలి జూలై 01, ప్రభాతవార్త**

మండలంలోని గుండ్రుబిల్లి, పులపర్తి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఒకటో తేదీ ఉదయమే ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గత ప్రభుత్వం లాగా మాటలు చెప్పి తప్పించుకునే ప్రభుత్వం కాదని, ఏదైతే ప్రజలకు కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందో వాటిని అన్నిటిని అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సకాలంలో పింఛన్లు ఇస్తున్నామని ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం ఉచిత బస్సు కూడా ఆగస్టు 15 నుండి అమలులోకి వస్తుందని అన్నారు. తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉన్నా అమలు చేస్తున్నారని సంవత్సర కాలంలో ఎలమంచిలి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని యానాద్రి కాలువ ఎవరూ పట్టించుకోలేదని కూటమి అధికారంలోకి రాగానే మొట్టమొదటిగా యానాద్రి కాలువ పనులు ప్రారంభించామని, త్వరలోనే పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ ఇత్తం శెట్టి సన్యాసినాయుడు, జనసేన పార్టీ మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**ఎలమంచిలి ,జూలై01, ప్రభాతవార్త**

మండలం పులపర్తి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మంగళ ,బుధ వారముల లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . ఈ సందర్భంగా వ్యవసాయ అధికార్లు జాహ్నవి, మోహనరావు విత్తన శుద్ధి డెమో చేసి వాటి ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరు విత్తన శుద్ధి చేసుకొని చీడపీడల నుంచి విముక్తి కలిగి మంచి దిగుబడులు పొందాలని ఎటువంటి హానికర పురుగు తెగులు మందులు వాడకుండా జీవ నియంత్రణ ఎరువులు వాడి భూమినీ ఆరోగ్యవాంతముగా ఉంచి ప్రతి 3 పంటలు కి ఒకసారి మట్టి పరీక్షలు చేసి భూసార కార్డులు యొక్క ఉపయోగాలు రైతులకు వివరించి వాటి ఆధారముగా ఆహార పంటల ప్రాముఖ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు పాల్గొన్నారు


## రైతులకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే సుందరపు



**ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త**

నియోజవర్గంలో నీ అచ్యుతాపురం మండలం ఉప్పవరం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ సచివాలయం పరిధిలో వ్యవసాయ యంత్ర పరికరాల బ్యాంకులకు 80 శాతం రాయితీపై కిసాన్ డ్రోన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక సాంకేతిక ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్మన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వం అని అన్నారు. డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులు సులభతరం చేసుకుంటున్నారని అన్నారు రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు . రైతు దేశానికి వెన్నుముక లాంటి వారిని అన్నారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కసింకోట డిప్యూటీ తాసిల్దార్‌గా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**కసింకోట, జులై 1, ప్రభాతవార్త**

కసింకోట మండల డిప్యూటీ తాసిల్దార్‌గా జీవి రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. రామకృష్ణ ఎంతవరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే బదిలీలు ప్రక్రియలో కసింకోట డిప్యూటీ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు.

# ఘనంగా కొప్పిశెట్టి జన్మదిన వేడుకలు

### - క్రమశిక్షణ గలిగిన కార్యకర్త కొప్పిశెట్టి :హోంమంత్రి అనిత



**నక్కపల్లి ,ప్రభాతవార్త**

టిడిపిలో ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కనిపిస్తారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణలో జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. 52 కేజీల కేకును రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా వెంకటేష్ కట్ చేశారు. హోం మంత్రి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కొప్పిశెట్టి జన్మదిన వేడుకలకు పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల అభిమానులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్లు ,పాలు పంచిపెట్టారు.

ఈ జన్మదినోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పార్టీ సూచనలు మేరకు వెంకటేష్ క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడే వ్యక్తిని అన్నారు. పార్టీ కోసం కుటుంబాన్ని వదిలి ఎవరు అనుభవించలేని కష్టాన్ని అనుభవించి ఈనాడు పార్టీ కోసం నిలబడ్డాడు అంటే అది తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ అని, ఆ పార్టీలో పనిచేయాలని సంతోషమని ఆ సంతోషమే ఈనాడు నడిపిస్తుందని అన్నారు. వెంకటేష్ కి రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. కొప్పిశెట్టి వెంకటేష్ లాంటి కార్యకర్త నాయకుడు మనందరి మధ్య ఉండడం సంతోషంగా ఉందని అన్నారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలు అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, సర్వ మతాల పెద్దలు తోపాటు టిడిపి జిల్లా రాష్ట్ర నాయకులు లాలం కాసినాయుడు, వినోద్ రాజు, అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు ,చించెలుపు పద్దు, గోసల శ్రీకాంత్ ,అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు ,రెడ్డి వరహాలు, దార్ల కృష్ణ,పైలా లింగం నాయుడు, జనార్ధన్, జానకి, శ్రీను, కల్లేపల్లి చంద్రావతి, అడ్డూరి లోవరాజు, భూషణం, కక్కిరాల సురేష్, కొప్పిశెట్టి వీరబాబు ,నడిగట్ల వెంకటరమణ, నరేష్ ,మీసాల బాబులు, దేవరపు దొర, లోవరాజు ,అడ్డూరి పెద్ద, పచ్చిపులుసు నాగేశ్వరరావు, నున్న కాశీ విశ్వనాథ్ ,కొత్త శ్రీనివాసరావు, గుర్రం రామకృష్ణ, గొట్టివాడ బాబ్జి ,జనార్ధన్, రమాకుమారి ,వెలగా శ్రీనివాసరావు, కల్లేపల్లి వెంకటపతి రాజు, కుంచే మధు ,పొడగట్ల దివాణం, తూము రాజబాబు, వైబోయిన వెంకటరమణ,దేవర సత్యనారాయణ, తోపాటు కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/2/2025 12:56 AM Page 1



## పసికందును అమ్మేసిన తాత సీపీ ఆదేశాలతో తల్లి చెంతకు శిశువు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



కుమార్తె ప్రేమ వివాహం చేసుకోవడం ఇష్టం లేక ఆమెకు పుట్టిన బిడ్డను ఓ కసాయి తండ్రి అమ్మేశాడు. దీంతో ఆ బిడ్డ కోసం తల్లి తల్లడిల్లిపోయింది. విషయం పోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లడంతో కొద్ది గంటల్లోనే తల్లి చెంతకు పసికందును పోలీసులు చేర్చారు. వైజాగ్ అరకు ప్రాంతానికి చెందిన జాన్ బాబును అదే ప్రాంతానికి చెందిన పెట్టెల దివ్య స్వరూప(23) ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమ వ్యవహారం మొదటి నుంచి ఇష్టం లేని యువతి తండ్రి పి. శుక్ర ఇద్దరిని విడదీయడానికి అనేక ప్రయత్నాలు చేశాడు. ఈ తరుణంలో దివ్య స్వరూప గర్భవతి కాగా, ఏ విధంగానైనా యువతిని జాన్ బాబు నుండి వేరు చేయాలని తండ్రి కంచరపాలెం పరిధిలోని కైలాసపురంలో ఆమెను పురుడు పోయిస్తామని చెప్పి ఉంచారు. తర్వాత దివ్య స్వరూప కేజీహెచ్‌లో మగ బిడ్డకు జన్మనివ్వగా, తల్లి బిడ్డ కైలాసపురంలో ఉన్నప్పుడు బిడ్డకు పచ్చకామెర్లు వచ్చాయని, అనారోగ్యంగా ఉందని వైద్యం చేయించాలని చెప్పి దివ్యతో పలు పత్రాల్లో శుక్ర సంతకాలు చేయించాడు. అనంతరం తల్లిదండ్రులకు తెలియకుండా మగ బిడ్డను దత్తత పేరుతో అక్కయ్యపాలెం లోని ఓ కుటుంబానికి శుక్ర అమ్మేశాడు.



సిపి ఆదేశాలతో కొద్ది గంటల్లోనే తల్లి చెంతకు బిడ్డ... ఇదిలా ఉండగా తన బిడ్డను తండ్రి శుక్ర చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లాను చెప్పి పట్టుకు పోయాడని తల్లి దివ్య స్వరూప ఈ ఏడాది మే 29న కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు ఆమె తండ్రి శుక్రకు కాల్ చేశారు. దీంతో శుక్ర, ఓ న్యాయవాదిని వెంటపెట్టుకుని స్టేషన్ కు వచ్చి తన కుమార్తె, పసికందును అమ్మేసిందని అప్పటి సీఐ చంద్రశేఖర్, ఎస్సై రవికుమార్ కు కాగితాలు చూపించి వెళ్లిపోయారు. ఈ తరుణంలో సుమారు నెల రోజుల పాటు స్టేషన్ చుట్టూ తిరిగిన దివ్య స్వరూప, భర్త జాన్ బాబు తమకు న్యాయం జరగడం లేదని విషయాన్ని సిపి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సిపి, కంచరపాలెం ఇన్చార్జి సీఐ రవికుమార్ కు ఆదేశాలు జారీ చేయడంతో దర్యాప్తు చేపట్టి మూడు గంటల్లోనే బిడ్డ ఆచూకీ కనుగొని శిశు సంరక్షణ సిబ్బంది ద్వారా తల్లి తండ్రికి బిడ్డని అప్పగించారు. బిడ్డను తమకు క్షేమంగా అప్పగించిన పోలీస్ కమిషనర్, ఇన్చార్జి సీఐ రవికుమార్, పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం

**ఆరిలోవ, జులై 1, ప్రభాతవార్త**



జీవీఎంసీ 13వ వార్డు దినదయాళపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం గౌతమి గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జాము నుండే పంచామృత అభిషేకములు, పాలు పెరుగు సుగంధ ద్రవ్యములతో అభిషేకాలు, విశేష కుంకుమార్చనలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, మహిళా అధ్యక్షురాలు రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపల్లి బాలస్వామి తో పాటు తెదేపా నాయకులు కార్యకర్తలు అమ్మవారి ఆశీస్సులు పొంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ వేడుకల్లో వార్డ్ ప్రధాన కార్యదర్శి, గ్రామ అధ్యక్షులు యల్లమిల్లి సురేష్, ఆలయ కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, కోశాధికారి గనిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు. మరువరం 8వ తేదీన ఆలయ ప్రాంగణంలో సుమారు 3వేల మందికి పైగా అన్నసంతర్పణ జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

**విశాఖపట్నం, జూన్ 7 ప్రభాతవార్త**



ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల భాగస్వామ్యం ఉంటుందని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎం సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఆశీల్ మెట్ట లో గల ఓ హోటల్ లో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందమైన అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ పట్నం ఒకటని ఆ నగరంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పనిచేయడం తమ అదృష్టమని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాము చేసిన పనులకు తక్షణమే పరిష్కారం జరిగే బిల్లులు చెల్లింపులు ఆశిస్తున్నామని కానీ కొంత జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిలో తమ సొంత ఖర్చులు పెట్టైనా పనులు చేస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షులు పి వి వి నాగరాజు మాట్లాడుతూ గత 13 నెలల్లో 420 కోట్ల బకాయి ఇంకపోయిందని కనీసం సాధారణ నిధులనుంచైనా చెల్లిస్తే తమ కాంట్రాక్టర్లు నిత్యవసర ఖర్చులకు పనికొస్తాయని ఆయన చెప్పారు. గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ దాంట్లో చేసిన పనులకుగాను సుమారు 4.50 ఒట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడం బాధాకరమన్నారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు కు గ్రూపులు కింద పిలవడంతో వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని గతంలో లాగే చిన్న కాంట్రాక్టర్లకు గ్రూపులుగా లేకుండా చూడాలని ఆయన చెప్పారు. ఈ విషయంపై అసోసియేషన్ నుండి మేయర్ ను కలిసామని ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. జీవీఎంసీ మేయర్, కమిషనర్ మరింత చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతికి పాండ్రంగిలో పకడ్బందిగా ఏర్పాట్లు

**పద్మనాభం, జులై 1, ప్రభాతవార్త**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో ఈ నెల నాలుగవ తేదీన ప్రభుత్వ పరంగా నిర్వహించనున్న అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జిల్లా పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాండ్రంగి గ్రామంలో ఉన్న అల్లూరి జనన గృహం,సామాజిక వేదిక, కోనేరు, అసంపూర్తిగా ఉన్న అల్లూరి మ్యూజియంను పరిశీలించి ఉత్సవాల ఏర్పాట్లుపై అధికారులు, నాయకులతో సమీక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్లూరి జయంతి ఉత్సవాలకి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరుకానున్న సందర్భంగా నాలుగున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఉత్సవాలు జరగనున్నట్లు చెప్పారు. అయితే ఉత్సవాలు నిర్వహణపై చర్చ చేయాలని ఆయన కోరారు.అలాగే ఈ సంవత్సరం నవంబరులో భీమిలి ఉత్సవాలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పద్మనాభం మండలంలో ఉన్న అల్లూరి జన్మస్థలం పాండ్రంగి, పొట్నూరులో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విజయస్థూపం, పద్మనాభం ఉన్న రెండవ విజయరామరాజు సమాధి ప్రాంతం, పద్మనాభం వేంచేసిన అనంతపద్మనాభస్వామి ఆలయం, ఆనందపురం మండలం గుడిలోవ ఉన్న రంగనాథస్వామి ఆలయ ప్రాంతంను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతారని అన్నారు. అయితే పద్మనాభం, ఆనందపురం, భీమునిపట్నం మండలాలను జీవీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనలు త్వరలో కార్యరూపం దాల్చనున్నట్లు చెప్పారు.

## వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### - ఇద్దరు ఆర్గనైజర్లు..విటుడు అరెస్ట్

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



జనావాసాల మధ్య వ్యభిచార గృహాన్ని నడుపుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడి చేశారు.. పోలీసుల సమాచారం మేరకు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి రేసవానిపాలెంలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడులకు సమాచారం అందింది.. ఈ మేరకు ఆ గృహంపై దాడి నిర్వహించారు.. నిర్వాహకులు గిరిజా నాగలక్ష్మి,బాస రామకృష్ణ లతోపాటు విటుడు ,యువతి లను అదుపులోకి తీసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం వారిని 3 టౌన్ పోలీసులకు అప్పగించారు. నిర్వాహకుడు బాస రామకృష్ణ పై రౌడీషీట్ ఉన్నట్లు తెలుస్తుంది..

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**గాజువాక,జూలై 1,ప్రభాతవార్త**



అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు కూటమి ప్రభుత్వం అందుస్తుందని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 73వ వార్డు పరిధి గొంతినవాని పాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో భాగంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు చేతుల మీదుగా లబ్ది దారులకు పెన్షన్ ను అందజేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నేర్వేర్చేందుకు కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. ఆగష్టు నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,త్వరలోనే యువతకు నిరోద్యోగ భృతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించనున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీ దల్లి గోవింద్ , జోనల్ కమిషనర్ శ్రీ శేషాద్రి , నియోజకవర్గ సమానవ్యకర్త ప్రసాదుల శ్రీనివాస్,కూటమి నాయకులు,గ్రామపెద్దలు స్థానికలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమీషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్

**గాజువాక,జులై 1,ప్రభాతవార్త**



గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)నూతన కమిషనర్ కేతన్ గార్గ్ ను జీవీఎంసీ 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైయస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. జీవీఎంసీ కమీషనర్ ఛాంబర్లో మంగళవారంకలిసి వార్డులోనిపలుసమస్యలను ఆయనదృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే వార్డ్ పర్యటనకు వస్తామని,సమస్యలు పరిస్కారానికి కృషి చేస్తామని కమీషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తెలిపారు.

## డ్రైనేజీలో గల్లంతైన ఆటో డ్రైవర్ మృతదేహం లభ్యం

### - కేజీహెచ్ మార్చురీకి తరలించిన పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



బహిర్భూమికి వెళ్లి డ్రైనేజీలో ప్రమాదవశాత్తు పడిపోయి గల్లంతు అయిన ఆటో డ్రైవర్ మృతదేహం మధ్యాహ్నానికి లభించింది. దీంతో కేజీహెచ్ మార్చురీకి మృతదేహాన్ని పోలీసులు తరలించారు. కంచరపాలెం పరిధిలోని ఇందిరా నగర్ లో నివాసముంటున్న కట్ట వడ్డీ కాసులు (48) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉంటారు. అలాగే భార్య రుక్మిణితో పాటు స్క్రాప్ వ్యాపారం కూడా చేస్తూ ఉన్నట్టు కుటుంబ సభ్యులు చెప్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల సమయంలో నలందనగర్ జాతీయ రహదారి బ్రిడ్జి కింద ఉన్న డ్రైనేజీ పక్కన వడ్డీ కాసులు బహిర్భూమికి వెళ్లారు. తెల్లవారుజాము నుండి కుండపోతగా వర్షం కురుస్తూ ఉండడంతో ఒకసారిగా నీటి ప్రవాహం పెరిగింది. ప్రమాదం గమనించిన వడ్డీ కాసులు కేకలు వేయడంతో భార్య రుక్మిణి అక్కడికి చేరుకుని తన చున్నీని అందించింది. అప్పటికే వడ్డీ కాసులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి బ్రిడ్జి కింద డ్రైనేజీ లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న జీవీఎంసీ, ఫైర్, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జ్ఞానాపురం జోనల్ కమిషనర్ బీ రాము, అసిస్టెంట్ ఫైర్ డిస్టిక్ ఆఫీసర్ కెవిటీ ప్రసాద్, కంచరపాలెం ఇంచార్జి సిఐ రవికుమార్ కలిసి శానిటేషన్ సిబ్బంది జీవీఎంసీ ప్రోక్లైన్లలతో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారని తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు. గల్లంతైన ఆటో డ్రైవర్ విగతజీవిగా బయటపడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించి నసందీప్ మాథుర్

**విశాఖపట్నం, జులై 7 ప్రభాతవార్త**



దక్షిణ కోస్తా రైల్వే (ఎస్.సి.ఓ.ఆర్) జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1988 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్.ఎస్.ఈ(ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్)కేడర్‌కు చెందినవారు.సందీప్ మాథుర్ విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యే ముందు, రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డు లో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్‌గా విధులను నిర్వర్తిచేవారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

## వైస్ షర్మిలా స్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేస్తా

**విశాఖపట్నం, జూన్ 1 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీని పూర్వం వైపున తీసుకొచ్చేందుకు వైయస్ షర్మిల స్ఫూర్తితో మరింత బలోపేతం చేస్తానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ చైర్మన్ జి వి వి స్ కమలాకర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో. జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ చైర్మన్ జి వి వి స్ కమలాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నెల రోజులుగా పి సి సి అధ్యక్షురాలు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ బిడ్డ వై స్ షర్మిల ప్రతి జిల్లా లో కలిసి పర్యటించడం జరిగింది అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆమె స్ఫూర్తిగా తీసుకొని ఈ రోజు విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కాంగ్రెస్ నాయకులను అన్ని వార్డులో ఉన్న నాయకులు ను పార్టీ కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విధానాల ను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తున అరాచక పాలనను ప్రజలోకి తీసుకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రం లో వస్తె ప్రజలకు ప్రత్యేక హోదా వస్తుంది రాష్ట్ర అబివృద్ధి అవుతుంది అని తెలిపారు. పార్టీ పిసిసి అధ్యక్షురాలు ఆదేశాలు మేరకు ఎవరైనా కొత్తవారు పార్టీ లో చేరాలి అనుకుంటే వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వారిని పార్టీలో ప్రత్యేక స్థానం ఇస్తాను అని ఎవరైనా పార్టీలో చేరాలి అనుకుంటే ఆయన 9948778888 సంప్రదించాలి అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో డి సి సి వర్మ, పిసిసి జనరల్ సెక్రటరీ గాదం మహేశ్, కోఆర్డినేటర్స్ కె వి సూర్యనారాయణ, ప్రియాంక, వెంకటరమణ, రామకృష్ణ, రజియబెగం,సీనియర్ నాయకులు కస్తూరివెంకటరావు, చెన్న అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

**కసింకోట, జూలై 1, ప్రభాతవార్త**



మండలంలోని చరకాం పంచాయతి పరిధి లో మంగళవారం గుర్తుతెలియని మహిళా మృతదేహం కనిపించిందని కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 60 నుండి 70 సంవత్సరాల మధ్యగా ఉంటుందన్నారు. ఆమె మృతదేహం యొక్క వివరాలు చామనచాయ్ రంగు, పొడవు సుమారు 156 సెంటీమీటర్లు ఉంటుందని తెలిపారు. మహిళా మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరిచామని తెలిపారు. మహిళా మృతదేహం ఎవరిదో తెలిసినవారు, లేదా సంబంధిత సమాచారం ఉన్నవారు కశింకోట పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళ మృతదేహం ఆచూకీ తెలిసినవారు కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ9440796088, కశింకోట పోలీస్ స్టేషన్ రైటర్ 9493992223 ఫోన్ నెంబర్లకు సంపాదించాలని కోరారు.

## కొప్పిశెట్టి జన్మదిన వేడుకల్లో "ఇందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరి రవివర్మ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులందరికీ అందించాలి

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం,జూలై 1 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులందరికి ఒకటవ తేదీనే అందించే ప్రక్రియను పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్ 3, 18 వార్డులో ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందించారు. ముందుగా జీవీఎంసీ కమిషనర్ ఫిషర్ మాన్ కాలనీ నందు దివ్యాంగురాలైన చిడతా దాసమ్మకు 6 వేల రూపాయలను అందించి ,సమీపంలోనున్న దౌలపిల్లి నాగరత్నం, రాగతి చిట్టి అనే వితంతు మహిళలకు వితంతువు పింఛన్లను ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున స్వయంగా కమిషనర్ అందించారు. అందరికీ ఒకటవ తేదీనే పింఛన్లను అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ రాగతి చిట్టి అనే వితంతు మహిళతో మాట్లాడుతూ , ప్రతినెల అందుతున్న పింఛనుతో ఏం చేస్తున్నారని, అలాగే కుటుంబ సభ్యులు ఎంతమంది ఏం చదువుతున్నారని అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందించిన పింఛనును కుటుంబ అవసరాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని ఆమెకు సూచించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న సచివాలయ వార్డు కార్యదర్శులు, ఉద్యోగులు ఒకటవ తేదీ నాడే పింఛన్లను అందించే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని యూసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం సత్యవేణిని కమిషనర్ ఆదేశించారు.అనంతరం ఫిషర్ మాన్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పరిశీలించి, నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ జరగాలని, అపరిశుభ్ర ప్రదేశాల్లో వ్యర్థాలు ఉన్న ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని , వ్యర్థాలను సేకరించే వాహనాలు రాకపోకలు వివరాలను గమనించి వీధులలో, వార్డులలో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టేలా విధులు నిర్వహించాలని, రోడ్లపై నిర్మాణ కట్టడాల వ్యర్థాలను గమనించి వారి నుండి అపరాధ రుసుమును వసూలు చేయాలని సహాయక వైద్యాధికారి బి.ప్రసాదరావు ను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే.శివప్రసాద్, ఏపీడి రాము, సానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం జూలై 1 ప్రభాతవార్త**



విశాఖ నగరంలో జులై 9వ తేదీన జరగబోవు గిరి ప్రదక్షిణ కు జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం సంయుక్తంగా భక్తుల సౌకర్యార్థం నడక మార్గంలో కావలసిన ప్రతిపాదనలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అధికారులు, సింహాచలం దేవస్థానం ఈ ఓ, కార్యనిర్వహక ఇంజనీరు తో కలిసి లుంబిని పార్క్ బీచ్ ప్రాంతం నుండి వెంకోజి పాలెం, సీతమ్మధార, నరసింహ నగర్, మాధవధార మాధవ స్వామి దేవాలయం, నేషనల్ హైవే,ఎన్ ఎస్ టి ఎల్, లక్ష్మీ నగర్ , గోపాలపట్నం , సింహాచలం తొలి పావంచా పరిసరా ప్రాంతాలు, అడవివరం జంక్షన్, ముడసర్లోవ ,విశాలాక్షి నగర్,తెన్నేటి పార్క్ మీదుగా లుంబిని పార్క్ వరకు గిరి ప్రదక్షిణ నడక మార్గాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ విశాఖ నగరంలో జులై 9వ తేదీన అధిక సంఖ్యలో భక్తులు నడక మార్గంలో గిరి ప్రదక్షిణ లో పాల్గొంటున్నందున జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం చేపట్టవలసిన మౌలిక వసతులు ఏర్పాటు లపై అధికారులకు పలు సూచనలను చేశారు. ముఖ్యంగా లుంబిని పార్క్ బీచ్ ప్రాంతంలో స్నానపు వసతులను, మరుగుదొడ్లను ఏర్పాటుచేసి ఆ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. మార్గంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా అవసరమైన చోట రోడ్లపై బార్కేడ్లను ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులను, అవసరమగు డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని, మరీ ముఖ్యంగా నడక మార్గంలో ప్రధాన జంక్షన్ లో అధికంగా మరుగుదొడ్లను, సమృద్ధిగా నీటితో కూడిన డ్రమ్ములను, త్రాగునీటి పాయింట్లను, వైద్య శిబిరాలను,రాత్రిపూట కూడా భక్తులు నడక మార్గంలో వెళ్తున్నందున అవసరమగు చోట్ల కాంతివంతమైన లైట్లను, భక్తుల సౌకర్యార్థమై అవగాహన కొరకు సూచిత బోర్డులను, పబ్లిక్ అడ్రెస్సింగ్ మైక్ సిస్టం లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.గిరి ప్రదక్షణ నడక మార్గంలో భక్తుల సౌకర్యార్థమై నరసింహ నగర్ , ఎన్ ఎస్ టి ఎల్ నుండి లక్ష్మీ నగర్ మీదుగా గోపాలపట్నం వరకు, హనుమంతవాక జంక్షన్ వద్ద పూర్తి చేయవలసిన రోడ్లు అభివృద్ధి, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమగు విద్యుత్ స్తంభాల మార్పుకు ఏపీ ఈపీడీసీఎల్ వారితో సంప్రదించి పనులను పూర్తి చేయాలని సిసిపి ప్రభాకర్ రావు కు, ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నడక మార్గంలో పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులు నిర్విరామంగా జరపాలని , అవసరమగు మరుగుదొడ్లను, వైద్య శిబిరాలను, త్రాగునీటిని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవి ను కమిషనర్ ఆదేశించారు.గిరి ప్రదక్షిణ భక్తుల నడకమార్గానికి సంబంధించి జీవీఎంసీ అవసరమగు చోట్ల మౌలిక సదుపాయాలను ఏర్పాటును చేస్తుందని, మిగిలిన అవసరమగు సదుపాయాలను, ఏర్పాట్లను సింహాచలం దేవస్థానం ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి జీవీఎంసీ అధికారుల సమన్వయంతో ప్రణాళికలను, ప్రతిపాదనలను చేపట్టాలని సింహాచలం దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. త్రినాధరావుకు , కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ్.వి.రమణకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కె. శివప్రసాద్, బి. రాము, బి. హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు పి వి వి సత్యనారాయణ రాజు,సంపత్ కుమార్ , కె.శ్రీనివాసరావు, సిపి మీనా కుమారి, డిసిపిలు ,ఎసిపిలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్

**విశాఖపట్నం జూలై 1, ప్రభాతవార్త**



ప్రభాతవావృద్ధులు, దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లను వారి ఇంటి వద్దకే అందిస్తున్నారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని రాజు చెరువు ప్రాంతంలో వృద్ధులు, దివ్యాంగులకు అందించే సామాజిక పింఛన్లను నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, పేద ప్రజల అద్భుతయానికి నిరంతరం పాటుపడుతుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ వాల్‌ను పరిశీలించిన నగర మేయర్

**విశాఖపట్నం జూలై 1 ప్రభాతవార్త**



నగరంలో వర్షాలు కురుస్తున్నందున కొండ ప్రాంతాలలోని రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 4వ జోన్ 28వ వార్డు లైన్స్ క్లబ్ ఎదురుగా జై సంతోషిమాత కాలనీ లోని కొండవాలు ప్రాంతంలో ఉన్న రిటర్నింగ్ వాల్ నుండి సమీపం లో నున్న అపార్టుమెంట్ పార్కింగు ప్రదేశం లోనికి చిమ్ముతున్న వర్షపు నీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంతాలలో ఉన్న రిటర్నింగ్ వాల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అలాగే జై సంతోషిమాత కాలనీ కొండవాలు ప్రాంతంలో ఉన్నందున అక్కడ ఒక అపార్టుమెంట్ పార్కింగు ప్రాంతం లోనికి రిటైనింగ్ వాల్ వర్షపు నీరు లీకై వస్తున్నందున, ఆ రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని, వర్షపు నీరు వలన అక్కడ వున్న కాలువలు పొంగిపొర్లకుండా వాటికి మరమ్మతులు చేపట్టాలని, కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, భూగర్భ డ్రైనేజీ లోని మురుగు పొంగు పొర్లకుండా ఎప్పటికప్పుడు నాళాలను శుభ్రం చేయాలన్నారు. వర్షాలు విరివిరిగా పడుతున్నందున వర్షపు నీరు నిల్వ ఉన్నందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని అందుకు ఎప్పటికప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా కాలువలను సుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, పి.వి.వి. సత్యనారాయణ రాజు, ఇతర అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ దుకాణంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి - 16 మద్యం సీసాలు స్వాధీనం

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**

కిల్లి దుకాణంలో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్కోఫ్చర్స్ పోలీసులు దాడి చేశారు.. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిటీ నగర్, ఎస్సీ కాలనీలోనీ బెల్ట్ షాప్ పై టాస్కోఫ్చర్స్ పోలీసులు మంగళవారం దాడి చేశారు.. ఈ మేరకు 16 మద్యం సేసాలను స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం బెల్ట్ షాపు నిర్వాహకులను భీమిలి పోలీసులకు అప్పగించారు..

## అభివృద్ధి, సంక్షేమం దిశగా 'కూటమి' ప్రభుత్వం: ప్రభుత్వ విప్ జగదేశ్వరి

**కురుపాం, జూలై 1, ప్రభాతవార్త ;** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం దిశగానే ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ లో జగదీశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎమ్మార్వో శేఖర్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కొత్తవలస మాజీ సర్పంచ్ కడ్రక కృష్ణారావు, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నాయకులు దాసు, ధర్మారావు, రంజిత్, అనిల్, బలరాం, జానకి, సీతారాం, రమేష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యులకు 'వాసవీ' సన్మానం

**చీపురుపల్లి,జూలై 1, ప్రభాతవార్త ;** డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం నాడు చీపురుపల్లి లో వాసవి క్లబ్ వనిత ఉమెన్ ఎంపైర్ ప్రెసిడెంట్ వి ఎన్ కే సి ఎఫ్ వి సంతోషి ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. చీపురుపల్లి లో వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్ పల్ల వెంకయ్య ఎంబిబిఎస్, డి సి హచ్,, డాక్టర్ తులసి మా లక్ష్మి ఎంబిబిఎస్ లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతినెల 5వ తారీఖున తమ హాస్పిటల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితలు ట్రెజరర్ శ్రీదేవి, క్లబ్బు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడు మాధవ్‌కు జనసేన నేత 'కోట్ల' అభినందన

**గరివిడి జూలై,1 ప్రభాతవార్త:** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గా పి వి ఎన్ మాధవ్ ఎన్నికవడం పట్ల ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ కోట్ల కృష్ణ హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలు పై అలుపెరుగని పోరాటం చేసి,ఎందరో విద్యార్థుల కు స్ఫూర్తి దాతగా నిలిచి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు.ఏ బి వి పి లో క్రమశిక్షణ, ఓర్పు, సహనం,నిజాయితీ కి నిలువుటద్దం గా నిలిచి ఉన్నత నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకొని అంచెలంచెలుగా అధ్యక్ష స్థానాన్ని అధిరోహించడం ముదావహం అని కోట్ల కృష్ణ పేర్కొన్నారు.

## బాబు బూటకపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం: మాజీ ఎమ్మెల్యే నరసయ్య

**గజపతినగరం, జూలై 1, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన బూటకపు హామీలను తమ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళుతుందని, ఇందుకు వైకాపా అధిష్ఠానం కార్యాచరణ రూపొందించిందని మాజీ శాసనసభ్యుడు బొత్స అప్పల



నరసయ్య తెలిపారు. మంగళ వారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 'బాబు ష్యూరిటీ ..మోసం గ్యారెంటీ' పేరిట నాలుగు విడతలుగా ప్రజల్లోకి వెళ్లి, కూటమి ప్రభుత్వ మోస పూరిత హామీలపై ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. ఇందుకు సంధించి ఈ నెల మూడో తేదీన జిల్లా కేంద్రంలోని పూల్ బాగ్లో గల జగన్నాథ ఫంక్షన్ హాల్ లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నామన్నారు. అలాగే నాలుగు నుంచి 12 తేదీల్లో నియోజకవర్గం కేంద్రాల్లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాలు చేపడతామని, ఏడో తేదీన గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి విస్తృతస్థాయి సమావేశం స్థానిక బెల్లాన కన్వెన్షన్ లో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 20 తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వైకాపా నాయకులు మంత్రి అప్పలనాయుడు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, కర్రి రామ్ నాయుడు, గేదెల ఈశ్వరరావు, గేదెల జగదీష్, ఫణీంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

**మక్కువ, జూలై 1, ప్రభాతవార్త:** మండలంలో కన్నంపేట గ్రామములో పారిశుధ్యం పరిశీలన కన్నంపేట గ్రామములో పారిశుధ్యం పనులు త్రాగు నీరు ట్యాంక్ క్లోరినేషన్ పనులను డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ , ఆర్డబ్ల్యూఎస్ డీఈ పిఎంకె రెడ్డి మరియు ఆర్డబ్ల్యూఎస్ సహాయక ఇంజినీర్ ఎస్ ఎల్ వి జోగా రావు నాయుడు పరిశీలించారు. అనంతరం మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హరి కిష్ణ అద్వార్యములో గ్రామములో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి పిల్లలను వైద్యాధికారి తనిఖీ చేశారు.

## 'ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు'

**గజపతినగరం, జూలై 1, ప్రభాతవార్త:** వరి సాగు లో రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి పి. కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముచ్చెర్ల, జిన్నాం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక పద్ధతుల్లో వరి సాగు చేసే విధానాలు వివరించారు. సీడ్ డ్రిల్ల్ తో నేరుగా విత్తనం, ఎరువులు కలిపి ఒకేసారి వేయటం వల్ల దమ్ము ఖర్చు, నారు పెంచటం, నారు పీకటం, ఉడుపు ఖర్చులు రైతుకు ఆదా అవుతుందన్నారు.

## 'చెవిలో పువ్వు'తో ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

**నెల్లిమర్ల, జూలై 1, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, నాన్ పిహెచ్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( సిఐటియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు మంగళవారం చెవిలో పువ్వుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నామని నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాద్ కి సమ్మె నోటీసు అందజేశారు. యూనియన్ గ్రామ కమిటీ సభ్యులు ఏ. జగన్మోహన్ రావు, శేఖర్, శ్రీను, పైడిరాజు, బాబూరావు, హరిబాబు, దుర్గా రావు , తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన జిల్లా వైకాపా కోఆప్షన్ సభ్యుడు


**కురుపాం, జూలై 1, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయం వద్ద జిల్లా కో ఆప్షన్ సభ్యుడు షేక్ నిసార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర జాయింట్ కార్యదర్శిగా మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజ్, మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ఆశీస్సులతో పదవి ఇచ్చినందుకు తాడేపల్లి గూడెంలో యువజన విభాగం సమావేశంలో పాల్గొన్నాని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కలిసి కురుపాం నియోజకవర్గంలో సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్చి ఆయన దృష్టికి తీసుకువెళ్లాన్నారు. కార్యకర్తలందరికి కలుపుకుని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని జగన్ సూచించారన్నారు.

## బదిలీ సందర్భంగా ఘన సత్కారం

**నరసన్నపేట,జూలై 1, ప్రభాతవార్త :** మండలంలోని ఎంపీపీ స్కూల్ పోడవరం లో 8 సంవత్సరాలు పనిచేసిన రాజావు దమయంతి బదిలీపై వి ఎన్ పురం వెళ్లారు. ఈ సందర్భంగా మొదట పని చేసిన పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దమయంతికి ఘనంగా దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్య క్రమానికి సభాధ్యక్షులుగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ మండల సెక్రెటరీ ఆదినారాయణ గౌరవాధ్యక్షులు భూషణ్ రావు, ఉపాధ్యాయుని జగతి ప్రభ, ఉపాధ్యాయులు ఉంకుల అప్పారావు, గెడ్డవానిపేట, గోకయ్య వలస, ముద్దాడ పేట,అల్లాడిపేట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హాస్టళ్లలో పారిశుద్ధ్య పనులు



**జలుమూరు,జూలై 1, ప్రభాతవార్త :** మండలంలోని కేజీబీవీ, ఎస్సీ, బిసి హాస్టల్స్ ను, కరవంజి మోడల్ స్కూల్ హాస్టల్లో పరిశుభ్రతలో భాగంగా స్ప్రేను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జలుమూరు వైద్యాధికారిణి జి సుజాత ఆదేశాల మేరకు నిర్వహించారు. మలేరియా, డెంగ్యు తదితర విష జ్వరాలు ,వ్యాధులు ప్రబలకుండా ఈ కార్యక్రమం నిర్వహించారు. బిటీడీవి సహకారంతో సబ్ యూనిట్ అధికారి కే శ్రీనివాసరావు, హెచ్ ఎస్ చిన్న రాజులు, హెచ్ ఎ జె చిన్నారావు, ఏఎన్ఎం లక్ష్మీబాయి, ఎం ఎల్ హెచ్ పి శ్రావణి, ఎం టి ఎస్. బి సింహాచలం పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ పిఓగా నాగమణి

**చీపురుపల్లి, జూలై 1, ప్రభాతవార్త:** చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణిగా పి నాగమణి బాధ్యతలు చేపట్టారు. గతంలో చీపురుపల్లి ప్రాజెక్ట్ అధికారిణిగా పనిచేసిన ఆమె గజపతినగరం బదిలీపై వెళ్లగా గజపతినగరం నుండి నాగమణి చీపురుపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

## పత్తి పంటపై రైతులకు అవగాహన

**దత్తిరాజేరు, జూలై 1, ప్రభాతవార్త:** వరి నారు మడులు, ప్రతి పంటలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని గజపతి నగరం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ నిర్మల జ్యోతి తెలిపారు. మండలంలోని తాడేందువలస మరడాం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పంటలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో ఏ డి ఏ మాట్లాడుతూ పత్తి పంట ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవలసిన చేయవలసిన ఎరువులు ఎలా వాడాలని రైతులకు తెలిపారు. ఎకరా పత్తి పొలానికి 50 కేజీలు డిఏపి 100 కేజీలు యూరియా 40 కేజీలు పొటాష్ వాడాలన్నారు కొలు రైతులకు విత్తనాలు ఎరువులు పంట రుణాలు ఇస్తామన్నారు. డి ఆర్ ఏ ఓ గోవిందమ్మ ఎంఏఓ ఏఈఓ లీలా కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా హామీలను నెరవేరుస్తున్నాం: ఎమ్మెల్యే లలితకుమారి

**శృంగవరపుకోట, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎస్.కోటలోని కోట వీధిలో వృద్ధుల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా 68లక్షల పెన్షన్లు అందిస్తున్నామన్నారు.ఒకప్పుడు 200రూపాయల పెన్షన్లు ఉంటే అది రెండు వేలు చేశామని గత వైసీపీ ప్రభుత్వం నాలుగు దఫాలుగా ఇస్తూ మూడు వేలు చేసిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు అందిస్తూ వృద్ధులను ఆదుకుంటున్నామని తెలిపారు.అలాగే దివ్యాంగుల పెన్షన్లు మూడు వేల నుంచి ఆరు వేలకు పెంచామని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ రమణాజీ,పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్,టీడీపీ నాయకులు కె.వాసు,పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**నెల్లిమర్ల, జూలై 1, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పూసపాటిరేగ మండలం చౌడవాడ గ్రామానికి చెందిన కొణతాల ఆసిరితల్లి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 37,100 రూపాయిల ఆర్థిక సాయం చెక్కు ను బాధితుడికి పోలిపల్లి గ్రామంలో మంగళవారం ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపులేటి శ్రీనివాస్ రావు , మొంగం మోహన్ రావు , రాజాగిరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మా నివాసంలో సమావేశాలను అడ్డుకోవద్దు : కలెక్టర్‌కు ఎమ్మెల్సీ రఘురాజు లేఖ

**శృంగవరపుకోట, జూలై 1, ప్రభాతవార్త:** మండలంలోని బొడ్డవరలో తన నివాసానికి సమస్యలు చెప్పుకోవడం కోసం వస్తున్న జిందాల్ భూనిర్వాసితులను అడ్డుకోవద్దని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కలెక్టర్ బీఆర్.అంబేద్కర్ కు మర్యాద పూర్వకంగా లేఖ రాశారు.గత వారం రోజులుగా సమస్యలను పరిష్కారించాలని కోరుతూ జిందాల్ భూనిర్వాసితులు ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అదేవిధంగా తన నివాసానికి వచ్చి నన్ను ఆశ్రయించి సమస్యలు పరిష్కరించాలని మాకు అండగా నిలవాలని కోరుతున్నారని వారికి మద్దతు తెలియజేస్తున్నానని తెలిపారు.అయితే ఒకరోజు ధర్నా నిరసన కార్యక్రమానికి అనుమతించారని ఆతరువాత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ధర్నా నిరసన కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.మేము మాభునిర్వాసితులు సమస్యలు పరిష్కరించే వరకు శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు చేసేందుకు అనుమతించాలని కోరుతున్నామని కలెక్టర్ కు రాసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు మునిసిపల్ చైర్మన్ భూమి పూజ

**బొబ్బిలి. జూలై 1, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. మంగళవారం స్థానిక మూడో వార్డులో 10.60 లక్షలతో సిసి రోడ్డు కు. 25



వార్డు సాయి నగర్ కాలనీ 4.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు కల్వర్టు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. 19వ వార్డు మూడు లక్షలతో కల్వర్టు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. కమిషనర్ ఎల్ రామలక్ష్మి, డి ఈ కిరణ్ కుమార్ ఏ ఈ గుప్తా ఏ ఈ కోటేశ్వరరావు లకు ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు

## గిరిజన గ్రామాల్లో లింక్ రోడ్లు నిర్మాణాలకు రూ.20 కోట్ల నిధుల మంజూరు

**పాచిపెంట, జూలై 1,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం పెద్దవలస పంచాయతీ, తెట్టేడు వలస గిరిజన గ్రామంలో వికలాంగులకు వృద్ధులకు, పింఛన్లు పంపిణీ, కార్యక్రమంలో ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్, జన్ని లావణ్య అధ్యక్షతని సభ నిర్వహించారు. సభలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఒకవైపు అభివృద్ధికి మరోవైపు సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ పాలన కొనసాగుతుందన్నారు. అలాగే సమస్య వచ్చినా, నిర్భయంగా తన వద్దకు రావచ్చని ఈ సమస్యను పరిష్కరించే దిశగా తన వంతు సహాయం చేస్తానని ఆమె గిరిజనులకు భరోసా ఇచ్చారు. ఏ ఎం సి చైర్మన్ ఎం సూర్యనారాయణ, మండల టిడిపి ప్రచార కార్యదర్శి, జి యుగంధర్ఎంపీడీవో బీవిజే పాత్రో, మండల టిడిపి నాయకులు పూసర్ల నర్సింగరావు, చల్ల కనక, కొరిపిల్లి సురేష్, సర్పంచ్ ప్రతినిధి కే పోలినాయుడు , ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, పెద్ద వలస మాజీ సర్పంచ్ లక్ష్మి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.'

## 'ఎన్నికల్లో గెలుపు వెనుక కార్యకర్తల కష్టం ఉంది'

**కొత్తవలస, జూలై 1, ప్రభాతవార్త ;** కొత్తవలస మండలం తుమ్మికాపల్లి గ్రామంలోని కళ్యాణ మండపంలో కొత్తవలస మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది..ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీ భరత్,..ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి.. ..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సత్యనారాయణ ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శులు ఇందుకూరి సుధారాణి,రాయవరపు చంద్ర శేఖర్ పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా చొక్కాకుల మలు నాయుడు, ఉపాధ్యక్షులుగా తూర్పాటి ఆదిబాబులతో పాటు సభ్యులతో ఎమ్మెల్యే, ఎంపీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతం జరిగిన సభలో ప్రతినిధులు మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, గొరపల్లి రవి, గొంప వెంకటరావు,మల్లు నాయుడు,గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ,వెలమ కార్పొరేషన్ చైర్మన్ మాకిరెడ్డి శ్రీ లక్ష్మి, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి నేతల అభినందన



**కోటబొమ్మాలి, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కోటబొమ్మాలి మండల బిజెపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు ఆయనను విజయవాడలోని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నంరాజు వలసలో 'పొలం పిలుస్తోంది' నిర్వహణ

**సాలూరు, జూలై 1, ప్రభాతవార్త :** సాలూరు మండలం అన్నంరాజు వలస, మామిడి పల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి కె.శిరీషా ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహిం చారు.మంగళవారం ఉదయం సిబ్బందితో ఆ గ్రామాల కు వెళ్లి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నారుమళ్లు వేసి అలాగే బాగా దుక్కిదున్ని పశువులు గెత్తాం వేసుకుని నీరు నిలబడకుండా ఏర్పాటు చేసి విత్తనాలు జల్లు కోవాలన్నారు. ఏఈవోలు శ్రీను, తిరుపతిరావు,విఏఏ సంధ్యా,రైతులు పాల్గొన్నారు.

## 'ఖాతాదారులందరూ ప్రభుత్వ బీమాను సద్వినియోగం చేసుకోవాలి'

**గుర్ల, జూలై 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష బీమా పథకాలను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని లీడ్ బ్యాంక్(స్టేట్ బ్యాంక్) మేనేజర్ వివి రమణమూర్తి, డీసీసీబీ జనరల్ మేనేజర్ కెవివిఆర్ఎన్ సత్యనారాయణ సూచించారు.మంగళవారం ఆనందపురం గ్రామంలో జన సురక్ష పథకాలపై గ్రామస్తులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల్లో బ్యాంక్ ఖాతాదారులు చేరాలన్నారు.ఎవరైనా మోసానికి గురైతే 1930 నంబరుకు కాల్ చెయ్యాలని చెప్పారు. గుర్ల సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ హరికేశవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏ శ్రీనివాస నాయుడు, గ్రామ సర్పంచ్ మీసాల సత్యవతి, గ్రామస్తులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా

**రామభద్రపురం, జూలై 1, ప్రభాతవార్త:** డ్రంక్ అండ్ డ్రైవ్ పై నిరంతరం నిఘా ఉంచుతూ వాహనాలు తనిఖీ చేస్తునట్టు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుడిన వ్యక్తులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ ఐ మాట్లాడుతూ యువత మద్యానికి బానిస అయ్యి వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని, ఏవరైతే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడతారో వారికి రూ.10,000 జరిమానా, కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.కాగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన వ్యక్తికి ఈరోజు సాలూరు మేజిస్ట్రేట్ పదివేలు జరిమానా వేశారు.

## టిడిపి మండల అధ్యక్షునిగా గూడెపు యుగంధర్ ఏకగ్రీవం

**పాచిపెంట,జూలై1, ప్రభాతవార్త ;** మండల టీడీపీ అధ్యక్షుడిగా గూడెపు యుగంధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి పాచిపెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడికి,మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలుపుతూ అదే విధంగా,ఏకగ్రీవంగా ఎంపిక కు సహకరించిన మండల స్థాయి నాయకులతో పాటు కార్యకర్తలకు అందరకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేసి కార్యకర్తల వెంట ఎల్లప్పుడూ ఉంటానని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యులు పీ ఉమామహేశ్వరరావు, చల్ల కనక ,దండి మోహన్ రావు, మిర్తి వలస పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలినాయుడు, ఎం, మజ్జే రావు అలజంగి సీతారాం గంట భాస్కరరావు పంటల భాస్కరరావు ఆకులు శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

## ఆర్ఐగా రామ్ కుమార్ బాధ్యతల స్వీకారం

**మెరకముడిదాం, జూలై 1, ప్రభాతవార్త:** మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా డి. రామ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చీపురుపల్లి నుండి మెరకముడిదాం మండలానికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ని తాహ సిల్దార్ సులోచన రాణితో పాటు రెవిన్యూ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు

# విజయనగరం వార్త
# పార్వతీపురం మన్యం

## జవాన్ కుటుంబానికి మంత్రి లోకేష్ భరోసా

**కోటబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త :** మండలం చిన్నసాన గ్రామానికి చెందిన రొక్కం కరుణాకర్, రొక్కం వరప్రసాద్ లు తమ సొంత భూమిని స్థానిక వైకాపా నాయకుల అండతో దౌర్జన్యంగా స్వాదీనం చేసుకొని సాగుచేస్తున్నారని, దీనిపై ప్రశ్నించిన తమ తల్లిదండ్రులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని, తాను విధినిర్వహణలో భాగంగా జమ్ముకాశ్మీర్లో ఉంటున్నానని, తన కుటుంబానికి అండగా ఉండి, తమ భూములను తమకు ఇప్పించాలని ఆదే గ్రామానికి చెం దిన ఎస్ఎస్ఎఫ్ జవాన్ రొక్కం అశోక్ కుమార్ సామాజిక మాద్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాఖామంత్రి నారా లోకేష్లకు పోస్టు చేసి విన్నవించుకున్నాడు. దీనికి మంత్రి లోకేష్ వెంటనే స్పందించి దేశం కోసం మీరు చేసిన సేవకు, త్యాగానికి సెల్యూట్ అంటూ మీ తల్లిదండ్రులకు రక్షణ కల్పించి, మీ భూములకు అండగా ఉంటామని, అధికారులకు మీ గ్రామానికి పంపించి మీ కుటుంబానికి న్యాయం చేస్తానని సమాధానమిచ్చారు.ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు మేరకు సోమవారం రాత్రి చిన్నసాన గ్రామానికి వెళ్ళి జవాన్ తల్లిదండ్రులతో మాట్లాడి వారి పిర్యాదులు రికార్డును చేశామని, వాటిని మా పై అధికారు అందజేస్తామని స్థానిక తహసీల్దార్ తెలిపారు. అలాగే స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్ళి జవాన్ తల్లిదండ్రులతో మాట్లాడి, సంబందిత పొలాన్ని గ్రామస్థులతో కలిసి పరిశీలించారు.

## 'అంగన్వాడీలు బలోపేతం కావాలి'



**పార్వతీపురం, జూలై 1, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న మౌలిక వసతులు, బలవర్ధకమైన ఆహారం, నాణ్యమైన విద్యతో బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా మండలంలోని అడ్డాపుశీల వద్ద గల అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ తనిఖీ చేసారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు నూతన పర్నిచరును పంపిణీ చేయడంతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించామన్నారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలుచేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. స్త్రీనిధి నుంచి రూ.1,10,000 రుణాన్ని పొంది, కొంత మొత్తాన్ని వెచ్చించి వస్త్ర వ్యాపారాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కళావెంకట్రావు జన్మదిన వేడుకలు

**చీపురుపల్లి, జూలై 1, ప్రభాతవార్త:** చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి గరివిడి మెరకముడిదాం,గుర్ల మండలాలకు



చెందిన నాయకులు అభిమానులు భారీ ఎత్తున సుమారు 1,000 ద్విచక్ర వాహనాలతో చీపురుపల్లి నుండి గరివిడి మండలం కాపు సంఘం జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కళా వెంకట్రావుకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో చీపురుపల్లి మీదుగా గరివిడి శివార్లలో గల గల ఫంక్షన్ హాల్ వద్దకు భారీ ర్యాలీగా తీసుకెళ్లి అభిమానులు కార్యకర్తలు కేకులు కట్ చేయించి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు కళా వెంకట్రావును దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. చీపురుపల్లి డిఎస్పి రాఘవులు సారథ్యంలో సిఐఎస్ శంకరరావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, గరివిడి ఎస్ఐ, గొర్ల ఎస్సై, బుదరాయవలస ఎస్సై పోలీస్ సిబ్బంది కళా వెంకట్రావుకి ఘనంగా స్వాగతం కలిపి పుష్పగుచ్చంతోపాటు పాటు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల నాయకులు రౌతు కామనాయుడు దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, విసనగిరి శ్రీనివాసరావు నారాయణరావు, ముల్లు రమణ, గరివిడి మండలం నాయకులు పైల బలరాం, హరిపాక సురేష్, మేరకు ముడుదాం గొర్ల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి పింఛన్ అందజేత

**మెరకముడిదాం, జూలై 1 ప్రభాతవార్త:** మండలంలో భీమవరం గ్రామానికి చెందిన పాలవలస గంగ కిడ్నీ సమస్యతో గత కొన్నేళ్లుగా బాధపడుతోంది. పలుమార్లు డయాలసిస్ చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన పదివేల రూపాయలను మంగళవారం నాయకులు ఆమెకు అందచేశారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తమకు ఈ 10,000 పింఛను డయాలసిస్ కు దోహదపడుతుందని ఆమె భర్త వెంకన్న వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి కొనిసి దాలి నాయుడు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉత్తరవెల్లి సింహాచలం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు మీసాల తవిటి నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు .

## పేకాటరాయుళ్ల అరెస్ట్: నగదు స్వాధీనం

**సాలూరు, జూలై 1, ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్న వారిని అరెస్టు చేశామని టౌన్ సీఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. సమాచారం మేరకు ఎరుకల వీధి ఇంకా దాసర సన్యాసిరావు ఇంటి వెనకాల బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్న 13 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసామన్నారు అంతేకాకుండా వారి వద్ద నుండి 23 వేల 800 వందలు నగదు అలాగే పేకల ను సీజ్ చేసామన్నారు. కేసు నమోదు చేసామని సీఐ అప్పలనాయుడు తెలియజేశారు.

## ఖరీఫ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన

**లక్కవరపుకోట,జూలై 1, ప్రభాతవార్త:** మండలంలోని గంగుబూడి తామరాపల్లి గ్రామా లలో మంగళవారం పొలంపిలుస్తోంది..లో ఎల్ కోట మండల వ్యవసాయ అధికారి హరి కృష్ణ పాల్గొన్నారు. సహాయకులు, వెటర్నరీ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణం బాధ్యత నాదే : ఎమ్మెల్సీ రఘురాజు

**శృంగవరపుకోట, జూలై 1, ప్రభాత వార్త:** ఎస్.కోటలో గ్రంథా లయ భవన నిర్మాణానికి పూర్తిగా బాధ్యతలు తీసుకుంటానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్ అభ్యర్థన మేరకు శిధిలావస్తులో ఉన్న గ్రంథాలయాన్ని సోమవారం పరిశీలించారు.భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. త్వరలోనే గ్రంథాలయ భవన నిర్మాణానికి బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయనకు గ్రంథాలయ అధికారి శ్రీధర్,పాఠకులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**
రీజనల్ కార్యాలయం, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం

**ఋణగ్రహీతలు కొరకు సంక్షిప్త డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టంగా పరిగణించబడును)

1) 1) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస డి నెం.19-161, స్వతంత్ర నగర్, రేషన్ డిపో దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530048.
2) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : కె. శ్రీనివాసరావు, నివాస డి నెం.19-161, స్వతంత్ర నగర్, రేషన్ డిపో దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530048.
3) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస ఇంటి నెం.4-191, తులసి నగర్, యలమంచిలి, యలమంచిలి మండలం, విశాఖపట్నం-531055.
4) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు, నివాస ఇంటి నెం.4-191. తులసి నగర్, యలమంచిలి, యలమంచిలి మండలం, విశాఖపట్నం-531055.
5) శ్రీ కొప్పాక శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి శెట్టి, నివాస ప్లాట్ నెం.104 & 105, అక్షిత లేఅవుట్, జొన్నాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం-533233.
6) శ్రీమతి కొప్పాక సంతోషి, భర్త : శ్రీనివాసరావు, నివాస ప్లాట్ నెం.104 & 105, అక్షిత లేఅవుట్, జొన్నాడ గ్రామం, డెంకాడ మండలం, విజయనగరం-533233.

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెం.: HL A/c No.73181465241 & Top-Up A/c No.73181465354
3) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.05.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.71,27,595/- మరియు రూ.3,10,309/- మరియు తేది.06.06.2025 నాటి నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను. ఒప్పందపూర్వక వడ్డీ రేటు తోసూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి.
4) డిమాండు నోటీసు తేది : 05.06.2025 ఎన్పిఏ తేది : 29.05.2025

షెడ్యూల్-"సి" : విజయనగరం జిల్లా & భోగాపురం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, డెంకాడ మండలం, జొన్నాడ గ్రామం & గ్రామ పంచాయితీ యొక్క సర్వే నెం.24/26, 24/26P ప్రకారం మొత్తం విస్తీర్ణం 180 చ॥గ॥లులోని అక్షిత లే-అవుట్ (LP No.101/2015) నందు ప్లాట్ నెం.104, 105 వద్ద ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. ప్లాట్ నెం.105 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు). విస్తీర్ణం 90 చ॥గ॥లు (22.78 చ॥మీ॥లు) ప్లాట్ నెం.104 యొక్క కొలతలు : తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 45 అ॥లు (13.716 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం పడమర వైపున : 18 అ॥లు (5.486 మీ॥లు). విస్తీర్ణం 90 చ॥గ॥లు (22.78 చ॥మీ॥లు). హద్దులు : తూర్పు : 30 అ॥లు BT రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.103, పడమర : ఇతరు భూమి, ఉత్తరం : ప్లాట్ నెం.106.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (పూర్వం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్), కంటోన్మెంట్ బ్రాంచ్ వారి నుండి ఇంటి ఋణాలు పొంది ఉన్నారు. సదరు ఇంటి ఋణమునకు వారి పేర్ల ఎదుట తెలిపిన పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి ఋణము సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. అందుచే మీరు తనఖా పెట్టిన ఆస్తులపై చర్యలు తీసికొనుట కొరకు బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదుల యందు ఋణగ్రహీతలు పైన తెలిపిన చిరునామాలో లేనందున మాకు తిరిగి వచ్చినవి కావున ఈ పత్రికా మూలముగా మీకు ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న బకాయి మొత్తములను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 05.06.2025
స్థలం : విజయనగరం
సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

## భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటాఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేసినట్లు చెప్పారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతిచట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు పోడు వారిగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు చెప్పారు. సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టుకేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్‌తో తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతు న్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్ధ పూరితమైన ఆర్ఓఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామన్నారు. కింది నుంచి పైస్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యలపరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలోవారికి ఎటువంటి అసౌకర్యం లేకుండాచూడాలని, అంకిత భావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

# బి కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు ఎఐవైఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మేనేజ్‌మెంట్ కోటా(బి కేటగిరి) సీట్లను అమ్ముకుంటున్న ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బి కేటగిరి సీట్లను అమ్ముకుంటున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలిఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ప్రారంభించిన ఎప్ సెట్-2025 కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల దందా జోరందుకుందని మండిపడ్డారు. ప్రైవేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని.. వివిధ బ్రాంచ్‌ల్లో సిఎస్ఈ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని విమర్శించారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను, నిబంధనలను ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని ధర్మేంద్ర మండిపడ్డారు. టాప్-10 కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని కన్సల్టెన్సీలు గాలం వేస్తున్నారని ధ్వజమెత్తారు.ఉన్నత విద్యామండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.



మధుజ్యోతి రచించిన 'ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సృష్టి-దృష్టి' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సిరికొండ మధుసూదనాచారి

# సామాజిక దృక్పథంతో ఇనాక్ సాహిత్య సృష్టి

## ఆచార్య కొలకలూరి సాహితీ సప్తాహం

## ప్రారంభ వేడుకలో కౌన్సిల్ విపక్ష నేత మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 1, ప్రభాతవార్త:** ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్య సృష్టి సమస్తం సామాజిక దృష్టి తోనే అని రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గాన సభ నిర్వహణ లో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. సభలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తహం ఆరంభ వేడుకకు ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ద్రవిడ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి రచించిన 'ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సృష్టి దృష్టి' గ్రంధం ను ఆవిష్కరించి మాట్లాడారు. ఇనాక్ వివిధ ప్రక్రియలలో చేసిన రచనలు అన్నిటిలో దళిత బహుజన వాదం ధ్వనిస్తుంది అని అన్నారు. మధు జ్యోతి తన తండ్రి సాహిత్యం పై సమగ్ర అవగాహనతో పాఠకులుకు అర్థమయ్యే రీతిలో అందించారని అభినందించారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇనాక్ రచనలన్ని సామాజిక చింతన కలిగి ఉంటాయన్నారు. అయన జన్మ దినోత్సవం ప్రతియేటా వారం రోజులు గానసభ నిర్వాహణలో చేయడం సాహితీమూర్తికి ఇచ్చే గౌరవమని చెప్పారు. ఆధ్యాత్మికవేత్త పురాణ పండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యంపై మధుజ్యోతి రచన సాహిత్య పరిశోధకులకు కరదీపిక అన్నారు. వేదికపై కొలకలూరి సుమ కిరణ్, సంగీత గురువు మల్లాది ఉష, గుండవరపు గీతాదేవి, ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు మంత్రులతో ముఖాముఖికి వాకిటి

**హైదరాబాద్, జూలై 1,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ సూచనల మేరకు గాంధీభవన్‌లో నిర్వహించే మంత్రులతో ముఖాముఖికి పశుసంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం హాజరుకానున్నారు. వాకాటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. జూన్8న జరిగిన మంత్రి మండలి విస్తరణలో రాహుల్‌గాంధీ నిర్ణయంమేరకు వాకాటికి మంత్రి పదవి వరించింది. జూన్ 11న ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా ఇంచార్జీ మంత్రిగా జూన్ 12న నియమితులైనారు. గాంధీభవన్‌లో జరిగే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి ఉదయం 11గంటల నుంచి పాల్గొని సమస్యలపై విన్నపాలు స్వీకరిస్తారు.

# మల్టీజోన్-2 ఇన్‌ఛార్జి ఐజిగా చార్మినార్ జోన్ డిఐజి తఫ్సీర్‌ఇక్బాల్

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్ర మల్టీజోన్-2 ఇన్‌ఛార్జి ఐజి బాధ్య తలను చార్మినార్ జోన్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్‌కు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర సర్కారు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. మల్టీజోన్-2 ఐజిగా వున్న వి. సత్యనారాయణ సోమ వారం పదవీవిరమణ చేయడం తెలిసిందే. ఆయన స్థా నంలో ఇంఛార్జ్‌గా నియమి తులైన చార్మినార్ జోన్ డిఐ జి తఫ్సీర్‌ఇక్బాల్ మంగళ వారం ఉదయం బాధ్యతలు చేబట్టారు. డిజిపి కార్యాల యంలో గల మల్టీ జోన్-2 కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేబట్టారు. తర్వాత డిజిపి జితేందర్‌సహా ఇతర ఉన్నతాధికారులను మర్యాద పూర్వకం గా కలిశారు. ఇంతకు ముందు ఆయన ఎల్‌బినగర్ డిసిపిగానూ, ఖమ్మం కమిషనర్‌గా, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ డిఐజిగా బాధ్యతలు నిర్వహించారు.



మల్టీజోన్-2 ఇన్‌ఛార్జి ఐజిగా బాధ్యతలు చేపట్టిన తఫ్సీర్ ఇక్బాల్

# కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఇది గొప్ప సమావేశం

## గ్రామ శాఖ అధ్యక్షులందరూ రండి

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఈ నెల 4న ఎల్‌బి స్టేడియంలో జరగబోయే సమావేశం గొప్పదని టిపిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం గ్రామప్రాంతం నుంచి ప్రజలను సమీకరించేందుకు ప్రతి ఒక్కరు ఎల్‌బి స్టేడియంకు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులకు టిపిసిసిచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో మంగళవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. మహేష్ కుమార్‌గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు డిసిసి అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జూలై 4వ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సమావేశం చాలా కీలకమైన సమావేశమని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడడం చాలా ముఖ్యమైన అంశమని తెలిపారు. ఇది పార్టీ చరిత్రలో ఒక గొప్ప సమావేశం. అందరూ విధిగా సమావేశం విజ యవంతం చేయాలని కోరారు.ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే చెప్పే సందేశాన్ని ప్రజలకు చేరవేయాలని దేశమౌళిక రాజ్యాంగ స్వ రూపం మారితే అణ గారిన వర్గాలు తీవ్రంగా ఇబ్బంది పడుతారని ఆయన హెచ్చ రించారు.



అనంతరం గాంధీభవన్ లోనే చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ యాదవ్, ఛైర్మన్ ఫహీం ఖురేషి, చేవెళ్ల పార్లమెంటు ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కె.ఎల్.ఆర్., ఉపాధ్యక్షులు బొంతు రామ్మో హన్, వేణుగౌడ్, ఛైర్మన్‌లు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తీపికబురు

## తగ్గనున్న ఇంటి నిర్మాణ ఖర్చులు

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేసేందుకు, లబ్ధిదారులకు ఖర్చులను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా నిర్మాణ సామాగ్రి అయిన సిమెంటు, స్టీల్, ఇటుక వంటి వాటి ధరలను మండల స్థాయిలో నిర్ణయించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గి, సామాన్యులకు అదనపు భారం తగ్గుందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. కాగా, ఈ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి, సామాన్యులకు అందుబాటులో ఉండే ధరలకు నిర్మాణ సామగ్రిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా.. సిమెంటు, స్టీల్,ఇటుక వంటి నిర్మాణ సామగ్రి ధరలను మండల స్థాయిలో నిర్ణయించడానికి ధరల నిర్ణయ కమిటీలు సమావేశం కావాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం (జూన్ 30) అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే.రాష్ట్రంలో ఇప్పటికే 20 ప్రాంతాల్లో ఇసుక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భట్టి వెల్లడించారు. ఇసుక సామాన్యులకు మరింత అందుబాటులో ఉండేలా మార్కెట్ యార్డులు, ప్రభుత్వ స్థలాల్లో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దీని వల్ల ఇసుక కొరతను నివారించడమే కాకుండా.. అక్రమ ఇసుక రవాణాను కూడా నియంత్రిస్తుందని తెలిపారు. సర్కార్ నిర్ణయం వల్ల నిర్మాణ వ్యయం తగ్గి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం మరింత సులభతరం అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# అన్ని స్కూళ్లల్లో 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' అమలు చేయాలి

## ఏప్రిల్ వరకు ఉన్న పెండింగ్ బిల్లులను క్లియర్ చేశాం

## ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ దివ్యాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లోనూ బెస్ట్ అవలబుల్ స్కూల్ పథకం అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. గురుకులాలకు ఏప్రిల్ వరకు ఉన్న పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేశామన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ ప్రభుత్వం బకాయిలన్నింటిని చెల్లించిందని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురుకులాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సచివాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ డాక్టర్ విఎస్ అలగు వర్షిణితో కలిసి మీడియాతో మాట్లాడారు. విద్యార్థులకు సంబంధించిన యూని ఫాం, షూస్, బుక్స్ కోసం త్వరలోనే టెండర్లు పిలిచి విద్యార్థులకు అందజేస్తామన్నారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకువస్తున్నామన్నారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం చేయడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ బెస్ట్ అవలబుల్ స్కూల్ పథకం కింద 25 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేటాయిం చాల్సిం దేనన్నారు. కొన్ని కార్పొరేట్ స్కూల్స్ మాత్రమే ఈ సీట్లు ఇస్తున్నాయని మిగతా వాటిలో ఇవ్వడం లేదన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంచి వాటిని చెల్లించడం జరిగిందని.. సంక్షేమ, గురుకుల, బెస్ట్ అవలబుల్ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ విషయంలో ఆలస్యం జరగకుండా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# పవర్‌గ్రిడ్ సదరన్ రీజన్ ఇడిగా బాధ్యతలు స్వీకరించిన దోమన్‌యాదవ్



**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** పవర్ గ్రిడ్, సదరన్ రీజన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న సబ్‌స్టేషన్లు, ప్రాజెక్టులను కలిగి ఉంది) దోమన్ యాదవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పాట్నా విశ్వ విద్యాలయం నుండి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ గ్రాడ్యుయేట్ పట్టాను, ఎండిఐ, గుర్గావ్ నుండి బిజినెస్ మేనేజ్ మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పొందారు. 1993లో ఇంజనీర్ ట్రైనీగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆయన32 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం కలిగి ఉండి, ట్రాన్స్ మిషన్ రంగంలోని అన్ని అంశాలలో పని చేశారు. గ్రిడ్ ఆటోమేషన్ కమ్యూ నికేషన్, క్వాలిటీ ఇష్యూరెన్స్ ఇన్‌స్పెక్షన్, ఈఆర్‌పి ఐటీ,ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, పవర్‌గ్రిడ్ టెలికాం వ్యాపారంలో గుర్గావ్,న్యూ ఢిల్లీకోల్‌కతా వంటి ప్రాంతాల్లో పనిచేశారు సదరన్ రీజన్ ట్రాన్స్ మిషన్ సిస్టమ్ బాధ్యతలు స్వీకరించే ముందు, ఆయన పవర్ గ్రిడ్ కార్పొరేట్ కార్యాలయం, గుర్గావ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈఆర్‌పి ఐటీ,జీప సీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సిఐఎస్‌వో)గా సేవ లందించారు.

# మహిళా శక్తి చీరెల కుట్టుకూలీ నిర్ణయంలో జాప్యం

## ఆలస్యం కానున్న చీరెల పంపిణీ

**హైదరాబాద్ జూలై 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన మహిళాశక్తి చీరెల పంపిణీపై నీలినీడలు కమ్ముకున్నాయి. నూలు సిద్ధమైనా కూలి రేటు ఖరారు కాకపోవ డంతో ఉత్పత్తి ఆలస్యమవుతున్నట్లు సమాచారం. బతుకమ్మ చీరెల మాదిరిగానే మీటరుకు రూ.34 చొప్పున చెల్లిస్తామని సర్కారు మెలిక పెడుతుండడంతో కార్మికులు తయారీకి ముందుకు రావడం లేదు. దీంతో మహిళాసంఘాల్లోని సభ్యులకు ఆగస్టు15 నాటికి చీరల పంపిణీ సాధ్యం కాకపోవచ్చని అధికార వర్గాలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నాయి.

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 65 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి రెండు చొప్పున చీరలు పంపిణీ చేస్తామని, 2024 ఆగస్టు 8న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. బతు కమ్మ పండుగ నాటికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.బతుకమ్మ పండుగకు పంపిణీ చేయకపోగా,సంక్రాంతికి ఇస్తామని చెప్పారు.ప్రభుత్వం వరుసగా వాయిదాలు వేస్తూ పోతున్నా. చేనేత జౌళిశాఖ అధికారు లు చర్యలు చేపట్టలేదు. 2025 జనవరిలో ఒక విడత,మార్చిలో రెండో విడత చీరల కోసం వస్త్రం ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చారు.అయితే సిరిసిల్లలో 26 వేల మరమగ్గాలు ఉండగా కేవలం 2 వేల సాంచాలపైనే వస్త్రోత్పత్తి చేయాలని నిర్ణయిం చారు.రెండు విడుతల్లో కలిపి చేనేత జౌళిశాఖ 4.24 కోట్ల మహిళా శక్తి చీరలకు ఆర్డర్లు ఇచ్చింది.

ఆసాములు, కార్మికులకు ఇచ్చే కూలీ రేటు నిర్ణయించలేదు గతంలో బతుకమ్మ చీర లకు మీటరకు రూ.34 చొప్పున చెల్లించే వారు ఇందులో ఆసాములకు రూ.11, కార్మికులకు రూ. 5 చొప్పున చెల్లించేవారు ప్రస్తుతం ప్రభుత్వం చెప్తున్నట్టుగా కాటన్ చీర ఉత్పత్తి చేయాలంటే పనిభారం ఎక్కువగా ఉంటుందని, కూలీ పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం మీటరకు రూ.2 చొప్పున అంటే ఆసాములకు రూ. 13. కార్మి కులకు రూ.7 చొప్పున ఇవ్వాలని కోరుతు న్నారు.లేకపోతే నెలకు రూ 10 వేలు కూడావచ్చే పరిస్థితిలేదని వాపోతున్నారు.కార్మికుల విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వస్త్ర ఉత్పత్తి మొదలు కాలేదు.

ముఖ్యమంత్రి ప్రకటించి నెలలవుతున్నా చీరల తయారీ ప్రారంభంకాలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 1.50 కోట్ల బతుకమ్మ చీరల ఉత్పత్తికి తొమ్మిది పది నెలల ముందే ఆర్డర్లు ఇచ్చేది. ఉరుకులు పరుగుల మీద చేస్తేనే బతుకమ్మ పండుగనాటికి చీరలు సిద్ధమయ్యేవి కానీ ఈ ఏడాది ఆగస్టు 15న వాటికి చీరలు అందజేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కానీ ఇందుకు 45 రోజుల సమయం మాత్రమే ఉన్నది.ఈ పరిస్థితుల్లో చీరలు అందే పరిస్థితి ఉండదని, కనీసం బతుకమ్మ పండుగకు కూడా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసే పరిస్థితి కనిపించడంలేదని అధికారులు పేర్కొంటున్నారు.

# అత్యధిక నష్టపరిహారం ఇప్పించిన ఘనత తెలంగాణ కార్మిక శాఖదే

## మృతుడి భార్య రేవతికి రూ.47,66,100

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 1, ప్రభాతవార్త:** తెలంగాణ కార్మిక శాఖ దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యధిక నష్టపరిహారం ఇప్పించిందని తెలంగాణ కార్మిక శాఖ మాత్రమేనని ఆ శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీ సీఎల్) జాసన్ తెలిపారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీలో చట్రగడ్డ ప్రభాకర్ రావు విధి నిర్వహణలో 2010లో మృతి చెందారు. నష్టపరిహారం కేసులో మొదట కరీంనగర్‌లో ఫైల్ చేశారని ఆ తరువాత ఆ కేసును హైదరాబాద్ ఏసిఎల్‌కుకు బదలీ చేశారని తెలిపారు. కేసు పూర్వాపరాలు పరిశీలించి ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తర్వాత కార్మిక నష్టపరిహార చట్టం ప్రకారం మృతుడి భార్య రేవతికి రూ.47లక్షల 66వేల 100 చెల్లించాలని ఆదేశించారని, 2010 నుంచి 12 శాతం వడ్డీతో కలిపి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ మొత్తం వడ్డీతో కలిపి రూ.కోటి 34లక్షల 78వేల269 అయ్యిందని,. ఆ మొత్తం ఎన్టీపీసీవారు మృతుడి భార్య రేవతికి అందేసినట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నష్టపరిహారం చెల్లించడం దేశంలోనే మొదటిసారని, ఈ ఘనత రాష్ట్ర కార్మికశాఖ సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ బి.జాసన్ మాట్లాడుతూ ఈ పెద్దమొత్తంలో కోటి ముప్పైఐదు లక్షల నష్టపరిహారం చెల్లించడం దేశంలోనే మొదటిసారని, కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ చక్కని మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతున్నామనని, ముఖ్యంగా కార్మిక శాఖ ఇంచార్జ్ కమిషనర్ దానకిషోర్ విశేషపరిపాలన అనుభవంతో కార్మిక శాఖను తీర్చిదిద్ది కార్మికులకు సత్వరసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోనే అత్యధిక మొత్తంలో రూ.కోటి 34లక్షల 78వేల 269 నష్టపరిహారం ఇప్పించిన బి.జాసన్‌ను పలువురు అధికారులు అభినందించారు.

# మానవ మనుగడలో వైద్యులపాత్ర అపారమైనది

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** మానవ మనుగడలో వైద్యుల పాత్ర అపారమైనదని టిపిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈ పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగే వైద్యులు మరింత నిబద్ధతతో సేవలందించేందుకు కార్యచరణ తీసుకొని ముందుకు పోవాలని కోరారు. వైద్యుల సేవలు అమూల్యమైనవని ఆయన కొనియాడారు. ప్రతి ప్రాణానికి అండగా నిలిచే ప్రాణదాతలు మన వైద్యులని వర్ణించారు. కోవిడ్ వంటి మహమ్మారి వచ్చిన కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, సేవా ధర్మాన్ని కాపాడుతున్న నిస్వార్థ యోధులు వైద్యులని ఆయన అన్నారు. వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. డాక్టర్స్ డే బహుమతిగా ప్రభుత్వం వైద్య విద్యార్థులకు 15 శాతం స్టైఫండ్ పెంపుతోపాటు సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల గౌరవ వేతనాన్ని పెంచి గౌరవించుకుందని తెలిపారు.

# ఆర్‌టిసిలో ఔట్‌సోర్సింగ్ నియామకాలు రద్దు చేయాలి

## ఏజెన్సీల దళారీ వ్యవస్థను అరికట్టాలి

## ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి)లో అవుట్ సోర్సింగ్ నియామకాలు రద్దు చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఏజెన్సీల దళారీ వ్యవస్థను అరికట్టాలి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్‌టిసి సంస్థ పుట్టినప్పటినుండి డ్రైవర్ కండక్టర్ల నియామకాలు రూల్ ఆఫ్ రెగ్యులేషన్ ప్రకారం జరిగేవని.. కానీ ప్రస్తుతం ఈ విధానాన్ని విస్మరించి ఎన్నడూ లేనివిధంగా డ్రైవర్, కండక్టర్ల నియామకాలను ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించడాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నట్టు తెలి పారు. ఔట్ సోర్సింగ్ అనే అనాలోచిత నిర్ణయాన్ని యాజమాన్యం తీసుకువచ్చిందని, ఈ విధానం వలన సంస్థ నిర్వీర్యం అవుతుందన్నారు. గతంలో ఆర్‌టిసిలో ఖాళీలు ఏర్పడినప్పుడు సంస్థ ద్వారానే పారదర్శకంగా ఎప్పటికప్పుడు నియామకాలు చేసుకునే ఆనవాయితీ ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఈ కొత్త విధానం వలన థర్డ్‌పార్టీ కాంట్రాక్ట్ ఏజెన్సీల నుండి డ్రైవర్ కండక్టర్ల నియామకాలను చేపట్టడంతో దళారీ వ్యవస్థలు కోకొల్లలుగా పుట్టుకొచ్చి అమాయకపు అభ్యర్థుల నుండి లక్షలాది రూపాయలకు కొలువులను అమ్మకొంటున్నారని.. తద్వారా సంస్థకు చెడ్డపేరు వొస్తుందన్నారు. వెంటనే ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు యాజమాన్యాలు తగు చర్యలు చేపట్టాలని బాబు, వెంకన్న డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలను అవుట్ సోర్సింగ్ చేసి చివరికి ఆర్‌టిసి సంస్థను మొత్తం ప్రైవేట్ పరం చేస్తూ.. పైకి మాత్రం ఆర్‌టిసిని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్తున్నారని మండిపడ్డారు. ఔట్ సోర్సింగ్ నియామకాలను వెంటనే రద్దు చేసి, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలను చేపట్టాలని, లేకపోతే భవిష్యత్తులో జరగబోవు ఆందోళనా కార్యక్రమాలకు యాజమాన్యమే బాధ్యత వహించవలసి వస్తుందని ఎంప్లాయీస్ యూని యన్ అధ్యక్షులు బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న హెచ్చరించారు.

# తల్లిదండ్రులను సరిగాచూడని సంతానం జీతంలో కోత హర్షణీయం: ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** తల్లిదండ్రులను సరిగా చూడని ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుంచి కోతపెట్టి నేరుగా తల్లిదండ్రులకు పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సముచితమని ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, ఎంపీ మల్లు రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాపాలన చేస్తున్న ముఖ్యమంత్రి అన్ని వర్గాల సంక్షేమాన్ని చూస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనమని అన్నారు.ఇలాంటి నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.పాశమైలారం పరిశ్రమలో జరిగిన ప్రమాదం అత్యంత దురదృష్టకరమని మల్లు రవి అన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి తన సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ సునీత

**హైదరాబాద్ (మూసాపేట్), జూలై 1, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జోనల్ పరిధి లోని మూసాపేట సర్కిల్ లో ఓ అధికారి లంచం తీసుకుంటూ ఎసిబి పట్టుబడింది. ఎసిబి అధికా రులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తన ఆస్తి మ్యుటేషన్ నిమిత్తం మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ సునీతను సంప్రదించాడు. ఆమె ఆస్తి మ్యుటేషన్ పత్రాలు ఇచ్చేందుకు బాధితుడి నుండి 80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, అతను ఆమెను బతిమి లాడటంతో 30 వేల రూపాయలకు తగ్గేది లేదంటి తెగేసి చెప్పింది. ఆమె వేధింపులు తట్టుకోలేక బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికా రులను సంప్రదించగా, మంగళవారం మధ్యా హ్నం సునీతకు బాధితుడు డబ్బులు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె నుండి 30 వేల రూపా యలు, బాధితుడి ఫైల్ స్వాధీనం చేసుకొని ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ శ్రీధర్ తెలిపారు.



సీనియర్ అసిస్టెంట్ సునీత

# హార్మోన్లు సమతుల్యంగా ఉండాలంటే.. !

హార్మోన్ల అసమతౌల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. అతిగా బరువు పెరగడం, నిద్ర పట్టకపోవడం, బద్ధకంగా అనిపించడం, రుతు సంబంధిత సమస్యలు.. మొదలైనవన్నీ హార్మోన్ల అసమతౌల్యతకు కారణాలు కావచ్చు. అయితే శరీరంలో వివిధ రకాల హార్మోన్లన్నీ సవ్యంగా విడుదలైనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మరి ఇందుకోసం నిపుణులు సూచించే కొన్ని సలహాలేంటో తెలుసుకుందాం..



**ఏడెనిమిది గంటల నిద్ర..** నిద్రలేమితో కూడా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7-8 గంటలు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే హార్మోన్లు సమతుల్యంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

**వ్యాయామం చేయాలి..** హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినప్పుడు వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్యను దూరం చేయవచ్చు ఎలాంటి వ్యాయామాలు చేయాలన్న విషయంలో నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

**ఆహారంలో విషయంలో..** హార్మోన్లను సమతుల్యంగా ఉంచుకోవడానికి.. మన తీసుకునే ఆహారంలో కార్బొహైడేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజు రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయ పరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.



**కొబ్బరినూనెతో..** హార్మోన్లపై కొబ్బరి నూనె ప్రభావం చాలానే ఉంటుంది. శరీరంలో వివిధ హార్మోన్లు ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

**వెజిటబుల్ ఆయిల్స్...** మన శరీరంలో కొవ్వుల పాత్ర చాలానే ఉంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కనాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఎంతో ఉపయోడపతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్‌లో పాలీశ్చాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వంటకాల్లో ఈ నూనెల్ని వాడటం మంచిది.



**కాఫీ..** అలవాటైందనో లే ఇష్టమనో కొందరు పదే పదే కాఫీ తాగుతుంటారు. కానీ కాఫీ ఎక్కువగా తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడుకాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభ్రావం చూపించే ప్రమాదమూ లేకపోలేదు.

**టాక్సిన్స్‌కి దూరంగా..** ఇంట్లో వివిధ వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని ఉపయోగించకపోవడమే ఉత్తమం. □

# తనలాంటి వారికి అండగా నిలుస్తూ..


శోభారాణి

మనలో ఎంతో మంది.. చేతికి చిన్న గాయమైతేనే బెంబేలెత్తిపోతారు. కానీ, ఆడిపాడాల్సిన వయసులో మస్క్యులర్ డిస్ట్రఫీ వ్యాధిబారిన పడి చక్రాల కుర్చీకే పరిమితమైనా కుంగిపోలేదు శోభారాణి. తనకు ఎదురైన ఈ కష్టాన్ని ధైర్యంగా అధిగమించడమే కాదు.. తోటి వారికీ అండగా నిలవాలనుకున్నారు. అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేషన్ (ఎఆర్‌డివో) పేరుతో సంస్థను ఆరంభించి సేవలందిస్తున్నారు.

గొప్ప రోజులంటూ ప్రత్యేకంగా ఉండవు. ప్రతిరోజునీ మనమే గొప్పగా మార్చుకోవాలి. అంటూ అమ్మానాన్నలు చెప్పిన మాటలే నాకు స్ఫూర్తి. మాది నూజివీడు సమీపంలోని ఈదర. సామాన్య మధ్యతరగతి కుటుంబం. అమ్మ జ్యోతి, నాన్న లక్ష్యయ్యలకు మేం ఇద్దరం ఆడపిల్లలం. అయ్యో ఇద్దరు అమ్మాయిలేనా అని అందరూ నిట్టూరుస్తున్నా.. వాళ్ల మాత్రం మమ్మల్ని ఉన్నతంగా చూడాలని కలలు కనేవారు. అయితే, అన్నీ మనం అనుకున్నట్లు జరగవు కదా! అప్పటికి నాకు పన్నెండేళ్లు. రెక్కలు విప్పుకొన్న ఆలోచనలతో భవిష్యత్తు లక్ష్యాలను సిద్ధం చేసుకుంటున్నా. అప్పుడప్పుడూ కింద కూర్చుని లేవలేకపోయేదాన్ని. నడుస్తూ కిందపడిపోయే దాన్ని. మొదట్లో అది బలహీనత అనుకున్నాం. ఈ వ్యాధి తీవ్రతను గుర్తించలేక పోయాం. చాలా రోజులు ఇదే పరిస్థితి కొనసాగేసరికి కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పెద్దయ్యే కొద్దీ ఆరోగ్యం మెరుగుపడుతుందని అక్కడి వైద్యులు చెప్పారు. కానీ రోజులు గడుస్తున్నా ఫలితం కనపించలేదు. ఇక లాభం లేదనుకుని హైదరాబాద్‌లోని నిమ్స్‌కి వెళ్లాం. అక్కడి వైద్యులు పరీక్షించి దీన్ని కండరాల బలహీనత (మస్క్యులర్ డిస్ట్రఫీ)గా నిర్ధరించారు.



**అవగాహన లేదని తెలిసి..** అలాంటి వ్యాధి ఒకటుంటుందని విన్నది కూడా అప్పుడే. పైగా నివారణకు మందుల్లేవని తెలిసి ఇంటిల్లిపాదీ షాక్‌కి గురయ్యాం. ఇదొక అరుదైన జన్యుపరమైన దీర్ఘకాలిక వ్యాధి వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. ఈ వ్యాధిబారిన పడ్డవారు. ఇతరుల సాయం లేకుండా ఏ పనులు చేసుకోలేరు. అప్పటివరకూ ఉన్నదాంట్లో సంతృప్తిగా జీవించిన మా కుటుంబ సభ్యులకు కష్టాలు మొదలయ్యాయి. ఏ పాపం చేస్తే ఇలా జరిగిందో అన్న ఇరుగుపొరుగువారి మాటలూ చెవిన పడ్డాయి. దీనికి తోడు అందరిలా చలాకీగా ఉండలేకపోతున్నానే బాధ.. దీంతో డిప్రెషన్‌కి లోనయ్యా, ఆత్మహత్య ఆలోచనలూ వెంటాడాయి. ఆ మయంలో ఫేస్‌బుక్ ద్వారా మస్క్యులర్ డిస్ట్రఫీ బాధితులు కొందరితో మాట్లాడా. వారంతా నాకంటే ఎక్కువ సమస్యలతో ఉన్నారని అర్థమైంది దీంతో నా కాళ్లమీద నేను నిలబడటమే కాదు. నాలాంటి వారందరికీ సాయం చేయాలనే నిర్ణయానికి వచ్చా. దీనికోసమే 2019లో అమరావతి రేర్ డిజీజెస్ ఆర్గనైజేషన్ (ఎఆర్‌డివో)ను స్థాపించాను. దీనిలో సుమారు 400 మంది బాధితులున్నారు. అరుదైన ఈ మస్క్యులర్ డిస్ట్రఫీపై అవగాహన కల్పిస్తున్నా. మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చూస్తున్నా. నిరుపేదలకు ప్రభుత్వ సహాయం కోసం ప్రయత్నించడం వంటివీ చేస్తూ.. ఈ వ్యాధి బారిన పడిన కుటుంబాలకు అండగా ఉంటున్నా. ముఖ్యంగా బ్రైట్ బిగినింగ్స్ ఎడ్యుకేషన్ అనే ప్రోగ్రామ్ డిజైన్ చేసి మస్కులర్ డిస్ట్రఫీ బాధిత చిన్నారులకు చదువులు చెప్పిస్తున్నాం. నిరుపేదలకు ఉచితంగా ఫిజియోథెరపీ సెషన్స్ నిర్వహిస్తున్నాం. దాతల సాయంతో ఈ వ్యాధిగ్రస్తులకు బ్యాటరీ వీల్ ఛైర్లనూ అందించా. వందల మందికి జెనెటిక్ పరీక్షలు చేయించాం. ఇవేకాదు భవిష్యత్తులో ఓ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేయాలనే ప్రణాళికలో ఉన్నా. నాలుగు గోడల మధ్య కుంగిపోతున్న వారి జీవితాల్లో వెలుగు నింపాలన్నదే నా లక్ష్యం. □

# ఇలా చేస్తే బూజు పట్టవు !

వర్షాకాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింటో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్.. వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి.



◆. బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలవరకు ప్యాకెట్లలో పిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక.. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ జూజు పడతాయి కదా! కాబట్టి సాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది.



◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నిత్యావసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.


◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని రెండు ఒకచోట నిల్వ చేయకుండా విడివిడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పోకుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

+. తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

+. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బిర్యాని అకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి. □

# 'ఫేషియల్ కప్పింగ్'తో యవ్వనంగా !

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేసియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగు తుందంటున్నారు. మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..





**బాడీ కప్పింగ్..**

చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

+ కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.



+ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

+ ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్ మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.

+. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్నకప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి.

+. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్‌ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

+. ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్లు కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది.

+ ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చంటు న్నారు. □

# కొబ్బరి పచ్చడి ప్రీమిక్స్

ఇడ్లీ, వడ, దోశ. ఏ టిఫిన్‌లోకి అయినా కొబ్బరి చట్నీ ఉంటే ఇక చెప్పాల్సిందే.. అమృతంలా ఉంటుంది. ఈ చట్నీ ప్రీమిక్స్ చేసుకుందామా...



కొబ్బరి చట్నీ కోసం.. ఎండు కొబ్బరి తురుము కప్పు, డెసికేటెడ్ కొబ్బరి (చెమ్మలేని ఎండు కొబ్బరి) పావు కప్పు, పుట్నాల పప్పు టేబుల్ స్పూన్, నూనె లేకుండా వేయించిన పచ్చిమిరపకాయలు 2, పంచదార టేబుల్ స్పూన్, సిట్రిక్ యాసిడ్ చిటికెడు, ఉప్పు రుచికి తగినంత, ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర, ఇంగువ పావు చెంచా, నూనె 2 చెంచాలు తీసుకోవాలి. ఎలా చేయాలంటే వీట నిషేధం మిక్సీజార్లో వేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె కాకనిచ్చి ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేసి గ్రైండ్ చేసిన మిశ్రమంలో కలపాలి. బెసికేటెడ్ కొబ్బరిని కూడా జోడించాలి. ఈ పొడర్ను తడి లేని సీసాలో భద్రం చేసుకోవాలి. చట్నీ కావాల్సినప్పుడు రెండు చెంచాల ప్రేమిక్స్‌లో కాస్త పెరుగు జతచేస్తే సరిపోతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో పచ్చడి చేసేంత వెసులుబాటు లేనప్పుడు ప్రీమిక్స్ ఉంటే ఎంచక్కా క్షణాల్లో పనైపోతుంది. □

# డబ్బు గురించి చెబుతున్నారా?

తమ పిల్లలు తమ పిల్లలు మంచి ప్రయోజకులు కావాలని ప్రతి తల్లిదండ్రులు కలలు కంటారు. చెమటోడ్చి ఉన్నత చదువులు చదివిస్తుం టారు. అయితే పిల్లలు ప్రయోజ కులుగా మారాలంటే చదువుతో పాటు ఆర్థిక క్రమశిక్షణ కూడా ఎంతో అవసరం అంటున్నారు. నిపుణులు. ముఖ్యంగా అమ్మాయిలకు చదువుతో పాటు ఆర్థికపరమైన విషయాల గురించి కూడా చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని చెబుతున్నారు.

**అమ్మాయితో చర్చించండి..** ఇటీవలి కాలంలో పరిస్థితులు మారుతున్నా.. మన దేశంలో ఇప్పటికీ చాలామంది మహిళలు ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకునే విషయంలో



తమ తండ్రులు, భర్తలు, సోదరులపై ఆధారపడతారు. అందుకే ఆర్థిక విషయాల్లో సొంతంగా తమ నిర్ణయాలు తాము తీసుకునేలా ఆడపిల్లల్ని తీర్చిదిద్దుకోవడం అవసరం. దీనికోసం ఇంట్లో జరిగే ఆర్థిక చర్చల్లో వారిని భాగం చేయండి. ఫలితంగా వారికి ఆర్థిక ప్రణాళిక, పన్నులు, ఖర్చులు వంటి వివరాలపై అవగాహన వస్తుంది. ఆర్థికపరమైన విషయాల గురించి మీ అమ్మాయితో చర్చించండి. అలాగే ఉద్యోగం వచ్చాక కూడా పొదుపు చేసేలా, సొంతంగా చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టేలా. వారిని ప్రోత్సహించండి. ఫలితంగా ఆర్థికపరమైన విషయాల్లో ఎవరిపైనా ఆధారపడకుండా సొంతంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**డబ్బు విలువ తెలుసా? ...** ఈ రోజుల్లో చాలామంది తల్లిదండ్రులు పిల్లల ఆనందం కోసం విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేయడం వారికి అడిగిందల్లా కొనివ్వడం. ఫలితంగా వారికి డబ్బు విలువ తెలియకుండా పోయే అవకాశం ఉంటుంది. ఇది వారి భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదు. కాబట్టి, పిల్లలకు చిన్నప్పటి నుంచే డబ్బు విలువ తెలిసేలా ఉండాలి నిపుణులు. దీనికోసం వారు చేయగలిగే కొన్ని పనులను అప్పగించండి. సరిగా చేస్తే బహుమతిగా కొంత నగదు ఇవ్వండి. ఒకవేళ పనిలో నాణ్యత లేకపోతే తక్కువ డబ్బు ఇవ్వండి. దీనివల్ల డబ్బులు సులభంగా రాదనే విషకుల వారికి అర్థమవుతుంది. ఫలితంగా వారు డబ్బుకు విలువివ్వడం. మొదలు పెడతారు.

**"ఆ వ్యత్యాసాన్ని తెలియజేయండి..** ఆశకి, అవసరానికి మధ్య ఎంతో వ్యత్యాసం కంటుంది. అది తెలిస్తే ఎవరైనా తమ ఖర్చులను అదుపులో పెట్టుకోవచ్చంటున్నారు నిపుణులు తల్లిదండ్రులుగా మీ పిల్లలకు ఇదే విషయాన్ని చెప్పండి. ఇలా చేయడం వల్ల వారు చేసే ఖర్చును వారే అదుపులో పెట్టుకునే అవకాశం ఉంటుంది. దీనికోసం మీ అమ్మాయి ఏదైనా వస్తువు కొనమని అడిగితే అది తప్పనిసరిగా లేకపోయినా పర్లేదా? అని అడిగిన నిర్ణయం తీసుకోండి. ఇదే పద్ధతిని మీ అమ్మాయికి క్రమంగా అలవాటు చేయండి. ఈవిధంగా ఆలోచించడం వల్ల వారు భవిష్యత్తులో బలమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోగలుగుతారు. □

# సేవయే అసలైన ఆరాధన

ఆధ్యాత్మికం

ఒకింట్లో అరవై ఏళ్ళ స్త్రీ ఆవిడ కొడుకు, కోడలుండేవారు. వారు కొంత ఆస్థిపరులే. ఒకసారి పెద్దావిడకు జబ్బు చేసింది. ఆమె కోడలు తన భర్తతో 'ఏమండీ! అత్తమ్మగారి ఆరోగ్యం మనం పుణ్యక్షేత్రాలు వెళ్లి అక్కడ దేవాలయాలల్లో పూజలు చేసి, దేవుళ్ళకు దండం పెట్టి, ప్రార్థిద్దాం, ఆమె కోలుకొంటుంది, అని చెప్పింది. అవును నీ ఆలోచన బాగుంది, మా అమ్మ ఆరోగ్యం కొరకు ఎన్ని కష్టాలు నష్టాలు కల్గినా సరే, అన్నాడు ఆమె భర్త ఒక పనిమనిషినిపెట్టి 'టైం సరిగాన మా అమ్మకు టిఫెన్ పెట్టు, భోజనం ఇవ్వు' అన్నాడు కొడుకు కోడలు చాలా శ్రద్ధగా, ఇదో లక్ష్మీ ప్రొద్దున, మధ్యాన్నం, రాత్రి ఏఏ మాత్రలు ఇవ్వాలో జాగ్రత్తగా చూసి ఇవ్వు, మరువద్దు, నిన్ను నమ్మి నీ చేతిలో మా అత్తమ్మను పెట్టి పోతున్నాం, త్వరగా వస్తాం అని చెప్పింది. కొడుకు కోడలు యాగంటి. మహానంది. అహోబిలం వెళ్ళి అన్ని దేవాలయాల్లో పూజలు చేయించి, దేవుళ్ళకు మొక్కి వారంరోజుల తర్వాత వచ్చారు. పెద్దావిడ ఆరోగ్యం ముందుకంటే క్షీణించింది. ఇక శ్రీశైలం, యాదగిరి గుట్టకు, విజయవాడ కనుకదుర్గమ్మ వద్దకు వెళ్ళి వచ్చారు. పెద్దావిడ ఆరోగ్యం ఇంకా క్షీణించింది. కలియుగ దైవం వేంకటేశ్వరుడు కరుణిస్తాడని తిరుపతికి, దగ్గర్లోనే వున్న కాళహస్తికి వెళ్ళి పూజలు చేయించి వచ్చారు. కొద్ది రోజులకే పెద్దావిడ కన్నుమూసింది. ఆవిడ ఆస్తికలను తీసుకొని కాశికి, గయకువెళ్ళి కర్మలు చేయించి వచ్చారు. పెద్దావిక వద్దే కొడుకు, కోడలుండి భక్తి శ్రద్ధలతో ఉండి, తీర్థం ఇచ్చి, ఔషదాలిచ్చి సేవలు చేసింటే, దైవం మెచ్చేది, వారి కోరికను తీర్చి ఉండేది. సేవే నిజమైన ఆరాధన.



- రాచమడుగు శ్రీపవాసులు

# సేవలో మహిళలు ముందు !



విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు సేవ చేయడానికి ముందుండేది ఆడవాళ్లే. సామాజిక కార్యకర్తలుగా, హెల్త్‌కేర్ వర్కర్లుగా పనిచేసే వాళ్లలో 70 శాతం మంది మహిళలూ, అమ్మాయిలేనట. అయితే, 50 శాతం మహిళలకు కృషికి తగ్గ గుర్తింపు, ఫలితం అందడం లేదట. ఏది ఏమైనా.. అమ్మ ప్రేమను కుటుంబానికే కాదు, సమాజానికి అందించడంలోనూ మనకు మనమే సాటి! □

# 'కె-ర్యాంప్' ఫస్ట్ లుక్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా కె-ర్యాంప్. కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్ర మిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. కె-ర్యాంప్ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలిసిన మేకోవర్ లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్ గ్రౌండ్‌లో మందు బాటిల్స్‌తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. కె-ర్యాంప్ కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో ఫ్రెష్ అటెంప్ట్ అవుతుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ దీపావళికి కె-ర్యాంప్ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, తదితరులు. టెక్నికల్ టీమ్ ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి యాక్షన్: పృథ్వీ, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, డీవోపీ: సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: చేతన్ భరద్వాజ్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్), వంశీ శేఖర్, కోప్రొడ్యూసర్ బాలాజీ గుట్ట.



# అద్భుతం 'కన్నప్ప' చిత్రం

విష్ణు మంచు కన్నప్పచిత్రానికి అన్ని చోట్లా పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక మౌత్ టాక్ పాజిటివ్‌గా ఉండటంతో రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. అన్ని చోట్లా హౌస్ ఫుల్ బోర్డులు పడుతున్నాయి. ఈ క్రమంలో కన్నప్ప సినిమాను రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి వారు ఆదివారం రాత్రి ప్రత్యేకంగా వీక్షించారు. వీరితో పాటుగా మోహన్‌బాబు, విష్ణు వంటి వారు కూడా ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో సందడి చేశారు. కన్నప్ప చిత్రాన్ని వీక్షించిన అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ, కన్నప్పచిత్రం ఊహకు మించి ఉంది. అర్జునుడిగా, తిన్నడిగా, కన్నప్పగా విష్ణు అద్భుతంగా నటించారు. ఇంత గొప్ప చిత్రం నిర్మించిన మోహన్ బాబుకి అభినందనలు. కథ, కథనం, విజువల్స్, యాక్టింగ్ అన్ని ఇలా గొప్పగా అనిపించాయి. ఇదొక మైల్ స్టోన్ చిత్రం అవుతుంది అని అన్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, చాలా రోజుల తరువాత మంచి చిత్రాన్ని చూశాను. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన మోహన్ బాబుకి, విష్ణుకి ధన్యవాదాలు. శివ భక్తులంతా పరవ శించి పోయేలా మూవీని తీశారు. మేం అంతా కలిసి ఈ మూవీని చూసి ఎంతో ఆనందించాం. మన కథను అందరికీ తెలిసేలా చేయాలి. ఇలాంటి చిత్రాల్ని అప్పుడప్పుడు అయినా తీయాలని సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను అందరినీ కోరుతున్నాను అని అన్నారు.





సిద్ధి ఇద్నాని నయా లుక్

# 'తమ్ముడు' మూవీ ట్రైలర్ లాంచ్

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తమ్ముడు సినిమా రిలీజ్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవోపీ కేవీ గుహన్ మాట్లాడుతూ, దిల్‌రాజు బ్యానర్ అంటే నాకు హోమ్ బ్యానర్ లాంటిది. తమ్ముడు సినిమాకు



ముగ్గురు డీవోపీలం పనిచేశాం. అయితే మీరు సినిమా చూస్తున్నప్పుడు ఆ తేడా ఎక్కడా కనిపించదు. టెక్నీషియన్స్‌గా మేమే కాదు ఆర్టిస్టులు కూడా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా నేను చూశాను. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది అన్నారు. ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ, దిల్ రాజు, నితిన్, శ్రీరామ్ వేణుతో నేను గతంలో పనిచేశాను. శ్రీరామ్ వేణుతో నాకిది మూడో మూవీ. చాలా మంచి క్యారెక్టర్స్ డిజైన్ చేసుకుని వాటి ద్వారా నావెల్టీ ఉన్న మూవీని శ్రీరామ్ వేణు రూపొందించారు. వకీల్ సాబ్ మూవీ చేస్తున్నప్పటి కంటే ఎక్కువ గంటలు డైరెక్టర్‌తో నేను డిస్కషన్స్ చేశాం. నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చి వర్క్ చేయించుకున్నారు. అన్నారు. గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, తమ్ముడు సినిమాలో పగడాలమ్మ జాతర నేపథ్యంలో జై బగళాముఖీ పాట రాసే అవకాశం రావడంతో నా జన్మ ధన్యమైందని భావిస్తున్నాను. ఈ పాటను అజనీష్ ఎంతో ప్రతిభావంతంగా కంపోజ్ చేశాడు. అమ్మవారి పాటను ఈ సినిమాలో చిత్రీకరించాలని ఆలోచన దర్శకుడు శ్రీరామ్ వేణు గారికి రావడం గొప్ప విషయం. ఇందుకు నిర్మాతలు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ పాటకు పనిచేస్తున్నప్పుడు తమ్ముడు సినిమా కోసం టీమ్ అంతా ఎంత కష్టపడుతున్నారో తెలిసింది. తమ్ముడు సినిమా మీద కనకవర్షం కురవాలని కోరుకుంటున్నా అన్నారు. నటి హరితేజ మాట్లాడుతూ, తమ్ముడు సినిమాలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కోసం వెళ్లినప్పుడు డైరెక్టర్ జ్వరంతో ఉండి కూడా క్యారెక్టర్ నెరేట్ చేశారు. సినిమా షూటింగ్ లో కష్టపడ్డాం అయితే ఆ కష్టం తర్వాత సక్సెస్ రూపంలో రాబోతున్న సంతోషం ఎంతో విలువైనదిగా భావిస్తాను అన్నారు. బేబి దిత్య మాట్లాడుతూ, తమ్ముడు మూవీలో నన్ను ఆడిషన్‌లో సెలెక్ట్ చేసిన డైరెక్షన్ టీమ్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే నన్ను ఈ క్యారెక్టర్‌లో నటింపజేసిన డైరెక్టర్, మా నాన్నకి థ్యాంక్స్. తమ్ముడు మూవీ అమేజింగ్‌గా ఉంటుంది. మీరంతా బాగా ఇష్టపడతారు అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మాట్లాడుతూ, తమ్ముడు మూవీకి పనిచేసిన ఎక్స్‌పీరియన్స్ చాలా ప్రత్యేకం. ఈ సినిమాలో ఒక సందర్భంలో డైరెక్టర్ గారు సెల్ఫ్ రెస్పెక్ట్ గురించి, మన ఇంటిగ్రిటీ గురించి చెప్పారు.

# 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలో రిలీజ్

రానా దగ్గుబాటి కంటెంట్ డ్రివెన్ సినిమాలకు సపోర్ట్ ఇస్తున్నారు. ప్రొడ్యూస్ చేసినా, ప్రెజెంట్ చేసినా అతను యూనిక్ కథలకు మద్దతు ఇస్తూనే ఉన్నారు. తన బ్యానర్, స్పిరిట్ మీడియాలో రానా ఇప్పుడు న్యూ ప్రాజెక్ట్ కొత్తపల్లిలో ఒకప్పుడు కోసం ప్రవీణ పరుచూరితో మరోసారి చేతులు కలిపారు. ఈ చిత్రం ద్వారా ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా అరంగేట్రం చేస్తున్నారు. కొత్తపల్లిలో ఒకప్పుడు పల్లెటూరి సున్నితమైన హాస్యంతో కూడిన, లైట్ హార్టెడ్ ఎంటర్‌టైనర్. కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య వంటి కల్ట్ ఫేవరెట్ చిత్రాలను నిర్మించిన ప్రవీణ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగుపెడుతున్నారు. ఇది ఒక నాస్టాల్జిక్, హ్యూమరస్, ఆలోచింపజేసే కథ. ఈ చిత్రం ఒక సంఘటన తర్వాత ఊహించని మలుపు తిరిగిన ఒక గ్రామ యువకుడి నేపథ్యంలో సాగుతుంది. లాస్ ఏంజిల్స్‌కు చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ కొత్తపల్లిలో ఒకప్పుడు కు న్యూ విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నారు. అద్భుతమైన పాటలు, డ్యాన్స్ సీక్వెన్సులు, హాస్యంతో కూడిన ఉపకథల ద్వారా ఈ చిత్రం సరికొత్త అనుభూతిని పంచబోతోంది. కొత్తపల్లిలో ఒకప్పుడు





సినిమా అన్నీ వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉండబోతోంది. కొత్తపల్లిలో ఒకప్పుడు త్వరలో థియేటర్లలో విడుదల కానుంది. ఇది తెలుగు సినిమాకు ఒక లవ్ లెటర్.

# సింధూర సంజీవని 'మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్'

జెట్టి సినిమాతో హీరోగా సుపరిచితులైన కృష్ణా మానినేని సేవా దృక్పథంతో 100 డ్రీమ్స్ సేవా సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహించుచున్నారు. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానిగా విజయవాడ వరదల సమయంలో హీరో కృష్ణ మానినేని చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసలు అందుకున్నాయి. 100డ్రీమ్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కృష్ణా మానినేని జూన్ 14 ఇంటర్నేషనల్ బ్లడ్ డొనేషన్ డేను పురస్కరించుకొని సింధూర సంజీవని పేరిట నేడు చిరంజీవి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించి, 251 డోనర్స్‌తో రక్తదాన కార్యక్రమం దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు స్వామి నాయుడు, 100 డ్రీమ్స్ వాలంటీర్స్, మెగాస్టార్ పవర్ స్టార్ అభిమానులు, పంచ్ ప్రసాద్, జబర్దస్త్‌రాముతో పాటు, ఎంరవికుమార్, విజయ్ భాస్కర్, సత్యదేవ్, మహేష్ బాబు, బాలకృష్ణ, కిషోర్ కౌతారపు, గౌతమ్, తధితరులు పాల్గొన్నారు.



# లాంఛనంగా పూరి కనెక్ట్స్ పూజా కార్యక్రమాలు

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతితో కలిసి అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా మూవీ చేయబోతున్నారు. ప్రీప్రొడక్షన్ పూర్తయిన ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. నిర్మాతలు స్టార్ నటీనటులను ఒక్కొక్కరిగా పరిచయం చేయడం ఈ ప్రాజెక్ట్ చుట్టూ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్‌ని పూరి జగన్నాథ్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో చార్మీ కౌర్ ప్రెజెంట్‌గా, రితీ మోషన్ పిక్చర్స్ రితీ నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్‌తో నిర్మిస్తున్నారు. రితీ మోషన్ పిక్చర్స్‌తో కొలాబరేషన్ మూవీ గ్రాండియర్‌ని మరింతగా పెంచుతోంది, దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాకి సంబధించిన అన్నీ విషయాల్లో చాలా కేర్ తీసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులని అలరించే స్క్రిప్ట్, నటీనటులని ఎంపిక చేశారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు, విజయ్ కుమార్ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్లో వస్తున్న చిత్రం ఈరోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది., జూలై మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఈ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ.. ఐదు భాషలలో విడుదల కానుంది. మరిన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్స్‌ని మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, జెబి నారాయణరావు కొండ్రోల్లా, ప్రజెంట్స్: చార్మీ కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్, సిఈవో: విషు రెడ్డి, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: హాష్టాగ్ మీడియా.



# 'వీడే మన వారసుడు' ప్రీరిలీజ్

నేటి సమాజానికి ఎంతో అవసరమైన మెసేజ్ అందిస్తూ రమేష్ ఉప్పు (ఆర్ఎస్‌యు) హీరోగా, లావణ్య రెడ్డి, సర్వాణి మోహన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం వీడే మన వారసుడు. రమేష్ ఉప్పు (ఆర్ఎస్‌యు) కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం వహిస్తూ నిర్మించిన ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సినీ రాజకీయ ప్రముఖులుపాల్గొని చిత్ర యూనిట్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్టీటాలెంట్ చూపిస్తున్న రమేష్ ఉప్పును దర్శకరత్న దాసరితో పోల్చారు పాల్గొన్న అతిథులు. సమ్మెట గాంధీ, దేవసేన (వెంకటగిరి), విజయ రంగరాజు, ఆనంద్ భారతి, గూడూరు కిషోర్, శిల్ప (వైజాగ్) కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం జులై 18న తెలుగు రాష్ట్రాలలో విడుదల చేయబోతున్నట్టు చిత్ర దర్శకనిర్మాత రమేష్ ఉప్పు తెలిపారు. ముఖ్య అతిథి ఎంఎల్ఎ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, అంతా తానే అయి సినిమాను తీసిన ఉప్పు రమేష్‌ను అభినందిస్తున్నాను. రమేష్ ఉప్పు 1994లో నాకోసం పాటలు చేసేవారు. ప్రతిభ ఉన్న కళాకారుడు. ఆయన కలలు నెరవేరాలని కోరుకుంటున్నాను. ఒకప్పుడు మెసేజ్ సినిమాలు వచ్చేవి.. ఆ తరహాలో ఈ సినిమాను హిట్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. 30 ఇయర్స్ పృథ్వీ మాట్లాడుతూ, ఈ సినిమాను సూపర్ హిట్ చేయాలనీ కోరుకుంటున్నాను. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా ట్రైలర్, సాంగ్స్ చూసాను. చాలా బాగా వచ్చాయి. చినుకు చినుకు సంద్రం అయినట్టు ఈ వేడుకకు వచ్చిన ప్రతీ ఒక్కరు ఈ సినిమా గురించి ప్రమోట్ చేయండి. ఈ సినిమా టీం అంతా బాగా చేశారు. అందరికి శుభాకాంక్షలు అని అన్నారు. డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. యాక్షన్ సీన్స్ బాగున్నాయి. ఒంటరిగా సినిమాల్లో వచ్చిన రమేష్ ఉప్పు.. అసలైన సినీ వారసుడిగా కోరుకుంటున్నాను అని అన్నారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, చిత్ర యూనిట్ సభ్యలకు ముందస్తు శుభాకాంక్షలు. సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది అని అన్నారు. పోలీసు ఆఫీసర్ రామావత్ తేజ మాట్లాడుతూ, ఈ సినిమాను హిట్ చేయాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను. సినిమాను హిట్టు చేయాలని ఇక్కడికి అందరు న్యాయబద్దంగా వచ్చారు. నేను చట్టబద్దంగా వచ్చాను.



# 'సయారా' నుంచి సాంగ్

సయారా నుంచి రానున్న ధన్ కోసం అర్జిత్ సింగ్, మిథున్, మోహిత్ సూరి సంగీత త్రయం తిరిగి వచ్చింది. ఈ ముగ్గురూ హిందీ చిత్ర పరిశ్రమలో అతిపెద్ద చారిత్రాత్మక చార్ట్‌బస్టర్‌లను సృష్టించారు. ఆషికి 2 నుంచి తుమ్ హి హో వంటి గీతాన్ని ఈ ముగ్గురూ కలిసి సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ పాట ఇప్పటికీ ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. సమయం కలిసి వచ్చినప్పుడు ఓ మాయాజాలం జరుగుతుందని చెబుతుంటారు. నా జీవితంలో మిథున్, అరిజిత్ సింగ్ వంటి వారు నాకు దొరకడం అదృష్టం. మన దేశంలోని ఈ ఇద్దరు కళాకారులతో నా ఉత్తమ సంగీతాన్ని సృష్టించే అదృష్టం నాకు కలిగింది. మిథున్ మరియు నా సహకారం, నేను కలిసి 2005లో జెహెర్, కలియుగ్ సినిమా చేశాం. మా ఇద్దరి జర్నీ మొదలై 20 సంవత్సరాలు అయింది. 2005 నుంచి మిథూన్‌తో కలిసి మర్డర్ 2, ఆషికి 2, ఏక్ విలన్స్, హమారి అధూరి కహానీ, హాఫ్ గర్ల్‌ఫ్రెండ్, మలంగ్ వంటి చిత్రాలు చేశాము. మేం ఎన్నో కల్ట్ క్లాసిక్ రొమాంటిక్ పాటల్ని అందించాం. మిథున్, నేను కలిసి పని చేసినప్పుడల్లా గొప్ప ట్రాక్ అందించాలని ప్రయత్నిస్తుండేవాళ్లం. మా మీద ఎప్పుడూ పెద్ద అంచనాలుంటాయి. ఆ ఒత్తిడిని మేం ఆస్వాధిస్తుంటాం. అర్జిత్ సింగ్ నాకు ఈ జీవితాంతం గుర్తుండిపోయే అద్భుతమైన జ్ఞాపకాలను ఇచ్చిన గాయకుడు. ఆషికి 2 నుంచి తుమ్ హి హో, చాహున్ మై యా నా, హమ్ మర్ జాయేంగే, ఏక్ విలన్‌లోని హమ్‌దార్ద్, హమారీ అధూరి కహానీ టైటిల్ ట్రాక్ వరకు, హాఫ్ గర్ల్‌ఫ్రెండ్‌లోని ఫిర్ భీ తుమ్కో చాహుంగా, మలాంగ్‌లోని చల్ ఘర్ చలేన్ వంటి పాటలెన్నో క్లాసిక్‌గా నిలిచాయి. మిథున్, అరిజిత్, నేను కలిసి పని చేస్తున్నప్పుడు ప్రజలు గుర్తుండిపోయే పాట ఇవ్వాలని కోరుకుంటారు. ప్రజల్లో మాపై ఉండే అంచనాల గురించి తెలుసు. మేము ముగ్గురం మళ్ళీ సయారాలో ధన్ కోసం జతకట్టాం. ఈ ట్రాక్ మాకు చాలా ప్రత్యేకమైనది. ప్రేమలో, జీవితంలో జరిగే పోరాటాన్ని జరుపుకునే పాట. జీవితం పూల పాన్పు కాదు. ధన్ అనే పాట స్ఫూర్తిని నింపేలా ఉంటుంది అని మోహిత్ సూరి అన్నారు. సయారా నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన నాలుగు పాటలు చార్ట్ బస్టర్‌లు నిలిచాయి. ఇక ఇప్పుడు ధన్ అనే పాటను రిలీజ్ చేయబోతోన్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది.



02-07pg10exHMNWJQEKR.qxdo/p:02-07pg10exHMNWJQEKR.qxd 1/1/02 7:04 AM Page 1



# ఫస్ట్ మ్యాచ్‌లోనే ఫస్ట్ ఓవర్ మెయిడెన్

## తారెత్తించిన 8 మంది భారత్ బౌలర్లు



ఆశిష్ నెహ్రా, భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, షమీ, ముకేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, సుదీప్ త్యాగీ, టిను యోహాన్నన్

**న్యూఢిల్లీ:** వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో మెయిడెన్ ఓవర్ వేయడం అరుదుగా జరుగుతుంది. ఒక బౌలర్ తన కెరీర్‌లోని తొలి వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లోనే తన తొలి ఓవర్ మెయిడెన్ వేస్తే అది అతనికి గొప్ప విజయం. వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన తొలి ఓవర్‌నే మెయిడిన్‌గా వేయడం. క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డులలో ఒకటి. ఒక ఓవర్‌లో బౌలర్ ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా వేస్తే, దానిని మెయిడిన్ ఓవర్ అంటారు. బౌలర్ తన అంతర్జాతీయ కెరీర్‌ను తొలి ఓవర్‌లోనే మెయిడిన్‌తో ప్రారంభించడం అనేది కేవలం గణాంకం కాదు, అతనిలో ఉన్న మానసిక బలం, ఒత్తిడిని తట్టుకుని నిలబడే సామర్థ్యం, అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే నిబద్ధతను తెలియజేస్తుంది. భారత క్రికెట్ చరిత్రలో 8 మంది పేస్ బౌలర్లు తమ అరంగేట్రం వన్డే మ్యాచ్‌లో తొలి ఓవర్‌లోనే మెయిడిన్ వేసి అరుదైన రికార్డులను సృష్టించారు. వీరిలో భారత మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్, 2007 నవంబర్ 30న పాకిస్థాన్‌తో జరిగిన తన వన్డే అరంగేట్రంలో తొలి ఓవర్‌నే మెయిడిన్ వేశాడు. స్వింగ్ బౌలింగ్‌కు పేరుగాంచిన ప్రవీణ్, ఈఘనతతో తన అంతర్జాతీయ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాడు. భారత సీనియర్ పేసర్ ఆశిష్ నెహ్రా కూడా ఈ జాబితాలో ఉన్నాడు. 2001 జూన్ 24న జింబాబ్వేపై అరంగేట్రం చేసిన నెహ్రా, తన తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా వేసి అందరినీ ఆకట్టుకున్నాడు. భారత బౌలింగ్ విభాగంలో కీలక ఆటగాడైన భువనేశ్వర్ కుమార్ 2012 డిసెంబర్ 30న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో తన వన్డేలో అరంగేట్రం చేసి, తొలి ఓవర్‌నే మెయిడిన్‌గావేసి రికార్డు సృష్టించాడు. అతని స్వింగ్ బౌలింగ్ బ్యాట్స్‌మెన్‌లకు సవాల్‌గా మారింది. అలాగే భారత ప్రస్తుత ప్రధాన పేసర్లలో ఒకరైన మొహమ్మద్ షమీ, 2013 జనవరి 6న పాకిస్థాన్‌పై తన వన్డే అరంగేట్రం చేసి, తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా పూర్తి చేశాడు. అతని పేస్, సీమ్ బౌలింగ్ సామర్థ్యం అప్పుడే వెలుగులోకి వచ్చింది. ఇక ఎడమచేతి వాటం పేసర్ జయదేవ్ ఉనద్కత్, 2013 జూలై 24న జింబాబ్వేతో జరిగిన వన్డే అరంగేట్రంలో తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా వేశాడు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ముకేశ్ కుమార్ 2023 జూలై 27న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేసి, తొలి ఓవర్‌నే మెయిడిన్‌గా వేశాడు. ఇది అతని బౌలింగ్ సామర్థ్యాన్ని తెలియజేసింది. 2009 డిసెంబర్ 27న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో సుదీప్ త్యాగి వన్డే అరంగేట్రం చేసి, తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా వేశాడు. అలాగే భారత ఫాస్ట్ బౌలర్ టిను యోహాన్నన్ మే 29, 2002న వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. తన తొలి వన్డే కెరీర్‌లో మెయిడెన్ ఓవర్ వేశాడు.



# నేటి నుండి ఇంగ్లండ్ రెండో టెస్ట్

## టీమ్ ఇండియాలో ఛేంజింగ్స్

## మూడు పెద్ద మార్పులతో బరిలోకి

**న్యూఢిల్లీ:** శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని భారత్ ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్ట్ కోసం ప్లేయింగ్ 11 లో మూడు పెద్ద మార్పులతో బరిలోకి దిగనుంది. 2025 అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ మరియు ఇంగ్లాండ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో ఈ నెల 2 నుండి 6 వరకూ జరగనుంది. భారత్ మొదటి టెస్ట్‌లో 5 వికెట్ల తేడాతో ఓడిపోవడంతో ఇంగ్లాండ్ ప్రస్తుతం 1-0తో ఆధిక్యంలో ఉంది. మొదటి మ్యాచ్‌లో ఓటమి పాలైన టీమ్ ఇండియా రెండో మ్యాచ్‌లో ప్లేయింగ్ 11లో కొన్ని మార్పులు చేస్తూ బిసిసిఐ నిర్ణయించింది. జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌లో పాల్గొంటాడా లేదా అనే దానిపై ఇంకా సస్పెన్స్ ఉంది. దీనితో పాటు, ప్లేయింగ్ 11లో కొత్త ఆటగాడి ప్రవేశం కూడా ఖాయం. ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఇద్దరు స్పిన్నర్లను ఎంపిక చేయనుంది. రెండో టెస్ట్ కోసం కుల్దీప్ యాదవ్ లేదా వాషింగ్టన్ సుందర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. లేకుంటే రవీంద్ర జడేజాను బెంచ్ మీద ఉంచవచ్చు. మరియు కుల్దీప్ మరియు వాషింగ్టన్ ఇద్దరూ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో పాల్గొంటారు. అలాగే నితీష్ కుమార్ రెండో టెస్టులో పాల్గొనడం వల్ల మొదటి టెస్టులో ఆడిన షాదుల్ ఠాకూర్ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పనిభారం నిర్వహణ కారణంగా రెండవ టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ స్పీడ్‌స్టర్ తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టాడు. అయితే, అతను మూడవ టెస్ట్‌లో పాల్గొనే వీలుంది.

## టి20 ర్యాంకింగ్‌లో మూడో స్థానంలో స్మృతి



**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్ స్మృతి మంధాన తాజా ఐసిసి మహిళల టి20 ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో భారీపెరుగుదలను నమోదు చేసింది. ఇంగ్లాండ్‌పై ఆమె సెంచరీ తర్వాత ఆమె కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి 62 బంతుల్లో 112 పరుగులు చేసి 97 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది, దీంతో ఆమె మూడో స్థానానికి చేరుకుని కెరీర్‌లో అత్యుత్తమంగా 771 రేటింగ్ పాయింట్లు సాధించింది. టి20 బ్యాట్స్‌మెన్‌లలో నంబర్ 1 ర్యాంక్ క్రీడాకారిణి బెత్ మూనీ కంటే 23 పాయింట్ల దూరంలో ఉంది. ఓపెనింగ్ పార్ట్‌నర్ షఫాలివర్మకూడా బ్యాటింగ్ చార్టులో పెరుగుద లను సాధించింది. అదే మ్యాచ్‌లో 20 పరుగులు చేసి 13వ స్థానానికి చేరుకుంది. ఇంతలో, హర్లీన్ డియోల్ 43 రన్స్ చేయడంతో ఆమె బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 86వ స్థానానికి తిరిగి ప్రవేశించింది. ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్ స్కైవర్‌బ్రంట్ 42 బంతుల్లో 66 రన్స్ చేసి అత్యధిక స్కోరు సాధించిన తర్వాత తాజా ర్యాంకింగ్స్‌లో మరో స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె 20 రేటింగ్ పాయింట్లు పొంది కెరీర్‌లో అత్యుత్తమ మొత్తం 663ని చేరుకుని తొమ్మిదవ స్థానాన్ని నిలుపుకుంది. ఇక టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో పాకిస్తాన్‌కు చెందిన సాదియా ఇక్బాల్ నంబర్ 1 బౌలర్‌గా కొనసాగుతోంది. అయితే టాప్ 10 ఆటగాళ్ల మధ్య కేవలం 44 రేటింగ్ పాయింట్లు మాత్రమే ఉన్నాయి. ఇక తొలి మ్యాచ్‌లోనే 4 వికెట్లు తీసి 450వ స్థానంలో ర్యాంకింగ్స్‌లోకి భారత్‌కు చెందిన శ్రీ చరణి ప్రవేశించింది. వెస్టిండీస్ మరియు దక్షిణాఫ్రికా మధ్య ఇటీవల ముగిసిన టీ20 సిరీస్ చివరి మ్యాచ్‌లో తన అద్భుతమైన అర్ధ సెంచరీ తర్వాత రైజింగ్ స్టార్ మియాన్ స్మిట్ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో 76వ స్థానానికి ఎగబాకింది.

## ఫిఫా ప్రపంచ కప్..

# క్వార్టర్ ఫైనల్స్‌కు ఫ్లూమినెన్స్

## 2-0తో ఇంటర్ మిలన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో ఫ్లూమినెన్స్ 2-0తో ఇంటర్ మిలన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. బ్యాంక్ ఆఫ్ అమెరికా స్టేడియంలో మంగళవారం జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్‌టోర్నీలో యుఇఎఫ్‌ఎ ఛాంపియన్స్ లీగ్ ఫైనలిస్ట్‌లు ఎఫ్‌సి ఇంటర్నేజియోనేల్ మిలానోకు, ఫ్లూమినెన్స్‌కు మధ్య ఉత్కంఠ పోరు నెలకొంది. ఈ టోర్నీలో బ్రెజిలియన్లు ఆఆటలో ఆకట్టుకున్నారు. మ్యాచ్ ప్రారంభంలోనే కానో మొదటి గోల్ సాధించాడు. ఆ తర్వాత, ఫ్లూమినెన్స్ రెండో గోల్ చేసి, ఇంటర్ మిలాన్‌ను ఓడించింది. ఫ్లూమినెన్స్ కెప్టెన్ థియాగో సిల్వా గాయం మధ్య కూడా ఆడి క్లబ్ వరల్డ్ కప్‌లో తన జట్టుకు చెప్పుకోదగ్గ విజయాన్ని అందించాడు. ఇంటర్ ఫేవరెట్‌గా ఉన్నప్పటికీ, వారు చివరి 16లో ఇంటర్‌ను 2-0 తేడాతో ఓడించారు. ఆప్టా సూపర్ కంప్యూటర్ ఇంటర్‌కు ముందుకు సాగడానికి 84.4 శాతం అవకాశం ఇచ్చింది, అయితే ఫ్లూమినెన్స్‌కు 15.6 శాతం అవకాశం మాత్రమే ఉంది. ఇంటర్ జట్టు హాఫ్ టైం తర్వాత తమ లయను కనుగొనడంలో ఇబ్బంది పడింది, ఫ్లూమినెన్స్ హెర్క్యులస్ చివరి గోల్ చేయడంతో వారి విజయాన్ని నిర్ధారించింది. అంతకు ముందు, జర్మన్ కానో జాన్ అరియాస్ ఇచ్చిన డిఫ్లెక్ట్ క్రాస్‌ను యాన్ సోమర్ దాటించి హెడ్డింగ్ చేసి ఫ్లూమినెన్స్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. ఇంటర్ కంటే తక్కువ పొజిషన్ కలిగి ఉన్నప్పటికీ (68), ఫ్లూమినెన్స్ లక్ష్యంపై నాలుగు షాట్లు మరియు రెండు పెద్ద అవకాశాలతో వారిని సమం చేసింది.

# తన్వికి వరల్డ్ నంబర్ 1 కిరీటం

## బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్



**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల సింగిల్స్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి 16 ఏళ్ల తన్వి శర్మ ప్రపంచ నంబర్ 1 స్థానానికి చేరుకుంది. బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ స్థానం దక్కింది. 2025 యూఎస్ ఓపెన్ సూపర్ 300లో ఆమె అద్భుతమైన ప్రదర్శన చేసిన కొద్ది రోజులకే తన్వీ అగ్రస్థానానికి చేరడం విశేషం. అక్కడ ఆమె యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన బీవెన్ జాంగ్ కంటే రన్నరప్‌గా నిలిచింది. ప్రస్తుతం తన్వీ 14 టోర్నమెంట్లలో 19,730 పాయింట్లను కలిగి ఉంది. ఇదే సమయంలో థాయిలాండ్‌కు చెందిన అన్యాపట్ ఫిచిట్ ప్రీచాసక్‌ను ప్రపంచ నంబర్ 1 స్థానం నుండి తొలగించారు. అంతేకాకుండా యూఎస్ ఓపెన్ సూపర్ 300లో ఆమె సాధించిన విజయాలు తన్వీ సీనియర్ మహిళల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో పెద్ద పై స్థానానికి ఎగబాకేందుకు కూడా సహాయపడ్డాయి. సీనియర్ మహిళల వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఆమె 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 50వ స్థానంలో ఉంది. సీనియర్ స్థాయిలో, శర్మ ప్రస్తుతం 30,160 పాయింట్లతో భారతదేశంలో ఆరవ అత్యధిక ర్యాంక్ పొందిన క్రీడాకారిణి. ప్రపంచ 17వ స్థానంలో ఉన్న పివి సింధు, ప్రస్తుతం మహిళల సింగిల్స్ షట్లర్‌లో అత్యధిక ర్యాంక్‌ను కలిగి ఉన్నారు. ఇక పురుషుల సింగిల్స్ సీనియర్ ర్యాంకింగ్స్‌లో ఆయుష్ శెట్టి మూడు స్థానాలు మెరుగుపరుచుకుని ఇప్పుడు ప్రపంచ ర్యాంక్‌లో 31వ స్థానంలో ఉన్నాడు. గత వారం జరిగిన యూఎస్ ఓపెన్ సూపర్ 300లో కూడా అతడు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు.

# వాణిజ్యం

## పని కంటే ఆరోగ్యం ముఖ్యం: ఇన్ఫోసిస్



**ముంబై, జులై 1:** దేశంలోని ప్రముఖ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ ఉద్యోగుల ఆరోగ్యం, వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌కు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయవద్దని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తోంది. ఈ పరి ణామం, ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో చేసిన వారానికి 70 గంటల పని వ్యాఖ్యలకు పూర్తి విరుద్ధంగా ఉండటంతో ఐటీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో దాదాపు 3.23 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2023 నవంబర్ నుంచి కంపెనీ హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అమలు చేస్తోంది. దీని ప్రకారం, ఉద్యోగులు నెలలో కనీసం 10 రోజుల పాటు కార్యాలయానికి వచ్చి పని చేయాల్సి ఉంటుంది. అయితే, చాలామంది ఉద్యోగులు అదనపు పని గంటలు, సరైన నిద్ర లేకపోవ డం, సమ యానికి భోజనం చేయకపోవడం వంటి కారణాలతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టున్న ట్లు సంస్థ హెచ్‌ఆర్ విభాగం గుర్తించింది. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని గమనించి, వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, ఉద్యోగుల పనివేళలను నిశితంగా గమనిస్తోంది. వారంలో ఐదు రోజుల చొప్పున, రోజుకు సగటున 9.15 గంటలు పనిచేయాల్సి ఉండగా, అంతకు మించి ఎక్కువ సమయం పనిచేస్తున్న వారిని గుర్తిస్తున్నారు.

## ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాక్




**ఇస్లామాబాద్, జులై 1:** పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. తరిగిపోతున్న విదేశ మారక ద్రవ్య నిల్వలు, గుదిబండలా మారుతున్న రుణ భారం పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటి నుంచి దాయాది దేశం కోలుకోవడం అంత తేలిక కాదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మరోవైపు పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత.. పాకిస్థాన్‌పై భారత్ విధించిన నిషేధంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతోంది. పహల్గాం దాడి తర్వాత మే2 నుంచి భారతీయ పోర్టుల్లో పాకిస్థానీ నౌకలను నిషేధించింది. దీనితో ఎగుమతులు, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆసియాలోఅత్యంత వేగంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దేశంగా పాక్ నిలిచింది. గత ఏప్రిల్‌తో పోలిస్తే ద్రవ్యోల్బణం గత నెలలో 36.4 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్న శ్రీలంకనూ ఇస్లామాబాద్ మించిపోయిం ది. ప్రస్తుతం అప్పులు చెల్లించలేని దుస్థితికి చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి ఆర్థిక సాయం పొందినా పరిస్థితి మెరుగు పడలేదు. లాజిస్టిక్స్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఇక పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్ నౌకలపై భారత్ పాకిస్థాన్‌కు చెందిన నౌకలన్నీ కరాచీ పోర్టులోనే లంగర్ వేసుకుని నిలిచిపోయాయి. దీంతో ఎగుమతులు, దిగుమతులు 30 నుంచి 50 రోజుల వరకు ఆలస్యం అవుతోంది. భారత్ విధించిన నిషేధంతో లాజిస్టిక్స్ ధరలు గణనీయంగా పెరగడంతో పాటు, బీమా ఖర్చులు కూడా పెరిగినట్లు అక్కడి వ్యాపారులు వాపోతున్నారు. ఫలితంగా షిప్పింగ్ ధరలు భారీగా పెరిగాయి. భారత్ నిషేధం విధించిన తర్వాత దొడ్డిదారిలో సరుకు రవాణా చేసేందుకు పాకిస్థాన్ సిద్ధమైంది. యూఏఈ, శ్రీలంక, సింగపూర్ వంటి దేశాల నుంచి సరకులు పంపేందుకు ప్రయత్నించింది. అయితే డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఈ తరహా దిగుమతు లు, ఎగుమతులపై కొరడా ఝళిపించడంతో వారి పన్నాగం పారలేదు. పాకిస్థాన్ తన సరుకులను యూఏఈలో తయారైనట్లు తప్పుడు రికార్డులను సృష్టించి భారత్‌కు పంపే ప్రయత్నం చేసింది.

## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, జులై 1:** హోటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వాడే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి. 19 కేజీల ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.58.50 తగ్గించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. చిన్న వ్యాపారాలకు ఈ తగ్గింపు కొంతమేర ఉపశమనం కలిగి స్తుంది. నేటి నుంచి ఈ ధరలు అమల్లోకి రాను న్నాయి. అయితే, రాష్ట్రాల వారీగా ఈ తగ్గింపు లో మార్పు ఉంటుంది. వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గడం వరుసగా ఇది నాలుగోసారి. జూన్‌లో రూ.24 ఏప్రిల్‌లో రూ.41, మేలో రూ.14.50 వరకు వీటి ధరల్ని తగ్గించారు. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఈ సిలిండర్ ధర రూ.1,665గా ఉంది. ఇక, గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరలను చమురు సంస్థలు సవరించలేదు.

## పాత వాహనాల స్క్రాపింగ్‌కు కొత్త పద్ధతి

**న్యూఢిల్లీ, జులై 1:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2021 ఆగస్టు 13న స్వచ్ఛంద వాహన - విమాన ఆధునీకరణ కార్య క్రమాన్ని (వీవీఎంపీ) ప్రారంభించారు. కాలుష్య కారక వాహనాలను పర్యావరణ అనుకూల పద్ధతిలో తుక్కు చేయడం దీని ప్రధాన ఉద్దేశం. అలాగే వాహన వాయు కాలుష్యాన్ని తగ్గించడం, రహదారి భద్రతను పెంచడం, ఇంధన సామర్థం ఎక్కువ చేయడానికి కూడా దోహదపడుతుంది. దీనిలో భాగంగా అనధికారికంగా జరుగు తున్న స్క్రాపింగ్ రంగాన్ని ఆధునీ కరించాలని భావించారు. కొత్త పద్ధతులు, విధానాల ద్వారా తక్కువ సమయంలో కాలుష్య రహితంగా స్క్రాపింగ్ జరిగేలా చర్యలు తీసుకు న్నారు. కొత్త విధానంలో హర్యానా రాష్ట్రంలోని మనేసర్ సమీపంలో ఉన్న అభిషేక్ కెకైహూ రీస్లైక్లర్స్ ప్రేవేటు లిమిటెడ్ ఆవిర్భవించింది. ప్రభుత్వ కొత్త ఫ్రేమ్‌వర్క్ కింద ఆ రాష్ట్రం లో రిజిస్టర్ అయిన మొట్ట మొదటి రిజిస్టర్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ (ఆర్ వీఎస్ఎఫ్) అని చెప్పవచ్చు. కాలు ష్య సమస్యల కార ణంగా సుమారు 15 ఏళ్లు దాటిన వాహనాలను తప్పని సరిగా స్క్రాప్‌చేయాలని భారత ప్రభుత్వం ఆదేశించింది. అభిషేక్ కెకైహూ స్క్రాపింగ్ కేంద్రంలో ఏటా సుమారు 24 వేల నుంచి 25 వేల వరకూ కాలం చెల్లిన వాహనాలను తుక్కుగా మార్చుతున్నారు. దీని కోసం జపనీస్ కంపెనీ సహకారం తీసుకున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.